


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 10 అక్టోబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 348

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, అశ్వయుజ మాసం బహళ పక్షం చవితి రా.12.26 వరకు, కృత్తిక రా.10.55 వరకు, వర్జ్యం ఉ.11.45 నుంచి 1.14 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.14 నుంచి 1.01 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● సెన్సెక్స్ 390 పాయింట్లు, నిఫ్టీ 122.80 పాయింట్లు లాభం ● రాణించిన బ్యాంక్, ఫార్మా, ఆయిల్, గ్యాస్ షేర్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఫార్మా, ఆయిల్ %ఆ% గ్యాస్, రియాల్టీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ ఐటీ షేర్లు రాణించాయి. సెన్సెక్స్ 390 పాయింట్లకు పైగా పెరగ్గా.. నిఫ్టీ 120 పాయింట్లకు పైగా పెరిగింది.

## బీబీ.. నీకు ఛాయిస్ లేదు



6 లో

**శాంతి బహుమతి కోసం నెతన్యాహు మెడలు వంచిన ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశంలో బిజీగా ఉండగా.. విదేశాంగ మంత్రి మార్కో రూబియో హఠాత్తుగా వచ్చారు. అధ్యక్షుడికి ఓ నోట్ ఇచ్చి ఏదో రహస్యంగా చెప్పారు. 'నోబెల్ శాంతి బహుమతి కోసం తీవ్రంగా ఆరాటపడుతున్న ట్రంప్‌నకు.. ఆ మాట వినగానే చెవిలో తేనె పోసినట్లయ్యింది.

### భారత్- యూకే సంబంధాల్లో

# కొత్త శక్తి

● ముంబయిలో భారత ప్రధాని మోడీ, బ్రిటన్ పీఎం కీర్ స్టార్మర్ భేటీ ● కీలక అంశాలపై ఇరుదేశాధినేతలు చర్చలు ● స్టార్మర్ భేటీ అనంతరం మీడియాతో ప్రధాని మోడీ



6 లో

భారత్-యూకే సంబంధాలలో కొత్త శక్తి ఉందని అభిప్రాయపడ్డారు ప్రధాని నరేంద్ర మోదీ. ఇరుదేశాల భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక పురోగతికి కీలకమైన పునాదిగా మారుతోందని అభిప్రాయపడ్డారు. ఇండియా-బ్రిటన్ సంబంధాలకు పునాది ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టబద్ధమైన పాలన వంటి విలువలపై ఉన్న ఉమ్మడి నమ్మకమేనని తెలిపారు. ఇరుదేశాలు సహజ భాగస్వాములని మోదీ కొనియాడారు. ముంబయిలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తో ఉన్నత స్థాయి చర్చల అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్, యూకే మధ్య అతిపెద్ద బిజినెస్ లీడర్స్ శిఖరాగ్ర సమావేశం జరిగింది.

## దగ్గు మందుపై పిల్



6 లో

### అమరావతితో పాటు రైతులూ

# అభివృద్ధి చెందాలి

● రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చిన వారికి రిజిష్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి
● భూములిచ్చిన ఊళ్లోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలి
● సీఆర్డీఏ అథార్టీ భేటీలో సీఎం చంద్రబాబు
● అమరావతిలో రూ.212 కోట్లతో రాజ్ భవన్ నిర్మాణానికి సీఆర్డీఏ అథార్టీ ఆమోదం
● 53వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో నిర్ణయాలు

అమరావతి అభివృద్ధితో పాటు... రాజధానికి భూములిచ్చిన రైతులు కూడా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను తక్షణం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 53వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. మొత్తంగా 18 అంశాలపై అథార్టీ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాజధాని నిర్మాణ పనులు రీ-స్టార్ట్ చేశాం. రాజధాని కోసం భూములను త్యాగం చేసిన రైతులకే మొదటగా రాజధాని అభివృద్ధి ఫలాలు అందాలి.



2 లో

## గాజా ఒప్పందాన్ని స్వాగతించిన మోడీ

● నెతన్యాహు నాయకత్వంపై ప్రశంసలు
● శాశ్వత శాంతికి బాటలు పడతాయని అభిప్రాయం
● గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయం



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఓ మత్స్యకారుడిగా ఆలోచించి

# సమస్యను పరిష్కరిస్తా

● మత్స్యకారులకు భరోసా ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ● తీర ప్రాంత కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం ● వంద రోజుల్లో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తాం ● పిఠాపురం మోడల్ ను రాష్ట్రమంతటా అమలు చేస్తాం ● మూడు రోజుల్లో మళ్లీ వస్తా ● సముద్రంలోకి వెళ్లి కాలుష్య ప్రాంతం పరిశీలిస్తా ● పారిశ్రామికవేత్తలను బెదిరించే నాయకుల వలలో మత్స్యకారులు పడొద్దు ● ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ పూర్తి చేసే బాధ్యత నాది ● ఉప్పాడ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ వెల్లడి

తాను ఉప ముఖ్యమంత్రిగానో, ఎమ్మెల్యేగానో ఉప్పాడకు రాలేదు. ఓ మత్స్యకారుడిబాధను అర్థం చేసుకోవడానికి వారి ఇంట్లోని సభ్యుడిగా, వారిలో ఒకడిగా వచ్చాను. నాకు మత్స్యకారులు పడుతున్న వేదన, వేట కోసం పడుతున్న యాతన తెలిసింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు



3 లో

### వైభోగం వాడపల్లి వెంకటేశ్వరుని

## బ్రహ్మోత్సవం



3 లో

● సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దిన దేవస్థానం

కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు 10 నుండి 18 వరకు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లు తెలిపారు.

### నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు

# కట్టుదిట్టమైన చర్యలు

● నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద చర్యలు
● నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేశాం
● ములకల చెరువు కల్తీ మద్యం సంఘటనలో ఎంతటివారున్నా చర్యలు తప్పవు
● రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మరియు భుగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈమేరకు గురువారం ఎపి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్సుమెంట్ విభాగం సమర్థవంతంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు



2 లో

## అంతా ఇంతే!



పండక్కి అల్లుడికి బట్టలు కొనిద్దాం

### ప్రతీ ఇంటికీ

## ప్రభుత్వ ఉద్యోగం

### తేజస్వీ సంచలన హామీ..!



6 లో

బీహార్‌లో ఈసారి గెలుపు కోసం సర్వశక్తులొడ్డుతున్న ఇండియా కూటమి స్థానిక సమస్యలను బట్టి హామీలు కూడా ఇస్తోంది. ఇందులో భాగంగా బీహార్ లో నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని విపక్ష రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్ ఇవాళ ఓటర్లకు ఓ సంచలన హామీ ఇచ్చారు.

### రూ. 2,500 కోట్లతో

# రహదారుల అభివృద్ధి

● NDB & CRIF కింద గతంలో రద్దయిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలి ● NDB కాంట్రాక్టర్ లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులు కొలిక్కి తీసుకొస్తాం ● ధ్వంసమైన బ్రిడ్జిలకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతాం ● స్టీల్ స్లాగ్ తో కూడిన ఎకో పిక్స్ రహదారుల నిర్మాణం చేపట్టాల ● పీపీపీ విధానంలో 4 రహదారులను అభివృద్ధి చేయాలి ఆర్ & బి శాఖ ఉన్నతాధికారులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం

ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.



2 లో

# రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకం

● స్వార్థ రాజకీయం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన జగన్
● పేద విద్యార్థుల కలలను అడ్డుకుంటున్న జగన్
● జగన్ విధానాలపై ధ్వజమెత్తిన మంత్రి అచ్చెన్నాయుడు

పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకి. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు. పేద విద్యార్థుల కలలు నిజం కాకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు.



3 లో

సూర్య
విజయవాడ
శుక్రవారం
10 అక్టోబర్ 2025




"ఒక వ్యవస్థాపకుడిగా ఉండటం అంత తేలికైన పని కాదు. ఒక వ్యవస్థాపకుడు రోలర్ కోస్టర్ లాంటివాడు. అతను లోపల నుండి బలంగా ఉంటే, అతను దానిని ఆస్వాదించగలడు."
- ఫల్గుణి నాయర్



"పెద్ద కలలు కనండి, కష్టపడి పనిచేయండి, దృష్టి కేంద్రీకరించండి మరియు మంచి వ్యక్తులతో మిమ్మల్ని చుట్టుముట్టండి."
- నీతా అంబానీ



"ఒక మార్పు తీసుకురావాలంటే, మీకు పెద్ద ఆకాంక్షలు ఉండాలి."
- రోష్నీ నాదర్ మల్హోత్రా

# అమరావతితో పాటు రైతులూ అభివృద్ధి చెందాలి

● రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చిన వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి ● భూములిచ్చిన ఊళ్లోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలి
● సీఆర్డీఏ అథార్టీ భేటీలో సీఎం చంద్రబాబు ● అమరావతిలో రూ.212 కోట్లతో రాజ్ భవన్ నిర్మాణానికి సీఆర్డీఏ అథార్టీ ఆమోదం
● 53వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో నిర్ణయాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి అభివృద్ధితో పాటు... రాజధానికి భూములిచ్చిన రైతులు కూడా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు తక్షణం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 53వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. మొత్తంగా 18 అంశాలపై అథార్టీ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాజధాని నిర్మాణ పనులు రీ-స్టార్ట్ చేశాం. రాజధాని కోసం భూములను త్యాగం చేసిన రైతులకే మొదటగా రాజధాని అభివృద్ధి ఫలాలు అందాలి. రాజధాని రైతులకు కౌలు చెల్లింపుల్లోనూ ఎలాంటి జాప్యం జరగకూడదు. భూములిచ్చిన రైతులకు ఎక్కడ రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని చెప్పామో... అక్కడే ఇవ్వాలి. ఏ ఊళ్లో భూములిచ్చిన వారికి ఆ ఊళ్లోనే ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చాం.. అలాగే ఎలాట్మెంట్ చేయాలి. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెరగాలి. సెక్రటేరియేట్ టవర్లతో సహా ఇతర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి. వెస్ట్ బైపాస్ రోడ్డును వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. ఏమైనా సాంకేతిక ఇబ్బందులుంటే... వాటిని వెంటనే పరిష్కరించుకుని ఖాజా టోల్ గేట్ దగ్గర జాతీయ రహదారికి చేరేలా ఈనెల రోడ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి. కరకట్ట రోడ్డును విస్తరించాలి. మూడు నెలల్లో రాజధాని నగరాన్ని ఓ రూపునకు తీసుకురావాలి." అని సీఎం చెప్పారు.

**రాజ్ భవన్‌తో సహా వివిధ నిర్మాణాలకు ఆమోదం**

అమరావతిలో గవర్నర్ నివాసం రాజ్ భవన్ నిర్మాణానికి సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. రూ. 212 కోట్ల వ్యయంతో రాజ్ భవన్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరగనుంది. రాజ్ భవన్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్ అద్భుతంగా ఉండాలని సీఎం సూచించారు. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు అథార్టీ ఆమోదం తెలిపింది. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథార్టీ అంగీకరించింది.

రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులు చేసేందుకు అథార్టీ అంగీకారం తెలిపింది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా అథార్టీలో నిర్ణయించారు. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు అథార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజధానిలో నిర్మించే హోటళ్లకు వర్తించే పార్కింగ్ నిబంధనల్లోనూ స్వల్ప మార్పులు చేసేందుకు అథార్టీ ఆమోదించింది.

కొండవీటి వాగు సమీపంలో నీటి ప్రవాహం కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి అథార్టీ నిర్ణయించింది. దీంతో పాటు మరికొన్ని



సాంకేతిక అంశాలకు, పరిపాలనా అంశాలకు అథార్టీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం కొన్ని సూచనలు చేశారు. భవిష్యత్తులో వాహనాల సంఖ్య బాగా పెరిగే అవకాశం ఉందని... పార్కింగ్ సమస్య లేకుండా ప్రణాళికలు చేయాలని సూచించారు. అమరావతి రాజధానిలో రోడ్లపై వాహనాల పార్కింగ్ చేసే పరిస్థితి లేకుండా చూడాలన్నారు.

కామన్ పార్కింగ్ ప్రాంతాలు ఉండేలా ప్రణాళికలు చేయాలని సీఎం అధికారులకు చెప్పారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్లు, తెనాలి మున్సిపాలిటీ, రాజధాని ప్రాంతంతో ఇంటిగ్రేట్ చేయాలని... బ్లూ గ్రీన్ అమరావతిగా రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీఏ అథార్టీ సమావేశానికి మంత్రి నారాయణ, సీఎస్ కె.విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, మౌలికసదుపాయాల కల్పన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌లు బదిలీ

● పౌర సరఫరాల శాఖ వైస్ చైర్మన్‌గా ఎస్. ఢిల్లీ రావు నియామకం
● సమర్థత గల అధికారులకు దక్కిన కీలక పదవులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో 31 మంది అఖిల భారత సర్వీసు అధికారులను గురువారం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా చక్రధర్ బాబు,వ్యవసాయ శాఖ డైరెక్టర్ గా మనజీర్ జిలాని, ఏపీపీఎస్సీ సెక్రటరీగా రవిసుభాష్,ఏపీఎస్డీపీఎల్ సీఎండీగా శివశంకర్ లోతేటి నీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్ గా ఎస్. ఢిల్లీ రావును నియమించారు. ఇప్పటివరకు ఢిల్లీ రావు రాష్ట్ర వ్యవసాయ సంచాలకులుగా పనిచేసి గుర్తింపు పొందారు.) ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గా పి. రంజిత్ బాషా హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సీఎండీగా అరుణ్ బాబు, సీసీఎల్ఏ సెక్రటరీగా జి.వి. మురళి,సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీగా టి.ఎస్. చేతన్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్ చైర్మన్ గా బి. నవ్య, ఐను నిర్మించారు. ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీగా ప్రవీణ్ ఆదిత్య, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ గా కె.ఎస్. విశ్వనాథన్ పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గా గోవిందరావు, ఏపీపీఎస్సీ కమిషన్ సెక్రటరీగా ఎస్.చిన్నరాముడు, ఏపీ ట్రాన్స్కో జేఎండీగా జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ నియమితులయ్యారు.బాపట్ల జాయింట్ కలెక్టర్ గా ఎస్ఎస్. భావన, సాంఘిక సంక్షేమ డిప్యూటీ సెక్రటరీగా సీ. విష్ణు చరణ్ వైద్యారోగ్య శాఖ డిప్యూటీ సెక్రటరీగా ఎస్ఎస్. శోభిక ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవోగా అభిషేక్ కుమార్. ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నంద్యాల జాయింట్ కలెక్టర్ గా కొల్లాబత్తుల కార్తీక్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ గా శుభమ్ బన్సల్, ఏలూరు జాయింట్ కలెక్టర్ గా అభిషేక్ గౌడ, కర్నూలు జాయింట్ కలెక్టర్ గా నూరుల్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ గా రాహుల్ మీనా,కాకినాడ జాయింట్ కలెక్టర్ గా అపూర్వ భరత్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ గా మౌర్య భరద్వాజ్,పిహెచ్ నిర్మాణ శాఖ డిప్యూటీ సెక్రటరీగా సూర్యతేజ్ వెంకట్ త్రివినాగ్ నియమితులయ్యారు. ఏపీ డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా కొమ్మిశెట్టి మురళీధర్, లెదర్ ఇండస్ట్రీస్ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీగా ప్రసన్న వెంకటేష్, స్టేట్ కమిషనర్ గా ఎస్. భరణి , అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా తిరుమణి శ్రీపూజ ను ప్రభుత్వం నియమించింది. వివిధ శాఖల్లో నియమితులైన అధికారులు త్వరలోనే బాధ్యతలు స్వీకరిస్తారు.

# నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం

● నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద చర్యలు ● నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేశాం ● ములకలచెరువు కల్తీ మద్యం సంఘటనలో ఎంతటివారున్నా చర్యలు తప్పవు
● రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మరియు భుగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర వెల్లడించారు.ఈమేరకు గురువారం ఎపి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్సుమెంట్ విభాగం సమర్ధవంతంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేయడం జరిగిందని వివరించారు.అక్రమ మద్యం నియంత్రణపై ఇప్పటికే ముఖ్యమంత్రి వర్యులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఎట్టిపరిస్థితుల్లోను రాష్ట్రంలో అక్రమ మద్యం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి రవీంద్ర పునరుద్ఘాటించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ఫోర్సుమెంట్ ను మరింత కట్టుదిట్టం చేయడం జరిగిందని దాంతో రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల పనితీరు బాగా మెరుగుపడిందన్నారు.అదే విధంగా రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో ల్యాబ్ లను ఏర్పాటు చేసి అవసరమైన తనిఖీలు చేసి నాణ్యమైన మద్యం సరఫరాకు తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు.నకిలీ మద్యం తయారీ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని గత ప్రభుత్వం నకిలీ మద్యం విషయంలో చాలా ఉదాసీనంగా వ్యవహరించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం తయారీపై దృష్టి సారించిందని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి సామాన్యుడికి కూడా అందుబాటులో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు.నకిలీ మద్యం విషయాన్ని కూడా ప్రతిపక్షం రాజకీయం చేయడం దారుణమని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు.ఫేక్ ప్రచారాలతో ఉద్దేశ్య పూర్వకంగా వైసిపి ప్రజల్లో భయభ్రాంతులు సృష్టించాలని ప్రయత్నిస్తోందని నకిలీ మద్యంపై విష ప్రచారానికి తెరలేపారని ఏ కారణంతో చనిపోయినా నకిలీ మద్యంతో ముడిపెట్టి ప్రచారం చేస్తున్నారని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.నకిలీ మద్యంపై మాజీ సియం తన సొంత మీడియాలో విష ప్రచారం చేయిస్తున్నారని తప్పుడు కథనాలపై విచారణ జరిపించి నిజా నిజాలు నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు.ప్రింట్ మీడియా లేదా ఎలక్ట్రానిక్ మీడియా లేదా సోషల్ మీడియాలో గాని తప్పుడు కథనాలు,ప్రసారాలు ద్వారా ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేసే వారిపై బిఎన్ఎస్ 353 (భారతీయ న్యాయ సంహిత)కింద అదే విధంగా తప్పుడు వార్తలు,ప్రసారాలు ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారిపై బిఎన్ఎస్ 356 కింద కేసులు నమోదు చేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.2019-2024 గత ప్రభుత్వ హయంలోని నకిలీ మద్యం అంశాలపై కూడా పూర్తిగా దర్యాప్తు చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.అన్నమయ్య జిల్లా ములకల చెరువు నకిలీ మద్యం కేసుకు సంబంధించి అసిస్టెంట్ కమీషనర్ ఎన్ఫోర్సుమెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు 30 కేస్ల నకిలీ మద్యాన్ని,కొన్ని కార్టన్లు,ఫేక్ లేబుళ్లు,క్యాప్ సీలింగ్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని మంత్రి రవీంద్ర చెప్పారు. తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాస్ కు ఈనకిలీ మద్యం కేసుతో సంబంధం ఉందని,జయచంద్రా రెడ్డి అనే వ్యక్తికి కూడా భాగస్వామ్యం ఉందని ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్దన్ అనే వ్యక్తి షాపులపైనా తనిఖీలు జరిగాయని జనార్దన్ సోదరుడు అద్దెపల్లి జగన్ మోహన్ రావును కూడా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.ఇబ్రహీంపట్నంలోని ఏఎన్ఆర్ బార్ కు ఈ కేసుతో సంబంధం ఉందని టీడీపీకి చెందిన జయచంద్రారెడ్డిపై వెంటనే పార్టీపరంగా చర్యలు తీసుకున్నామని,నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ ఎస్ఐని సస్పెండ్ చేశామని వివరించారు. ఈసంఘటనకు బాధ్యులైన వారి అందరిపైనా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోడవం జరుగుతుందని తెలిపారు.కాగా నకిలీ మద్యం కేసుతో సంబంధం ఉన్న తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాసరావుపై వైసీపీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని మంత్రి రవీంద్ర అన్నారు.

# రూ. 2,500 కోట్లతో రహదారుల అభివృద్ధి

● ఎన్ డి బి & సి ఆర్ ఐ ఎఫ్ కింద గతంలో రద్దయిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలి ● ఎన్ డి బి కాంట్రాక్టర్ లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులు కొలిక్కి తీసుకొస్తాం ● ధ్వంసమైన బ్రిడ్జిలకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతాం ● స్టీల్ స్లాగ్‌తో కూడిన ఎకో పిక్స్ రహదారుల నిర్మాణం చేపట్టాలి ● పీపీపీ విధానంలో 4 రహదారులను అభివృద్ధి చేయాలి ● ఆర్ & బి శాఖ ఉన్నతాధికారులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.. కాబట్టి క్షేత్రస్థాయిలో అధికారులు సైతం అందుకనుగుణంగా ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నేడు విజయవాడలోని ఈఎన్సీ కార్యాలయంలో ఆర్ & బి శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.. రాష్ట్రంలో ఆర్ & బీ శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులపై ఆర్ & బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. టీ కృష్ణబాబుతో కలిసి ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు..రాష్ట్రంలో ఈ ఏడాది దాదాపు రూ. 2,500 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని, గత 10 ఏళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించిన పరిస్థితి లేదని మంత్రి వివరించారు.. రాష్ట్రంలో గత 5 ఏళ్ల పాలనలో మెజార్టీ రహదారులకు పట్టించుకోక అధ్వాన్నంగా మారిన క్రమంలో.. క్షేత్రస్థాయిలో రహదారుల పరిస్థితిపై ఒక అంచనాకు వచ్చేందుకు చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఆయా రహదారులకు సంబంధించి, పూర్తిగా పాడైన/ధ్వంసమైన రహదారులను ప్రాధాన్యత క్రమంలో 3 గ్రూపులుగా ఎంపిక చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు..ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రహదారుల అభివృద్ధి పనుల్లో... గతంలో NDB & CRIF కింద రద్దయిన 650 కి.మీ పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను మంత్రి నొక్కిచెప్పారు.. ప్రజలు, వాహనదారులు ఎక్కువగా వినియోగించే రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల ప్రభావం పడుతుందన్నారు.. రాష్ట్రంలో రహదారులపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్న క్రమంలో క్షేత్రస్థాయిలో అధికారులు సైతం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.. ప్రస్తుతం వర్షాకాలం పూర్తవుతున్న క్రమంలో రహదారులు అభివృద్ధి పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు.. గత ప్రభుత్వం NDB రహదారులను నిర్వీర్యం చేసిన క్రమంలో.. మళ్లీ పూర్తి స్థాయిలో NDB పనులను పట్టాలెక్కించేందుకు త్వరలో ఆయా కాంట్రాక్టర్ లతో సమావేశం ఏర్పాటు చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే చేసిన రహదారుల పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు చెల్లింపులు చేపట్టడం ద్వారా.. రాబోయే రోజుల్లో వారు మిగిలిన పెండింగ్ పనులను చేపట్టడానికి ఆసక్తి చూపే అవకాశం ఉంటుందని తెలిపారు..రాష్ట్రంలో ఏ స్థాయిలో రోడ్లు దెబ్బతిన్నాయనే అంశాన్ని పూర్తి స్థాయిలో అధ్యయనం చేసేందుకు డ్రోన్స్ ద్వారా సర్వే చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా ధ్వంసమైన బ్రిడ్జిలకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.. ముఖ్యంగా గతంలో ప్రారంభమై, ప్రస్తుతం అసంపూర్తిగా నిర్మాణాలు నిలిచిపోయి, నిరుపయోగంగా మారిన దాదాపు 10 బ్రిడ్జిల అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి, వాటి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అలాగే పీపీపీ విధానంలో రహదారుల అభివృద్ధికి సంబంధించి.. వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ లేని, భూసేకరణ అవసరం లేని.. దాదాపు 4 రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ రహదారులకు సంబంధించి ఇప్పటికే డిపిఆర్ పూర్తి అయిన నేపథ్యంలో.. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అలాగే రాష్ట్రంలో ఆర్ & బి శాఖకు సంబంధించిన ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలన్నారు.. ఆర్ & బీ శాఖలో AE/AEE పోస్టుల ఖాళీల భర్తీకి.. గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా త్వరితగతిన నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు.మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశంలో ఆర్ & బి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎం.టి కృష్ణబాబు, ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఈఎన్సీలు రామచంద్ర, వివేకానంద రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, శేషు కుమార్, మాధవి సుకన్య, నిర్మల, విజయశ్రీ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు మాస్టర్ ప్లాన్

● రైతుసేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించండి ● భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు
● రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునీకరించండి ● రైతుకు ధర దక్కాలి... వినియోగదారునికి ధర తగ్గాలి
● వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపై కూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రైతులకు లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని ద్వారా నిధుల సమీకరణ చేపట్టి... వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి." అని సీఎం ఆదేశించారు.

**ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన**


"రైతు సేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని.. ఆదాయం వస్తుందని రసాయన ఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతో పాటు వ్యాధులు వస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలి. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి." అని సీఎం అన్నారు.

**రబీ సీజన్కు పక్కా ప్రణాళిక**

"రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి... ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. దుకాణాల వారీగా, రైతుసేవా కేంద్రాల వారీగా రికార్డులు నవీకరణ చేయాలి. భూసార పరీక్షల రిపోర్టుల ఆధారంగా ఎకరాకు ఎంత ఎరువు వినియోగించాలో రైతులకు దిశా నిర్దేశం చేయాలి. యూరియా ఎవరు తీసుకున్నారనే విషయాన్ని పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. సాగు విస్తీర్ణం ప్రకారం ఎరువుల సరఫరా జరగాలి. యూరియాను డైవర్ట్ చేసిన ఉదంతాలు ఇటీవల కాలంలో చూశాం. ఆధార్ అథంటికేషన్ చేసి ఎరువుల సరఫరా జరగాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి." అని చంద్రబాబు చెప్పారు.

**ధన-ధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం**

"హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు రైతులకు రూ.96 కోట్లు చెల్లింపు చేశాం. హెచ్డీ బర్లీ పొగాకు పంటకు మార్కెట్ ఉండేలా చూడాలి. దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. త్వరలో ప్రధాని ప్రారంభించబోయే ధన-ధాన్య కృషీ యోజన కింద ఏ పంటకు ఎక్కువ లాభం వస్తుందో చూసుకుని ఆ పంటలను ప్రోత్సహించాలి. పప్పు దినుసుల విషయంలో వందశాతం కొనుగోళ్లు చేస్తామని కేంద్రం చెబుతోంది. ఈ పథకంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి.. రైతులకు ఎంత వరకు లబ్ది చేకూరుతుందో చూడండి. గతంలో ఏపీ కంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం... ఏపీ కంటే 8 రెట్లు అధికంగా సెరీకల్చర్ రంగంలో ఉత్పత్తి చేస్తోంది. ఎందుకు ఈ స్థాయిలో గ్యాప్ వచ్చిందో విశ్లేషించండి. సిల్క్ ఉత్పత్తికి సంబంధించి యంత్రాలను ఎంఎస్ఎంఈలో పెట్టి.. వాటిని సబ్సిడీ మీద సరఫరా చేసేలా చూడండి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో అగ్రిటెక్ పై కూడా పని చేస్తున్నాం. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ -సెరీకల్చర్



శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రతీ పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలి. రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీ-ఓరియంటేషన్ జరగాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ప్రోత్సాహం**

"ఉల్లి, టొమాటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చులు ఎంత వరకు ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలి. ఆయా పంటలకు ధరలు తగ్గకుండా ప్రణాళికలు చేసుకోవాలి. టేబుల్ వెరైటీతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పంపితే అసలు ధరలు పడిపోయి నష్టం వాటిల్లే అవకాశం ఉండదు. స్థానిక అవసరాలు, ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఎంతమేర పంపించాలన్న దానిపై ముందస్తు ప్రణాళికలు ఉండాలి. అరటి పంటకు దేశీయంగానూ, విదేశాల్లోనూ పెద్ద ఎత్తున వినియోగం ఉంది. ఉద్యాన పంటలను దేశీయ మార్కెట్లతో పాటు ఎగుమతులు చేసేందుకు, లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలి. వ్యవసాయ రంగంలో అనుబంధ ఉత్పత్తులుగా వచ్చే పుట్టగొడుగుల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. సర్క్యులర్ ఎకానమీలోకి పుట్ట గొడుగుల సాగును తీసుకురావాలి. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతం తయారు చేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలి. ఆవు పేడను దుబాయ్ దేశంలో ఖర్జూరపంటకు ఎరువుగా వినియోగిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూలీల వ్యయం తగ్గేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి. ప్లాంటేషన్, హార్వెస్టింగ్ మేనేజ్మెంట్ అనేదే పకృతి సేద్యంలో కీలకం. కాఫీ గింజలకు సోకిన బెరిబోరర్ తెగులు నివారణకు జీవామృతం వినియోగించాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

జీలుగ, పట్టు ఉత్పత్తులను పరిశీలించిన సీఎం

ఈ సమీక్ష సమావేశంలో జీలుగు ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. గిరిజన ప్రాంతాల్లో తయారు చేసిన జీలుగు బెల్లాన్ని ముఖ్యమంత్రి రుచి చూశారు. అరకు కాఫీ తరహాలోనే జీలుగు ఉత్పత్తులను ప్రోత్సహించాలని సీఎం ఆదేశించారు. అటవీ ప్రాంతంలో వెదురు ఉత్పత్తుల విషయంలో దృష్టి సారించాలన్నారు. గిరిజన రైతులకు ఎక్కువ ఆదాయం లభించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటలకు సంబంధించిన మద్దతు ధరలు ప్రకటిస్తూ ముఖ్యమంత్రి పోస్టర్ రిలీజ్ చేశారు. నాణ్యమైన పట్టుగూళ్లతో తయారు చేసిన ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన వస్త్రాలను, బొకేలను రాష్ట్రానికి వచ్చిన అతిథులకు అందించే దిశగా ఆలోచన చేయాలని సీఎం సూచించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన బొకేను మంత్రి అచ్చెన్నాయుడు అందించి.. మల్బరీ పట్టు వస్త్రాన్ని సీఎం చంద్రబాబుకు బహుకరించారు.

# స్వయం సహాయక సంఘాలకు రుణాలను త్వరిత గతిన అందించాలి



## సహజ ఉత్పత్తులను ప్రోత్సహించాలి మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వయం సహాయక సంఘాల కోసం రూపొందించిన సూక్ష్మ రుణ ప్రణాళికను బ్యాంకులకు అందజేసి, సాంకేతిక సమస్యల పరిష్కారంతో ప్రతీ సంఘానికి రుణాలను త్వరిత గతిన అందించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం వెలగపూడి సచివాలయంలో మంత్రి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సీవీడ్(సముద్రపునాచు), వెదురు సాగు, మునగ సాగు(మునగ ఆకు పొడి), మిల్లెట్స్ ఉత్పత్తులలో తగిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎఫ్ పీవో (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్)లను బలోపేతం చేయాలని, అందుకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంబంధిత సంస్థల నుంచి తీసుకుని త్వరిత గతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేతి సంస్థ నుంచి తీసుకుంటున్న షేడ్ నెట్లను సకాలంలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



"మీరు కఠినమైన కానీ మరింత సూత్రప్రాయమైన మార్గాన్ని ఎంచుకోవాలని నిర్ణయించుకున్న ప్రతిసారీ, మీరు మీ పాత్ర యొక్క పునాదికి మరో ఇటుకను జోడిస్తారు."
- శిఖా శర్మ



"మీరు ఎక్కుతున్నప్పుడు పైకి లేవడం చాలా కాలంగా నా నినాదం, అంటే ఇతరులు నా అడుగుజాడల్లో నడవడానికి సులభతరం చేయడానికి వారికి మద్దతు ఇవ్వడం."
- లీనా నాయర్



"మహిళలు తాము నమ్మే ఏదైనా చేయగలరు, వారు తమను తాము విశ్వసించాలి."
- కనికా టెక్రివాల్

# ఓ మత్స్యకారుడిగా ఆలోచించి సమస్యను పరిష్కరిస్తా

- మత్స్యకారులకు భరోసా ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- తీర ప్రాంత కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం
- వంద రోజుల్లో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తాం
- పిఠాపురం మోడల్ ను రాష్ట్రమంతటా అమలు చేస్తాం
- మూడు రోజుల్లో మళ్లీ వస్తా
- సముద్రంలోకి వెళ్లి కాలుష్య ప్రాంతం పరిశీలిస్తా
- పారిశ్రామికవేత్తలను బెదిరించే నాయకుల వలలో మత్స్యకారులు పడొద్దు
- ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ పూర్తి చేసే బాధ్యత నాది
- ఉప్పాడ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తాను ఉప ముఖ్యమంత్రిగానో, ఎమ్మెల్యేగానో ఉప్పాడకు రాలేదు. ఓ మత్స్యకారుడి బాధను అర్థం చేసుకోవడానికి వారి ఇంట్లోని సభ్యుడిగా, వారిలో ఒకడిగా వచ్చాను. నాకు మత్స్యకారులు పడుతున్న వేదన, వేట కోసం పడుతున్న యాతన తెలిసింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పరిశ్రమల ద్వారా సముద్రంలో కలుస్తున్న కలుషిత జలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే కనీసం 100 రోజుల సమయం కావాలని, అందరూ మెచ్చే, అందరికీ నచ్చే పరిష్కారాన్ని చూపించే బాధ్యతను తాను తీసుకుంటానని వెల్లడించారు. పిఠాపురం నియోజక వర్గంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమల కలుషిత జలాలు నేరుగా సముద్రంలో కలుస్తుండటంతో జరుగుతున్న నష్టాన్ని అరికట్టేందుకు, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లేందుకు తగిన సమయం కావాలన్నారు. ఉప్పాడ మత్స్యకారులంతా దీనిపై చేతులు పైకి ఎత్తి అభిప్రాయం తెలియజేయాలని బహిరంగ సభలోనే రిఫెరండం కోరారు. పిఠాపురం నియోజకవర్గం, ఉప్పాడ కొత్తపల్లి గ్రామంతోపాటు చుట్టు పక్కలనున్న గ్రామాల్లో కొన్ని ఫార్మా పరిశ్రమల కాలుష్యం కారణంగా మత్స్య సంపద దెబ్బ తింటోందని, వేట కష్టం అవుతోందని గత కొద్దిరోజులుగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనల దృష్ట్యా సమస్యను పరిష్కరించేందుకు, మత్స్యకారుల వేదన వినేందుకు పవన్ కళ్యాణ్ మత్స్యకారులతో మాటామంతీ కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించారు. అనంతరం ఉప్పాడ సెంటర్లో గురువారం బహిరంగసభలో ప్రసంగించారు. ఈ సభలో పవన్ మాట్లాడుతూ "పరిశ్రమలను మత్స్యకారులెవరూ వద్దు అనడం లేదు. పరిశ్రమల వల్ల వస్తున్న కాలుష్యాన్ని మాత్రమే వారు వ్యతిరేకిస్తున్నారు. ఇది మత్స్యకారులకు అభివృద్ధి మీద ఉన్న అవగాహనకు నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి కీలకం. పరిశ్రమలు వస్తేనే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. దీన్ని మనసుతో అర్థం చేసుకున్న మత్స్యకారులకు కృతజ్ఞతలు. అయితే మత్స్యసంపదను, వారి జీవనభృతిని దెబ్బతీస్తున్న కాలుష్యాన్ని అరికట్టడంపై ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు తగిన సమయం కావాలి. తీర ప్రాంతంతో పాటు పిఠాపురం చుట్టు పక్కల ప్రాంతాల్లోకి పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం మీద కూడా ఆడిట్ చేయాలని జిల్లా అధికారులను కోరుతున్నాం. దీనిపై ఓ ప్రత్యేకమైన కమిటీ వేసి సమస్యను గుర్తించడమే కాదు.. దాని పరిష్కారాన్ని చూపేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం.

**సముద్రంలోకి వెళ్లి కాలుష్యాన్ని పరిశీలిస్తా**

మత్స్యకారుల సమస్యపై ఏదో ఒకటి చెప్పి, చప్పట్లు కొట్టించుకొని వెళ్లిపోవడానికి నేను రాలేదు. మీలో ఒకడిగా సమస్యను వింటాను. అర్థం చేసుకుంటాను. నా సోదర మత్స్యకారులు తమ బాధలో ఏదైనా మాట అంటే పడతాను. ప్రస్తుత కాలుష్య సమస్య ఇప్పటిది కాదు. 2005 ప్రాంతంలోనే నక్కపల్లి సెజ్ కు, ఇక్కడి పరిశ్రమల స్థాపనకు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అనుమతులు ఇచ్చారు. గతంలో పెట్టిన పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్య సమస్యను పరిష్కరించేందుకు, అసలు క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని చూసేందుకు నేరుగా ఓ పడవలో సముద్రంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. మరో రెండు, మూడు రోజుల్లో ఇక్కడకు వచ్చి సముద్రంలోకి వెళ్లి కాలుష్య సమస్యను తెలుసుకుంటాను. మత్స్యకారులు మనసున్న వారు. ఎవరికీ అపకారం చేయాలని, పొట్ట కొట్టాలని అనుకోరు. వేటకు వెళ్లేవారికి కాస్త కోపం సహజం. ఆ కోపంలో నన్ను ఏమైనా అన్నా, పడటానికి నేను సిద్ధంగానే ఉన్నాను.అయితే పారిశ్రామిక వేత్తలను కొందరు రాజకీయ నాయకులు మత్స్యకారులను అడ్డు పెట్టుకొని బెదిరించినా, భయపెట్టినా సహించేది లేదు. మత్స్యకారులు కూడా అలాంటి వారి వలలో పడొద్దని కోరుతున్నాను. పరిశ్రమల కాలుష్యం వల్ల ఇబ్బంది పడుతున్న వారికి ఎలాంటి పరిహారం అందాలి..? దానికున్న మార్గాలను కూడా విపులంగా చర్చిస్తాం.

**ఆక్వా రంగానిదీ రాష్ట్రంలో కీలకమైన స్థానం**

రాష్ట్రంలో ఆక్వా రంగానిది కీలకమైన స్థానం. రూ.1.3 లక్షల కోట్ల ఆదాయం వస్తోంది. ప్రత్యక్షంగా 3.72 లక్షల మందికి, 15 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. అలాంటి ఆక్వా రంగంలోనూ కాలుష్య సమస్యలున్నాయి. గతంలో భీమవరంలో ఆక్వా పార్కు గురించి జరిగిన వివాదంలో పోలీసు కేసులు మిగిలాయి తప్ప, సమస్యకు పరిష్కారం రాలేదు. మత్స్యకారులకు సంబంధించిన పిఠాపురం నియోజకవర్గంలోని సమస్యకు పరిష్కార మార్గం రాష్ట్రం మొత్తం మీద ఓ రోల్ మోడల్ కావాలి. దీన్ని రాష్ట్రమంతటా అమలు చేసేలా సర్వ ఆమోదిత మార్గం తీసుకొస్తాం. జనసేన పార్టీ విధానం కూడా పర్యావరణానికి చేటు చేయని అభివృద్ధి ప్రస్థానం. దాన్ని కచ్చితంగా అమలు చేస్తాం. తెలంగాణ తరహాలో పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను పూర్తిస్థాయిలో శుద్ధి చేసే ప్రణాళికను పటిష్టంగా అమలు చేస్తాం. దానికి ముందున్న మార్గాలను వెతుకుతాం.


**తీర ప్రాంత రక్షణ గోడను నిర్మించే బాధ్యత నాది**

ఉప్పాడ ప్రాంతంలో మరో కీలకమైన సమస్య తీర ప్రాంత కోత నివారణ. ఏటా 20 నుంచి 25 మీటర్ల ప్రాంతం కోతకు గురవుతోంది. దీనిపై ఇప్పటికే దృష్టి సారించాం. వేగంగా తీర ప్రాంతం కోతకు గురవుతున్న నేపథ్యంలో కోస్టల్ రెగ్యులేటరీ అథారిటీ అధికారులు కూడా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. దానికి పరిష్కార మార్గాలను సూచించారు. అధికారులు తీర ప్రాంతం రక్షణ గోడ నిర్మాణ నిమిత్తం రూ.323 కోట్లు అవసరం అవుతుందని ప్రతిపాదనలు పంపారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు అయ్యాయి. ఈ నెల 14వ తేదీన మరో సమావేశం ఉంది. కచ్చితంగా కేంద్ర పెద్దలను ఒప్పించి అయినా ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణాన్ని ప్రారంభించే బాధ్యత నేను తీసుకుంటాను. అయితే భారీ స్థాయి నిధులు కావడంతో దశలవారీగా వచ్చేలా చూస్తాను. దీనిపై కేంద్రం సానుకూలంగానే ఉంది. దీంతో పాటు రూ.5.65 కోట్ల నిధులతో ఉప్పాడ %-% కోనపాపపేట మార్గం నిర్మాణం త్వరలో జరగనుంది. సముద్ర రక్షణ గోడ నా హయాంలోనే పూర్తవుతుంది. నా మీద నమ్మకం ఉంచండి. నేను మీలో ఒకడిగానే ఇక్కడి సమస్యలను పరిష్కరించేలా దృష్టి పెడతాను" అన్నారు.

ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు , పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ , పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నేత మర్రెడ్డి శ్రీనివాసరావు , పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నెల్లూరు జిల్లాకి ముఖ్యమంత్రి చంద్రబాబు

- విశ్వ సముద్ర ఎథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్ ప్రారంభోత్సవం
- స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌కు సీఎం శ్రీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లనున్న సీఎం నెల్లూరు చేరుకోనున్నారు. నెల్లూరు అర్బన్ లోని మైపాడు గేట్ వద్ద చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 30 కంటైనర్లతో సిద్ధం చేసిన 120 షాప్ లను సీఎం పరిశీలించనున్నారు. అనంతరం వెంకటాచలం మండలం, ఎడగాలి గ్రామానికి చేరుకుని అక్కడ నిర్మించిన నంద గోకులం లైఫ్ స్కూల్‌ను సీఎం ప్రారంభిస్తారు. అక్కడి విద్యార్థులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. అక్కడికి సమీపంలోనే గోశాలకు హాజరై నంది పవర్ ట్రెడ్ మిల్ మిషిన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టులు, ఎడగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు సీఎం విజయవాడ చేరుకోనున్నారు.

## భవిష్యత్ తరాలకు గ్రీన్ పర్యావరణం అందించాలన్నదే లక్ష్యం

- దేశంలో సర్క్యులర్ ఎకానమీ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం ఏపీ
- పాలసీ అమలుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో టాస్క్ ఫోర్స్
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి. కృష్ణయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో సర్క్యులర్ ఎకానమీ మరియు వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) ని అందిపుచ్చుకుని అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించనుందని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి. కృష్ణయ్య తెలిపారు.గురువారం స్థానిక ఫార్చ్యూన్ మురళీ హోటల్ లో వివిధ కార్పొరేషన్స్ చైర్మన్లు, శాఖాధిపతులతో ఏర్పాటు చేసిన వర్క్ షాపులో చైర్మన్ పి. కృష్ణయ్య పాలసీపై చర్చించి అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పాలసీని రాష్ట్రంలో పగడ్బందీగా అమలు చేయడంతోపాటు సామాన్యులను భాగస్వామ్యులను చేసి లబ్ధి చేకూర్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పారిశ్రామిక రంగాల నుంచి వచ్చే వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేవిధంగా అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమైన యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేయడంతోపాటు, పర్యావరణ పరిరక్షణలో ఈ పాలసీ అమలు చేయడం జరుగుతుందన్నారు. సమావేశానికి వచ్చిన వివిధ సంస్థల చైర్మన్లు, శాఖాధిపతుల సూచనల మేరకు రాష్ట్రంలో, జిల్లాలో చేపట్టే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయో రోజుల్లో స్వచ్ఛంధ సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున ఉపాధి కల్పన, వ్యర్థాల నియంత్రణ, రీసైక్లింగ్ చేయడం వంటి కార్యక్రమాలతోపాటు రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్దేశించుకున్న కార్యాచరణ ప్రణాళికను అమలు చేసే విధంగా కమిటీల ఏర్పాటుకు పరిశ్రమల శాఖ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ఆ**

చైర్మన్ కే. పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 149 ప్రకారంగా వేస్ట్ రీసైక్లింగ్ పాలసీని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కమిటీలో సభ్యులుగా రాష్ట్ర స్థాయిలో మంత్రులు, వివిధ సంస్థల చైర్మన్స్, పీసీబీ, పరిశ్రమల శాఖలో వారు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ పాలసీని ఎలా గ్రౌండ్ చేయాలి, పెట్టుబడులను ఏ విధంగా తీసుకురావాలో సమన్వయం చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్, పీ4, 20 సూత్రాల అమలు అంశాలు సమన్వయం చేసుకుంటూ వెళతామన్నారు. ఇదొక మంచి శుభారంభమని రాబోయే రోజుల్లో సర్క్యులర్ ఎకానమీని ముందుకు తీసుకెళతామన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ-వేస్ట్ రీసైక్లింగ్ పై కార్యాచరణ ఎలా ఉండాలో అనే విషయంపై సమీక్షించామన్నారు. ప్రతి జిల్లాలో కామన్ గా ఉన్న వేస్టేజ్ ని గుర్తించే వారికి తోడ్పాటు అందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు గార్బేజ్ వేస్ట్, వ్యవసాయ వ్యర్థాలు, రబ్బరు వేస్ట్, ఫార్మాస్యూటికల్ వేస్ట్ వంటివి కారణంగా ఉంటున్నాయన్నారు. కొన్ని జిల్లాల్లో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో గ్రానైట్ వ్యర్థాలను ఏ విధంగా రీసైక్లింగ్ చేసి వాటిని వాల్యూ ఎడిషన్ చేసి అదొక ఆదాయ వనరుగా చేయ వచ్చునన్నారు.ఎమ్ఎస్ఎమ్ఈ చైర్మన్ టి. శివశంకర్ రావు మాట్లాడుతూ సరికొత్త ఆలోచనలతో వేస్ట్ మేనేజ్ మెంట్ పై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ద్వారా పాలసీ తీసుకురావటం ముందుచూపుకు నిదర్శనమన్నారు. తొలిసారిగా రాష్ట్రంలో ఈ పాలసీని విజయవంతంగా అమలు చేస్తే దేశానికే మన రాష్ట్రం మార్గదర్శకంగా ఉంటుందన్నారు.సీడాప్ చైర్మన్ జీ. దీపక్ రెడ్డి మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మంచి ఆవిష్కరణకు నాంది పలికిందన్నారు. దేశంలో 36 సెక్టార్స్ వాళ్లను రాష్ట్రంలో యువతకు శిక్షణ ఇచ్చేందుకు తీసుకురావడంతో వాళ్లు చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన లక్ష్యమైన రాష్ట్రంలో 20 లక్షల యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సీడాప్ పనిచేస్తుందన్నారు. యువతకు శిక్షణ ఇచ్చి స్థానికంగా ఉపాధి కల్పించే విధంగా పనిచేస్తున్నామని తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తోడ్పడుతుందన్నారు. పీ 4 ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కుటుంబరావు మాట్లాడుతూ దేశంలో సర్క్యులర్ ఎకానమీ తీసుకొచ్చిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. సర్క్యులర్ ఎకానమీ పై పీసీబీ సంస్థ ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ లో అన్ని సంస్థల భాగస్వామ్యంతో పాలసీని ముందుకు తీసుకెళ్లాలన్నారు. భావితరాలకు గ్రీన్ ఎన్విరాన్ మెంట్ ను అందించేందుకు మనందరం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై సర్క్యులర్ ఎకానమీ పాలసీ ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు ఉండాలన్నారు.ముందుగా రాష్ట్రంలోని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, స్కిల్ డవలప్ మెంట్, పీ4 ఫౌండేషన్, రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డు, ఏపీఐఐసీ, ఎమ్ఎస్ఎమ్ఈ వంటి తదితర విభాగాల చైర్మన్లు రాష్ట్రంలో పాలసీ అమలుపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ)తో సమిష్టిగా చర్చించారు. ఈ సంస్థలతోపాటు పరిశ్రమలు, సీడీఎమ్ఏ, హ్యాండ్లూమ్స్ , దేవాదాయ శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొని పాలసీ పై తమ అభిప్రాయాలను తెలియజేశారు.

## వైభోగం వాడపల్లి వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు 10 నుండి 18 వరకు మునుపెన్నడూ జరగని రీతిలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లు తెలిపారు. ఉత్సవాల రోజుల్లో నిత్యం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పూజా కార్యక్రమాలు ఉంటాయని, వివిధ ప్రాంతాల నుండి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల క్రతువును పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల నేతృత్వంలో ఘనంగా జరగనున్నాయి, నిత్యం వాహన సేవలు ఉంటాయన్నారు. ఆలయ పరిసరాలన్నీ విద్యుత్ దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. 10న ఉదయం స్వస్తి వాచనము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, ఋత్విక్ వరుణ దీక్షాధారణ, అగ్ని ప్రతిష్ఠాపన, ఆకల్మష హెూమము, దిగ్ దేవతా బలిహరణ, విశేషార్చన, సాయంత్రం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, మృత్సంగ్రహణ, శాలా విహరణ అంకురార్పణ, వాస్తుపూజ, త్రేతాగ్ని ప్రణయము, అగ్ని మధనము, వాస్తు హెూమము, ధ్వజారోహణ బలిహరణ, నీరాజనం మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి పరావాసుదేవ అలంకరణలో శేషవాహన సేవ, 11న ఉదయం సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యా వచనము, సప్త కలసారాధన, అభిషేకము, ప్రధాన హెూమములు, దిగ్దేవతా బలిహరణ, మహా పుష్పయాగము,సాయంత్రం యోగ నరసింహ అలంకరణతో సింహ వాహన సేవ, అష్టోత్తర శతకలసారాధన, పంచ సయ్యదివాసనము, మలయప్ప అలంకరణతో గరుడ వాహన సేవ, 17న గోదావరి నది జల సంగ్రహణము, లక్ష కుంకుమార్చన, శ్రీ స్వామివారికి ఉభయదేవేరులతో కల్పవృక్ష వాహన సేవ, మహాలక్ష్మి మంత్ర పూర్వక చూర్ణోత్సవము, కల్కి అలంకరణతో అశ్వ వాహన సేవ, 18న మహా పూర్ణాహుతి, చక్ర స్నానం, మహాద్వాశీరచనము, ఏకాంత సేవ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నారు. తొమ్మిది రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి.

## వైద్య కళాశాలల నిర్మాణాల్లో భారీ అవినీతికి పాల్పడ్డ జగన్

- ఒక్కో కళాశాల గుత్తేదారు నుంచి రూ.100 కోట్ల చొప్పున కమిషన్
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అడ్డుకు అసందర్భ ప్రేలాపనలు, ప్రచారం చేస్తున్నారని మండిపాటు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాల విషయంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి భారీగా అవినీతికి పాల్పడ్డారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. ఒక్కో కళాశాల కోసం రూ.వంద కోట్ల చొప్పున గుత్తేదారుల నుంచి ముడుపులు తీసుకున్నారని ధ్వజమెత్తారు. కమిషన్ల కోసం కక్కుర్తిపడినందున నిర్మాణాలు జరగలేదన్నారు. రూ.400 కోట్ల వరకు ఖర్చు అయ్యే దానికి రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్లకు పరిపాలనా ఆమోద ఉత్తర్వులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. ప్రైవేటు భూములను కొనుగోలు జరగలేదని పేర్కొన్నారు. కళాశాలల నిర్మాణాలకు ప్రభుత్వ భూములను మాత్రమే కేటాయించారని తెలిపారు. అయినా ఎక్కువ మొత్తంలో కేటాయింపులు జరగడానికి పరిపాలనాపరమైన ఉత్తర్వులు జారీచేయడం వెనుక పెద్ద కమిషన్ల బాగోతం నడిచిందని దుయ్యబట్టారు. గుత్తేదారులు ఇచ్చిన కమిషన్లు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తుండడంతో దిక్కుతోచక...పీపీపీ విధానంలో కళాశాలలను నడిపేందుకు ముందుకొచ్చే వారిని బెదిరిస్తూ.. ఉత్తుత్తి పర్యటనలకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. విజయవాడలో గురువారం భాజపా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి సత్యకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి వైఖరిపై పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నడపడంపై అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్న జగన్‌రెడ్డికి హైకోర్టు చేసిన వ్యాఖ్యలు చెంప పెట్టువంటివి. ఎక్కడ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నా అడ్డుకునేందుకు అసందర్భప్రేలాపనలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం జగన్‌రెడ్డి అసత్య ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన వైద్య కళాశాలల నిర్మాణాల్లో ఎన్ని మొండి గోడలతో ఉన్నాయో అందరూ చూశారు. ఇప్పుడు నర్సీపట్నం కళాశాల నిర్మాణాన్ని చూసేందుకు జగన్ వెళ్లారు. నిప్పులు చెరిగారు. వివరాలిలా..!

ఒప పెట్టు! కోర్టుల్లో పిటిషన్లు దాఖలుచేస్తున్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానం అడ్డుకునేందుకు హైకోర్టులో వాదించిన వారు వైకాపా ఆస్థాన న్యాయవాది. పీపీపీ విధానంలో కళాశాలల నిర్మాణాలను నిర్మిస్తే తప్పు ఏమిటని హైకోర్టు ప్రశ్నించడాన్ని జగన్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలి. విద్యార్థులు విస్తృత ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు నడపాలని నిర్ణయించారు. కళాశాలల నిర్మాణాలను రెండేళ్లలో పూర్తిచేసి, విద్యార్థులకు అందుబాటులో తేవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పీపీపీ విధానంలో కళా శాలలపై యాజమాన్య హక్కులు ప్రభుత్వంవద్దనే ఉంటాయి. ప్రభుత్వమిచ్చిన భూములు నిర్దిష్ట కాలవ్యవధి తర్వాత ప్రభుత్వ పరిధిలోనికి వస్తాయి. వైకాపా పాలనలోనే 5 కొత్త వైద్య కళాశాలల్లో 50% సీట్లకు ఫీజులు పెట్టారు. కళాశాలల నిర్వహణలో పీపీపీ, ప్రైవేటీకరణ విధానం ఎలా ఉంటుందో జగన్కు బాగా తెలుసు. అయినా సొంత పత్రిక, ఛానెల్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను కొత్త వైద్య కళాశాలల వ్యవహారంపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించినప్పటికీ.. జగన్, ఆయన పార్టీ నేతల నుంచి స్పందన లేదు. శాసనసభ సమావే శాలకు ఎవరూ హాజరుకాలేదు. శాసనమండలిలో చర్చకు సిద్ధమైనప్పటికీ వైకాపా సభ్యులు అడ్డుకున్నారు. ఇప్పటికైనా తాను చేసిన తప్పులకు జగన్ క్షమాపణలు చెప్పాలి. ప్రజలు రాజకీయంగా సమాధి కట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకం

- స్వార్థ రాజకీయం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన జగన్
- పేద విద్యార్థుల కలలను అడ్డుకుంటున్న జగన్
- జగన్ విధానాలపై ధ్వజమెత్తిన మంత్రి అచ్చెన్నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకి. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు. పేద విద్యార్థుల కలలు నిజం కాకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు. కానీ, ఈసారి ప్రజలు మోసపోరు నిజం వెలుగులోకి వచ్చింది అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు, వైద్య విద్యా అవకాశాలను విస్తరించేందుకు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. ఈ పీపీపీ విధానం ప్రజలకు మేలు చేసే, వైద్య రంగం అభివృద్ధికి దోహదం చేసే మంచి ఆలోచన అని అన్నారు. అయితే, ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఈ విధానాన్ని కూడా జగన్ వ్యతిరేకించడం విచారకరమని మంత్రి విమర్శించారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యక్రమానికైనా జగన్ వ్యతిరేకిస్తారు. పీపీపీ మోడల్ అనేది ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన నమూనా. ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా వస్తే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయి అని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా ఒక రాజకీయ నాటకం అని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యటనల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం ఉండదు, డ్రామా మాత్రమే ఉంటుంది. ఒకపక్క జగన్ నర్సీపట్నం వస్తుంటే .. మరోపక్క వైసీపీ పార్టీ నేతలు ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. వైసిపి మాజీ చైర్పర్సన్ ,వైస్ చైర్మన్ తో సహా మరో 1000 మంది వైసీపీ పార్టీ వారు తెదేపాలో చేరారని తెలిపారు.జగన్ పాలనలో మెడికల్ కాలేజీల పేరుతో కోట్ల రూపాయలు వృథా అయ్యాయి. కాని, ఫలితం మాత్రం శూన్యం. ఇకనైనా జగన్ మేల్కొని, ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం ప్రతి అడుగూ ఆలోచనాత్మకంగా వేస్తోందని మంత్రి తెలిపారు. పీపీపీ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ అధునాతన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాల విషయంలో జగన్ రెడ్డి చేస్తున్న అబద్ధాలు, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఒక్కొక్కటిగా బట్టబయలు చేశారు. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా? జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుంది వాస్తవం కాదా? ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు కోతలు పడవా? ఉద్యోగులకు జీతాలు చెల్లించని స్థితి రాదా? రోడ్లు వేయలేని స్థితి రాదా? ఇలా దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర చేస్తున్నాడని మంత్రి మండిపడ్డారు.50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటు వారికి కేటాయించింది జగన్ ప్రభుత్వం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ప్రజల కోసం మేలు చేసే పీపీపీ విధానాన్ని విమర్శించేది జగన్కు తగదు. పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయి, అదే కాకుండా మరో 110 సీట్లు ప్రైవేట్ కోటాలో కూడా పెరిగి మొత్తం 220 సీట్లు విద్యార్థులకు లభిస్తాయి ఇది వాస్తవం అని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ. నెం. 107, 108, 133 ప్రకారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు ప్రైవేటు కోటాకు కేటాయించారని గుర్తుచేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ధనాన్ని ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. రూ.1550 కోట్లు ఖర్చయినవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే. నాలుగేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసింది కేవలం 18 శాతం మాత్రమే ఇదే జగన్ పాలనా సామర్థ్యం అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లు గడిస్తే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం లేదా? అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా? అని జగన్ ను ప్రశ్నించారు.జగన్ పాలనలో ఆక్సిజన్ లేక చనిపోయిన రోగులు, ఎలుకలు కొరిన శిశువులు, మందులు లేని ఆసుపత్రులు ఇవన్నీ జగన్ నిర్లక్ష్య పాలనకు ప్రతిబింబం. ఇంత దారుణం వైద్య చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేసే జగన్ కు ఈ రాష్ట్రంలో స్థానం లేదు అని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే ప్రాజెక్టులు ఆపడం, లూటీ చేయడం, అబద్ధాలు చెప్పడం. చంద్రబాబు విజన్ వల్ల వైద్యుల కొరత లేదు జగన్ మిషన్ వల్లే భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. పీపీపీ మోడల్ అంటే ప్రగతి %-% వైసీపీ అబద్ధాల మోడల్ అంటే ప్రళయం అని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. పీపీపీ విధానం పేద విద్యార్థులకు మేలు చేసే విధానం అని, కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తున్నారని తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు జేగురుపాడు విద్యుత్ ప్లాంట్ను పీపీపీ విధానంలో నిర్మించారు అది నేడు ప్రభుత్వ పరమైందని గుర్తుచేశారు. అదే విజన్, అదే ఆలోచనతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు.

# పర్యటనల పేరుతో అల్లర్లు చేయడమే జగన్‌కి తెలిసిన విద్య

- కరోనా సమయంలో జగన్ పేదలను చంపేశాడు
- లక్షలాది మందికి వైద్య సౌకర్యాలు అందించలేదు
- పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పేదలకు మంచి చేయాలని కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా అడ్డుకోవడం జగన్ రెడ్డికి పరిపాటిగా మారిందని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే తప్పేంటని స్వయంగా న్యాయస్థానాలే చెబుతున్నా... ఈ అజ్ఞాని జగన్ కు చెవికెక్కడం లేదని విమర్శలు చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేనప్పుడు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు. అల్లర్లు, అలజడులు సృష్టించడం కోసం జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన చేస్తున్నారు. సిగ్గు లజ్జా లేని వ్యక్తి జగన్. మెడికల్ కాలేజీల గురించి మాట్లాడే అర్హత లేని వ్యక్తి జగన్.కరోనా సమయంలో వేలాది మందిని చంపేశాడు. లక్షలాది మందికి సరైన వైద్య సౌకర్యాలు కూడా కల్పించలేదు. మాస్కులు అడిగితే పిచ్చోడని చెప్పి ముద్రేసి డా.సుధాకర్ ను చంపేశాడు. ఐదేళ్ల పాలనలో నువ్వేమి వెలగబెట్టావని చూడటానికి పోతున్నావ్ జగన్ రెడ్డి. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో పేద వాడికి ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కూడి వైద్యం విద్యాను అందించాలని, ఉచితంగా పేద పిల్లలకు మెడికల్ సీట్లు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వం పీపీపీ విధానానికి వెళ్తుంటే దానిపై విమర్శలు చేస్తున్నావు. పీపీపీ విధానంతో ప్రో పూర్ పాలసీతో మెడికల్ కాలేజీలను వేగవంతంగా నిర్మించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే దాన్ని అడ్డుకుంటున్నాడు. జగన్మోహన్ రెడ్డి ఇకనైనా సిగ్గుమాలిన రాజకీయాలు మానుకోవాలి. 11 సీట్లు ఇచ్చారు నీ బతుక్కి ఇంకా సిగ్గు రాలేదు. వైనాట్ 175 అన్నావ్ 11 సీట్లే నీకు ఎక్కువ అని ప్రజలు తీర్పు ఇచ్చి ఇంట్లో కూర్చొబెట్టారు. అభివృద్ధి సంక్షేమమే అజెండాగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై కావాలనే అల్లర్లు, అలజడులు సృష్టిస్తున్నావు. తప్పుడు ప్రచారాలతో కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నావు. ప్రజలు నీ జిత్తులమారి పర్యటనలను నమ్మేందుకు సిద్ధంగా లేరు. ఐదేళ్ల రాక్షస పాలన అంతం అయ్యే ప్రజలు నేడు స్వేచ్ఛగా ఉన్నారు. ఇలాంటి పర్యటనల పేరుతో ఇంకా ప్రజలను హింసించాలని చూస్తున్నావు. జగన్ రెడ్డి చర్యలు ఇలాగే కొనసాగితే ప్రజలే నిన్ను తరిమికొడతారు. పీపీపీ విధానంతో పేద విద్యార్థులు డాక్టర్లు అవ్వాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.



ఎస్సి,ఎస్టి అత్యాచార బాధితులకు

## సకాలంలో పరిహారం అందించాలి

- 3నెలలకు ఒకసారి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు
- ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన గ్రామాల ప్రణాళికలు త్వరగా సిద్ధం చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : :ఎస్సి,ఎస్టి అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.అదే విధంగా ఎస్సి,ఎస్టి అత్యాచార నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి నెలా 30వ తేదీన సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని,మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించి ఇందుకు సంబంధించి నమోదైన కేసులు,బాధితులకు అందిస్తున్న పరిహారం తదితర అంశాలను సమీక్షించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు,మందుల పంపిణీ, ,ఆసుపత్రిల్లో రోగ నిర్ధారణ సేవలు,ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన,ఎస్సిఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపు,పెన్షన్ల రీ అసెస్మెంట్,పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం ఏపి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఎస్సిఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లించేందుకు 31.54 కోట్ల రూ.లు.విడుదల చేయగా 27.47కోట్ల రూ.లు చెల్లించారని మిగతా నిధులను కూడా సకాలంలో చెల్లించాలని కలెక్టర్లను ఆదేశించారు.గ్రామ వార్డు సచివాలయాల త్రీటైర్ స్ట్రక్చర్ లో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్, డివిజన్ స్థాయిలో ఎంపిడిఓ,మున్సిపల్ కమిషనర్ కార్యాలయల్లో ప్రత్యేకంగా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కూర్చునేందుకు వీలుగా తగిన స్థలం ఏర్పాటు చేయాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు.

## డిజిటల్ ఆత్మనిర్భర్ భారత్!

డిజిటల్ విప్లవంలో భారతదేశం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఇప్పటివరకు విదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై అధికంగా ఆధారపడిన దేశం, ఇప్పుడు పూర్తి స్వయం సమృద్ధిని సాధించి, ప్రపంచంలోనే అగ్రగామి సాంకేతిక శక్తులలో ఒకటిగా నిలిచింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల చేసిన ప్రకటన ప్రకారం, మొబైల్ కనెక్టివిటీకి అవసరమైన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మరియు నెట్‌వర్క్ వ్యవస్థలతో కూడిన పూర్తి స్వదేశీ 4జి టెక్నాలజీ స్టాక్‌ను భారతదేశం విజయ వంతంగా అభివృద్ధి చేసింది. ఈ ఘనతతో, చారిత్రకంగా ఈ ప్రత్యేక సాంకేతిక శక్తిని సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రపంచంలోని ఐదు ఎలైట్ దేశాల సరసన భారత్ కూడా చేరింది. ఈ విజయం ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ భాగస్వామ్యంతో టీసీఎస్, సీ–డాట్ మరియు తేజస్ నెట్‌వర్క్స్ వంటి భారతీయ టెక్ దిగ్గజాలు సంయుక్తంగా సాధించిన 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి ఒక తిరుగులేని సాక్ష్యం. ఈ సాంకేతిక పురోగతి కేవలం టెలికాం రంగంలోనే కాకుండా, జాతీయ భద్రత, ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలపై కూడా సుదీర్ఘ ప్రభావాన్ని చూపనుంది.

స్వదేశీ 4%+ టెక్నాలజీ స్టాక్‌ను కలిగి ఉండటం అనేది కేవలం వాణిజ్య విజయం మాత్రమే కాదు, దేశానికి వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని అందిస్తుంది. టెలికాం మౌలిక సదుపాయాలు అత్యంత సున్నితమైనవిబీ ఎందుకంటే ఇవి ప్రభుత్వ, రక్షణ, మరియు పౌరుల వ్యక్తిగత డేటాను రవాణా చేస్తాయి. నెట్‌వర్క్ యొక్క 'కోర్' విభాగం నుండి రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ వరకు ప్రతి అంశమూ భారతీయ పరిజ్ఞానంతో తయారవడం వల్ల, డేటా విదేశీ వ్యవస్థల ద్వారా రాజీపడే అవకాశం, సైబర్ దాడుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. అంటే, ప్రభుత్వం భద్రతా ప్రమాణాలపై సంపూర్ణ నియంత్రణ కలిగి ఉంటుంది, తద్వారా డిజిటల్ సార్వభౌమత్వాన్ని పటిష్టం చేస్తుంది. హువావే వంటి సంస్థలపై ఆంక్షలు వంటి గ్లోబల్ సరఫరా గొలుసుల్లో అంతరాయాలు వచ్చినప్పటికీ, ఈ స్వయం సమృద్ధితో భారతదేశం తన కమ్యూనికేషన్ వ్యవస్థలను నిరంతరాయంగా కాపాడుకోగలదు. అంతేకాకుండా, దేశీయ ఉత్పత్తి వల్ల తయారీ ఖర్చు గణనీయంగా తగ్గి, గ్రామీణ ప్రాంతాలు, సరిహద్దుల వరకు విస్తరణ సులభతరం అవుతుంది, తద్వారా డిజిటల్ విభజనను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఈ స్వదేశీ 4జి టెక్నాలజీ స్టాక్ ఎగుమతికి సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ ప్రకటించడం ద్వారా, భారతదేశం ప్రపంచ టెలికాం మార్కెట్‌లో తన పాత్రను సమూలంగా మార్చుకోబోతోంది. భారతదేశం ఇకపై టెక్నాలజీ వినియోగదారుగా కాకుండా, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికన్ దేశాలు వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు చౌకైన, సురక్షితమైన, మరియు నమ్మదగిన టెలికాం పరిష్కారాలను ఎగుమతి చేసే శక్తిగా మారుతుంది. ఇది మన దేశానికి పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టడమే కాక, చైనీస్ దిగ్గజాలకు ఒక బలమైన, ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయంగా నిలబడగలదు. ఈ సాంకేతికత ద్వారా భారతదేశం టెక్నాలజీ దౌత్యాన్ని కూడా బలోపేతం చేసుకుంటుంది, ఎందుకంటే ఆధార్, యూపీఐ వంటి విజయవంతమైన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తరహాలోనే, 4జి సాంకేతికతను ప్రపంచానికి అందించడం ద్వారా అంతర్జాతీయ డిజిటల్ కూటమిలో నాయకత్వం వహించడానికి తన స్థానాన్ని పదిలం చేసుకుంటుంది.

స్వదేశీ 4జి స్టాక్ అభివృద్ధి, భారతదేశంలోని ఎలెక్ట్రానిక్స్, చిప్ తయారీ మరియు సాఫ్ట్‌వేర్ స్టార్టప్‌లకు ఒక కొత్త వేదికను అందించింది, నూతన ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుంది. ఈ విజయం, భవిష్యత్తు కోసం మరింత కీలకమైన 5జి మరియు 6జి టెక్నాలజీలను దేశీయంగా మరియు వేగంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన బలమైన పునాదిని అందిస్తుంది. ఈ పునాది ఆధారంగా, భారతదేశం ఇకపై కేవలం టెక్నాలజీని ఉపయోగించుకునే దేశంగా కాకుండా, తదుపరి తరం కమ్యూనికేషన్స్‌లో ప్రపంచానికి నాయకత్వం వహించే స్థితికి చేరుకోబోతుంది. టెలికాం నెట్‌వర్క్‌పై పూర్తి నియంత్రణ సాధించడం వల్ల, లైసెన్సింగ్ ఫీజులు, విదేశీ వేదికలపై ఆధారపడటం తగ్గి, దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుంది. ఈ విధంగా, స్వదేశీ 4జి స్టాక్ అనేది దేశం యొక్క పారిశ్రామిక సామర్థ్యం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి మరియు ప్రపంచ వేదికపై ప్రతిబింబిస్తూ, భారతదేశాన్ని ఒక బలమైన టెక్ సూపర్ పవర్‌గా మారుస్తుంది.

స్వదేశీ 4జి సాంకేతికతలో స్వయం సమృద్ధి సాధించడానికి దారితీసిన ఈ ప్రయాణం కేవలం తక్షణమే జరిగింది కాదు. ఇది దశాబ్దాల తరబడి చేసిన పరిశోధన, వ్యూహాత్మక విధాన నిర్ణయాలు మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నిరంతర సహకారం యొక్క ఫలితం. మొదటి దశలో, అంటే 2000 నుండి 2010 మధ్య, భారతదేశం 2%+% మరియు 3%+% సాంకేతికతలకు ఎరిక్సన్, హువావే వంటి విదేశీ సంస్థలపై పూర్తిగా ఆధారపడింది. ఈ సమయంలోనే, జాతీయ భద్రత మరియు ఆర్థికంగా విదేశీ దిగుమతులపై ఆధారపడటం వల్ల కలిగే లోపాలను భారత ప్రభుత్వం గుర్తించింది. దీనితో, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ–డాట్) వంటి ప్రభుత్వ పరిశోధన సంస్థలు దేశీయ దూరసంచార సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి చిన్న స్థాయిలో కృషి ప్రారంభించాయి. అప్పటి మార్కెట్ పోటీ మరియు సాంకేతికత వేగం కారణంగా ఈ ప్రయత్నాలు పెద్దగా ఫలించకపోయినా, దేశీయ సాంకేతికత అవసరాన్ని బలంగా నొక్కి చెప్పడానికి ఈ దశ పునాది వేసింది.

2014 తర్వాత, కేంద్ర ప్రభుత్వం 'భారతదేశంలో తయారు చేయండి' మరియు 'సంఖ్యా భారతం' వంటి కార్యక్రమాల ద్వారా దేశీయ తయారీని, సాంకేతిక ఆవిష్కరణలను బలంగా ప్రోత్సహించింది. 2020 లో ప్రారంభించిన 'స్వయం సమృద్ధ భారత ఉద్యమం' ద్వారా కీలక రంగాలలో స్వీయ–నిర్భరత సాధించాలనే సంకల్పం బలోపేతమైంది. దూరసంచార రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి మరియు జాతీయ భద్రతను పటిష్టం చేయడానికి వ్యూహాత్మక విధానాలు రూపొందించబడ్డాయి. ఈ దశలోనే, దేశీయ సాంకేతిక అభివృద్ధికి ఆర్థిక ప్రోత్సాహకాలు మరియు ఉత్పత్తి–అనుసంధాన ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇది భారతీయ కంపెనీలకు 4%+% ప్రధాన వ్యవస్థ మరియు రేడియో పరికరాల తయారీలో పెట్టుబడి పెట్టడానికి, పరిశోధన చేయడానికి అవసరమైన ప్రేరణను ఇచ్చింది.

స్వదేశీ 4జి స్టాక్ నిర్మాణం 2020 నుండి 2023 మధ్య వేగవంతమైంది. దూరసంచార శాఖ మార్గదర్శకత్వంలో, ప్రభుత్వ పరిశోధన సంస్థ సీ–డాట్ మరియు ప్రభుత్వ రంగ దూరసంచార సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) కీలక పాత్ర పోషించాయి. సీ–డాట్ 4%+% ప్రధాన వ్యవస్థ (కోర్ నెట్‌వర్క్) సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయడంలో నాయకత్వం వహించింది. దీనికి తోడు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి భారతీయ సాంకేతిక దిగ్గజాలు వ్యవస్థల అనుసంధానం (సిస్టమ్ ఇంటిగ్రేషన్) చేపట్టి, పూర్తి నెట్‌వర్క్ పనిచేసేలా చూశాయి. తేజస్ నెట్‌వర్క్స్ వంటి సంస్థలు టవర్లు మరియు రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ పరికరాల హార్డ్‌వేర్‌ను దేశీయంగా రూపొందించాయి. ఈ మూడు స్తంభాల సహకారంతో, నూరు శాతం స్వదేశీ 4%+% స్టాక్ నిర్మాణం సాధ్యమైంది.

నిర్మించిన స్వదేశీ 4జి సాంకేతిక వ్యవస్థను 2023 నుండి భారతీయ నెట్‌వర్క్‌లలో విజయవంతంగా పరీక్షించారు. బీఎస్ఎన్ఎల్ యొక్క కొన్ని ప్రాంతాలలో ఈ సాంకేతికతను నమూనా ప్రాజెక్ట్‌గా (పైలట్ ప్రాజెక్ట్‌గా) ప్రారంభించి, దాని పనితీరును, భద్రతను ధృవీకరించారు. సాంకేతికత పూర్తి స్థాయి విజయవంతమైన తర్వాత, ప్రభుత్వం ఈ స్వదేశీ 4%+% స్టాక్‌ను దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌లో విస్తరించాలని నిర్ణయించింది. ఈ విస్తరణ మారుమూల గ్రామాలు మరియు సరిహద్దు ప్రాంతాలతో సహా లక్షలాది మందికి కనెక్టివిటీని అందించడానికి ఉద్దేశించబడింది. ఈ చివరి దశలోనే, భారతదేశం తన 4%+% వ్యవస్థను కేవలం దేశీయ వినియోగానికి మాత్రమే కాకుండా, ప్రపంచంలోని ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించడం జరిగింది. ఈ ఎగుమతి సంసిద్ధత, దశాబ్ద కాలంగా సాగిన ఈ కృషి యొక్క ఫలాలను ప్రపంచానికి చాటింది.

భారతదేశం తన స్వదేశీ 4జి టెక్నాలజీ స్టాక్‌ను విజయవంతంగా అభివృద్ధి చేసి, ఎగుమతికి సిద్ధం చేయడం అనేది టెలికాం రంగంలో కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు, దేశానికి వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని అందించే ఒక కీలకమైన పరిణామం. దశాబ్దాలుగా విదేశీ సాంకేతికతపై ఆధారపడిన స్థితి నుండి, 'స్వయం సమృద్ధ భారత ఉద్యమం' సంకల్పం ద్వారా కేవలం ఐదు అగ్రగామి దేశాల సరసన నిలవడం అనేది దేశ పారిశ్రామిక, పరిశోధనా సామర్థ్యాన్ని నిరూపించింది. ఈ స్వదేశీ వ్యవస్థ జాతీయ భద్రత మరియు డిజిటల్ సార్వభౌమత్వాన్ని పటిష్టం చేయడమే కాక, మన దేశాన్ని గ్లోబల్ టెలికాం దిగుమతిదారు నుండి ఆఫ్రికా, ఆసియా దేశాలకు చౌకైన, నమ్మదగిన టెక్నాలజీని అందించే ప్రపంచ ఎగుమతి కేంద్రంగా మారుస్తుంది. ఈ పునాదిపైనే భారతదేశం భవిష్యత్తులో 5జి మరియు 6జి టెక్నాలజీలలో ప్రపంచ నాయకత్వాన్ని ఆశిస్తూ, టెక్నాలజీ సూపర్ పవర్‌గా ఆవిర్భవించడానికి మరో మైలు రాయి చేరుకుంది.

# బీహార్ ఎన్నికల తుది సమరం!

- పాత విధానాలకు భిన్నంగా మరింత తక్కువ దశల్లోనే పోలింగ్
- జాతీయ కూటముల భవిష్యత్తును నిర్ణయించనున్న ఎన్నికలు
- లీడర్ల వ్యక్తిగత ప్రతిష్ఠతో పాత కూటములలో రాజకీయ మార్పులు
- స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాజెక్టులు, సామాజిక అసమానతల ప్రభావం షురూ
- ప్రధానంగా నిరుద్యోగం పై దృష్టిసారించిన విపక్ష కూటమి



తేజస్విని
హైదరాబాద్

బీహార్ రాష్ట్రంలో రాజకీయ సమరం మొదలైంది. దేశ రాజకీయాలను, ముఖ్యంగా జాతీయ కూటముల భవిష్యత్తును నిర్ణయించగల 243 శాసనసభ స్థానాల కోసం జరగబోయే ఈ ఎన్నికలపై యావత్ దేశం ఉత్కంఠగా దృష్టి సారించింది. ఈ మహా సంగ్రామం నవంబరు 6 మరియు నవంబరు 11 తేదీలలో రెండు దశల్లో జరుగుతుంది. ఈ ద్విదశ పోరాటం ఫలితం నవంబరు 14 వ తేదీన వెలువడనుంది. బీహార్ రాష్ట్రంలోని ఏడు కోట్లకు పైగా ఓటర్లు, తమ భవిష్యత్తుకు మార్గం వేసే నాయకుడిని ఎంచుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఎన్నికల సంఘం పారదర్శకమైన, సులభమైన ఎన్నికల ప్రక్రియ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది, పాత విధానాలకు భిన్నంగా మరింత తక్కువ దశల్లోనే పోలింగ్ను ముగించడానికి నిర్ణయించింది.బీహార్ రాష్ట్రం, భారతదేశ రాజకీయ మంచిలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ప్రతి ఎన్నికలో రాష్ట్ర రాజకీయాల్లో ప్రతిబంధకాలు, కొత్త వ్యూహాలు, సామాజిక మరియు ఆర్థిక అంశాలు కీలకంగా ఉంటాయి. 2025లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా ఇదే తీరంలో ప్రవేశించింది. గత సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాలు ప్రధానంగా నీతీష్ కుమార్ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్ (ఎన్డిఎ) మరియు తేజస్వీ యాదవ్ నేతృత్వంలోని మహాగఠ్బంధన్ మధ్య పోరాటంగా మారాయి. ఈ ఎన్నికల్లో కేవలం పార్టీలు మాత్రమే కాదు, వాటి మధ్య ఏర్పడిన కొత్త–పాత కూటములు, లీడర్ల వ్యక్తిగత ప్రసిద్ధి, రాజకీయ మార్పులు, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాజెక్టులు, మరియు సామాజిక అసమానతల ప్రభావం కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.ఎన్ డి ఏ విషయానికి వస్తే, సుమారు దశాబ్ద కాలంగా నితీశ్ కుమార్ అందించిన సుపరిపాలన మరియు మౌలిక వసతుల కల్పన (రోడ్లు, విద్యుత్తు) వంటి అంశాలను ఈ కూటమి ప్రధానంగా ప్రస్తావిస్తోంది. నరేంద్ర మోదీ వంటి జాతీయ నాయకుల శక్తివంతమైన ప్రచారం, కేంద్ర ప్రభుత్వ పథకాలు ఈ కూటమికి అదనపు బలం. అయితే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల్లో పేరుకుపోయిన పాలనపై వ్యతిరేకత , కూటమిలో భాగస్వాముల మధ్య పూర్తిగా కొలిక్కి రాని సీట్ల పంపకాల సమస్యలు ఎన్డీఏకు సవాలుగా నిలుస్తున్నాయి. మరోవైపు, యువ నాయకుడు తేజస్వీ యాదవ్ (ముఖ్యమంత్రి అభ్యర్థి) నాయకత్వం వహిస్తున్న మహాఘటబంధన్ అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని తీవ్రంగా పోరాడుతోంది. ఈ కూటమిలో రాష్ట్రీయ జనతా దళ్ , కాంగ్రెస్, మరియు వామపక్షాలు ఉన్నాయి. బీహార్‌లో అత్యంత ప్రధాన సమస్య అయిన నిరుద్యోగం పై ఈ కూటమి ప్రధానంగా దృష్టి సారించింది. ఉద్యోగాల కల్పన మరియు అవినీతి రహిత, మెరుగైన శాంతి భద్రతల పాలన అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ, మార్పును కోరుకుంటున్న యువత మరియు గ్రామీణ ప్రాంతాల మద్దతును గట్టిగా కూడగట్టాలని చూస్తోంది. వీరిద్దరితో పాటు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలో కొత్తగా రంగంలోకి దిగిన జన సురాజ్ పక్షం, బీహార్ రాజకీయాలపై బలమైన ప్రభావాన్ని చూపుతోంది. సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా, స్థానిక అభివృద్ధి నినాదాలతో ముందుకు సాగుతున్న ఈ పక్షం, ప్రధాన కూటముల ఓట్లను చీల్చి, అనేక స్థానాలలో గెలుపు ఓటములను నిర్ణయించే 'కీలక శక్తి'గా మారే అవకాశం ఉంది.

ఈ ఎన్నికల ఫలితాలను రాజకీయ ఎత్తుగడల కంటే, ప్రజల రోజువారీ జీవన సమస్యలే ఎక్కువగా ప్రభావితం చేయనున్నాయి. బీహార్ లో ప్రతి సంవత్సరం వేలాది మంది యువత ఉపాధి కోసం రాష్ట్రం విడిచి వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొని ఉంది. యువత ఆశలను నెరవేర్చడానికి పక్షాలు పెట్టుబడులు మరియు నైపుణ్య అభివృద్ధి గురించి శక్తివంతమైన హామీలు ఇస్తున్నాయి. అదేవిధంగా, పెరిగిన ధరలు (ద్రవ్యోల్బణం) మరియు నిత్యావసర వస్తువుల ఖర్చులు పేద మరియు మధ్య తరగతి ప్రజలపై తీవ్ర భారాన్ని మోపుతున్నాయి. ఈ ఆర్థిక భారాన్ని ప్రజలు పాలక పక్షం అసమర్థతగా చూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన నీటి పారుదల సౌకర్యాలు, పంటలకు సరైన మద్దతు ధర, మరియు ఆరోగ్య సౌకర్యాలు వంటి మౌలిక వసతుల లోపాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి.

బీహార్ ఎన్నికల ఫలితాలను సామాజిక సమీకరణాలు మరియు కులాల లెక్కలు కూడా నిర్ణయిస్తాయి. అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, ఓబీసీ వర్గాలు, మరియు ముస్లింలు వంటి వర్గాల ఓట్లు కూటముల బలాన్ని నిర్ణయిస్తాయి. నితీశ్ కుమార్ తన దళిత మరియు ఈబీసీ ఓటు బ్యాంకును నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా, తేజస్వీ యాదవ్ తన సంప్రదాయ ఓటు బ్యాంకును బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించారు. అంతేకాక, మహిళల భద్రత మరియు వారి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు వలన మహిళా ఓటర్లు ఒక నిర్ణయాత్మక శక్తిగా మారారు. పోలింగ్ కేంద్రాలకు మహిళల భారీ భాగస్వామ్యం ఏ కూటమికి అనుకూలిస్తుందనేది కీలకం. ప్రాంతాల వారీగా కూడా సమస్యల్లో, ఓటింగ్ సరళిలో తేడాలు కనిపిస్తున్నాయి. సీమాంచల్, కోసీ వంటి ప్రాంతాల్లో ప్రాంతీయ పక్షాల ప్రభావం అధికం, నగరాల్లో పౌర వసతులపై దృష్టి ఉంటుంది, అదే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మరియు వలస సమస్యలు ప్రధానంగా ఉన్నాయి.

ఈ ఎన్నికల ఫలితంపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది. పాలనపై వ్యతిరేకత వలన నితీశ్ కుమార్ కు సవాలు ఎదురవుతున్నా, ఆయన అనుభవం మరియు చేసిన అభివృద్ధి పనులు ఆయన్ను నిలబెట్టగలవు. యువ నాయకుడిగా తేజస్వీ యాదవ్ కు భారీ మద్దతు లభిస్తోంది. ఒకవేళ ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ రాకపోతే, జన సురాజ్ వంటి కొత్త పక్షాల పాత్ర కీలకం అవుతుంది, మరియు సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యం కావచ్చు. ఈ నెల రోజుల రాజకీయ ప్రచారంలో ఏ పక్షం ప్రజలను బలంగా ఆకర్షించిందో, నవంబరు 14 న ఎటువంటి తీర్పు ఇస్తారనే దానిపై యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

ఈ ఎన్నికల పోరాటంలో కేవలం కూటముల మధ్య ఘర్షణ మాత్రమే కాక, ముగ్గురు కీలకమైన వ్యక్తిత్వాల చుట్టూ రాజకీయాలు నడుస్తున్నాయి. అనుభవం, యువత ఆశలు, మరియు కొత్త సంస్కరణల నినాదం ఈ ముగ్గురు నాయకుల ద్వారా ప్రచారం చేయబడుతున్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో, సుస్థిర పాలన అందించగలననే విశ్వాసాన్ని ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు. అయితే, కొంతమంది ఓటర్లలో అతని తరచూ కూటమి మార్పుల వల్ల ఏర్పడిన 'నమ్మకం లేమి' మరియు సుదీర్ఘకాల పాలనపై ఉన్న విసుగు ఆయనకు సవాలుగా మారింది. మరోవైపు, తేజస్వీ యాదవ్ తన ఉపాధి హామీలతో యువతలో ఒక బలమైన ఆశను నింపగలిగారు. యువతలో 'రాజకీయ మార్పు' తీసుకురాగల సామర్థ్యం ఉన్న నాయకుడిగా ఆయన కనిపిస్తున్నారు. అదే సమయంలో, ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన సురాజ్ పక్షం, తాను ఎన్నికల్లో గెలిచినా, గెలవకపోయినా, ఈ పోరులో ప్రధాన పక్షాల గెలుపు ఓటములను ప్రభావితం చేయగలిగే ఒక నిర్ణయాత్మక శక్తిగా నిలిచింది. ఈ మూడు కోణాల పోరాటం బీహార్ ఎన్నికల ఫలితాన్ని ఊహించలేని విధంగా మారుస్తోంది.

రాష్ట్రంలో ఎల్లప్పుడూ కీలకమైన అంశమైన సామాజిక వర్గాల సమీకరణాలు ఈసారి కూడా ఫలితాలను నిర్ణయించనున్నాయి. బీహార్ లోని అతి పెద్ద ఓటు బ్యాంకులలో ఒకటైన అత్యంత వెనుకబడిన తరగతులు , మరియు దళితులు/మహాదళితులు సాంప్రదాయకంగా నితీశ్ కుమార్ యొక్క సంక్షేమ పథకాలు మరియు సామాజిక న్యాయం నినాదాల వల్ల ఆయనకు అండగా ఉన్నారు. అయితే, ఈ వర్గాలకు చెందిన యువతరం నుంచి కూడా ఉపాధి డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. మరోవైపు, తేజస్వీ యాదవ్ కు ఓబీసీ వర్గాల (ముఖ్యంగా యాదవులు) నుండి స్థిరమైన మద్దతు ఉంది, దీనికి ముస్లిం ఓటర్లు కూడా తోడైతే, అది మహాఘటబంధన్ కు బలమైన పునాది అవుతుంది. ఈసారి, ఏ నాయకుడు, ఏ కూటమి ఈ కుల–సామాజిక–ప్రాంతీయ సమీకరణాలను సమర్థంగా తమకు అనుకూలంగా మార్చుకుంటారనే దానిపైనే అధికారం దక్కించుకోవడం ఆధారపడి ఉంటుంది. సీమాంచల్ వంటి ప్రాంతాల్లో ప్రాంతీయ పక్షాల ప్రభావం, పట్టణ కేంద్రాలలో మౌలిక వసతులు మరియు శాంతి భద్రతల సమస్యలు, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మరియు వలసల సమస్యలు.. ఇలా ప్రతి ప్రాంతంలోనూ వేర్వేరు అంశాలు ప్రజల ఓటును ప్రభావితం చేస్తున్నాయి.

ప్రస్తుత పాలక పక్షం యొక్క పనితీరు కూడా ఈ ఎన్నికల ఫలితాన్ని నిర్ణయించనుంది. రోడ్లు మరియు విద్యుత్తు వంటి అంశాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ, రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు రాలేదు. ఫలితంగా యువతకు ఉపాధి దొరకక, లక్షలాది మంది వలస వెళ్తున్నారు. ప్రభుత్వం అమలు చేసిన ఉచిత సేవలు, సంక్షేమ పథకాలు పట్ల మహిళా ఓటర్లు సంతృప్తిగా ఉన్నప్పటికీ, నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణం కారణంగా పాలనపై కొంత వ్యతిరేకత ఏర్పడింది. ఎన్నికల్లో పక్షాలు ఇస్తున్న ఉచిత హామీలు మరియు సంక్షేమ పథకాలు ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. బీహార్ ప్రజలు తమ ప్రాంతంలోని వాస్తవ సమస్యలను, కూటముల హామీలను బేరీజు వేసుకుని, నవంబరు 14 న ఎటువంటి తీర్పు ఇస్తారనే దానిపై యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

ప్రస్తుతంబీహార్ శాసనసభ ఎన్నికల వాతావరణం ఉధృతంగా ఉండగా, వివిధ జాతీ య సర్వే సంస్థలు విడుదల చేసిన అభిప్రాయ బ్యాలెట్లు ఆసక్తికరమైన ఫలితాలను చూపిస్తున్నాయి. ఈ సర్వేలు బీహార్లో గట్టి పోటీ ఉన్నప్పటికీ, అధికార జాతీయ జనాయక కూటమి స్వల్ప ఆధిక్యాన్ని ప్రదర్శిస్తుందని సూచిస్తున్నాయి. ఒక ప్రముఖ సర్వే సంస్థ అంచనా ప్రకారం, ఎన్ డి ఏ కూటమి సుమారు 150 నుండి 160 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉంది. ఈ కూటమికి మొత్తం ఓట్లలో దాదాపు 49 శాతం వరకు లభిస్తాయని అంచనా వేయగా, ఇందులో బీజేపీ తమ బలాన్ని పెంచుకుంటూ దాదాపు 80–85 స్థానాలు, జేడీయూ దాదాపు 60–65 స్థానాలు గెలుచుకోవచ్చు. ఈ అంచనా నిజమైతే, ఎన్డీఏకు ఇది స్పష్టమైన ఆధిక్యతను ఇస్తుంది. ఈ ఆధిక్యతకు ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ యొక్క సుపరిపాలన మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాదరణ తోడవడం ప్రధాన కారణమని సర్వే విశ్లేషకులు చెబుతున్నారు.

మరోవైపు, తేజస్వీ యాదవ్ నాయకత్వంలోని ప్రతిపక్ష మహాఘటబంధన్ కు సర్వేలలో కొంత వెనుకబాటు కనిపిస్తోంది. మహాఘటబంధన్ సుమారు 70 నుండి 85 స్థానాలను మాత్రమే గెలుచుకునే అవకాశం ఉందని, ఓట్ల శాతం సుమారు 36 శాతం వరకు ఉండవచ్చని ఒక సర్వే సూచిస్తుంది. అయితే, కూటమిలోని ప్రధాన పక్షమైన రాష్ట్రీయ జనతాదళ్ దాదాపు 60–65 స్థానాలతో అత్యధిక వ్యక్తిగత స్థానాలు గెలుచుకునే పార్టీలలో ఒకటిగా ఉంటుందని అంచనా. కాగా, కాంగ్రెస్ పక్షం మరియు ఇతర వామపక్షాల భాగస్వామ్యం మహాఘటబంధన్ మొత్తం సీట్ల సంఖ్యకు దోహదపడవచ్చు. ఏదేమైనా, యువతకు ఉపాధి హామీలతో తేజస్వీ యాదవ్ చేపట్టిన ప్రచారం, గ్రామీణ యువతలో మరియు తమ సాంప్రదాయ ఓటు బ్యాంకులో ఉత్సాహాన్ని నింపినప్పటికీ, సీట్ల సంఖ్యలో ఇది ఎన్డీఏ కంటే వెనుకబడే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయి.

ఈసారి బీహార్ ఎన్నికల్లో ముఖ్యమైన అంశంగా మారిన ప్రశాంత్ కిశోర్ యొక్క జన సురాజ్ పక్షం కూడా సర్వేలలో చర్చనీయాంశంగా మారింది. ఈ కొత్త పక్షం, సాంప్రదాయ రాజకీయాలను మార్చాలనే నినాదంతో యువత, మధ్యతరగతి మరియు చదువుకున్న వర్గాలలో బలమైన ఆకర్షణను సృష్టించింది. ఒక సర్వే ప్రకారం, జన సురాజ్ పక్షం దాదాపు 7 శాతం వరకు ఓట్లను మరియు 2 నుండి 5 స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. అయితే, మరో సర్వే సంస్థ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో, దాదాపు 56 శాతం మంది ప్రజలు జన సురాజ్ను ప్రధానంగా 'ఓట్లను చీల్చే పక్షం'గానే చూస్తున్నారు. ఇది ప్రధాన కూటముల ఫలితాలపై, ముఖ్యంగా ఎన్డీఏ యొక్క సీట్ల సంఖ్యపై ప్రభావం చూపిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే సర్వేలలో కూడా ఆసక్తికరమైన ధోరణులు కనిపిస్తున్నాయి. తేజస్వీ యాదవ్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ముఖ్యమంత్రి అభ్యర్థిగా తన ఆధిక్యాన్ని కొనసాగిస్తున్నారు. ఆయనకు సుమారు 35 శాతం మంది ఓటర్లు మద్దతు తెలిపారు. అయితే, ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఆయన ప్రజాదరణ కొంత తగ్గుతున్నట్లుగా గత నెల సర్వేలతో పోలిస్తే తెలుస్తోంది. దీనికి భిన్నంగా, ప్రశాంత్ కిశోర్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రజల ఆమోదం పొందుతున్న తీరు పెరుగుతోంది. గత కొన్ని నెలల్లో ఆయన ప్రజాదరణ క్రమంగా పెరుగుతూ, ప్రస్తుతానికి సుమారు 23 శాతం వరకు ఓటర్లు ఆయనకు మద్దతు పలకడం గమనార్హం. ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కు దాదాపు 16 శాతం మంది మాత్రమే మద్దతు తెలుపుతూ మూడవ స్థానంలో ఉన్నారు. ఈ ధోరణి, నితీశ్ పాలనపై ప్రజల్లో కొంత విసుగు మరియు మార్పు పట్ల ఆసక్తి పెరిగినట్లు స్పష్టంగా సూచిస్తోంది.ఈ సర్వేలన్నీ తాత్కాలిక అంచనాలు మాత్రమే. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ, కుల సమీకరణాలు, ముఖ్యమంత్రుల ప్రచార వ్యూహాలు మరియు చివరి నిమిషంలో జరిగే రాజకీయ బదిలీలు ఫలితాలను అనూహ్యంగా మార్చగలవు. మహిళా ఓటర్లు మరియు అధిక సంఖ్యలో ఉన్న నిరుద్యోగ యువత యొక్క తుది నిర్ణయం, ఈ సర్వే అంచనాలను నిజం చేస్తుందా, లేక తిరగరాస్తుందా అనేది నవంబరు 14 న తేలనుంది. 2025 సంవత్సరంలో దేశమంతా ఎదురుచూస్తున్న అతిపెద్ద ఎన్నికల సమరం ఏదైనా ఉందంటే అది కేవలం బీహార్ శాసనసభ ఎన్నికలు మాత్రమే. ఈ ఎన్నికల ప్రాధాన్యత కేవలం రాష్ట్రానికే పరిమితం కాదు. ఇది కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పక్షం మరియు ప్రతిపక్షాలకు (ముఖ్యంగా మహాఘటబంధన్ లేదా 'ఇండియా' కూటమికి) ఒక శక్తి పరీక్షగా నిలవనుంది. బీహార్ దేశంలో అత్యధిక జనాభా కలిగిన మూడవ రాష్ట్రం, మరియు ఈ రాష్ట్రం నుండి లోక్సభకు అత్యధిక సంఖ్యలో (40) సభ్యులు ఎన్నికవుతారు. అందుకే, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, కేంద్రంలో ఏ కూటమికి బలం ఉందో, ఏ కూటమికి వ్యతిరేకత ఉందో స్పష్టం చేస్తుంది.

బీజేపీ ఈ ఎన్నికల్లో గెలవడం ద్వారా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తో కలిసి తమ అభివృద్ధి మరియు సుపరిపాలన నినాదాన్ని ప్రజలు ఆమోదించారని నిరూపించుకోవాలని చూస్తోంది. ఒకవేళ బీజేపీ కూటమి గెలిస్తే, 2029 లోక్సభ ఎన్నికలకు ముందు ఉత్తర భారతదేశంలో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవచ్చు. అదే సమయంలో, మహాఘటబంధన్ గెలిస్తే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో పెరుగుతున్న నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తమకు అనుకూలంగా మారాయని నిరూపించవచ్చు. అందుకే, బీహార్ ఎన్నికలు కేవలం రాష్ట్ర అధికారాన్ని మాత్రమే కాదు, జాతీయ రాజకీయాల దిశను మరియు భవిష్యత్తులో బీజేపీ ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రతిపక్షాల ఐక్యత ఏ మేరకు పనిచేస్తుందో తేల్చే మొదటి ముఖ్యమైన పోరాటం అవుతుంది.

బీహార్ ఎన్నికల తర్వాత, దేశంలో రాజకీయ ప్రాధాన్యత ఉన్న మరో ముఖ్యమైన ఘట్టం 2026లో జరగబోయే శాసనసభ ఎన్నికలు. ఈ సంవత్సరంలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం మరియు పుదుచ్చేరి వంటి రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాల్లో గెలుపు, బీజేపీ కి భవిష్యత్తులో దేశ రాజకీయాలపై తమ పట్టును కొనసాగించడానికి అత్యంత కీలకం.ముఖ్యంగా, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాలలో గెలవడం బీజేపీకి ఒక చారిత్రక అవసరం. దక్షిణాది రాష్ట్రాలలో బలహీనంగా ఉన్న బీజేపీ, ఈ రాష్ట్రాలలో గణనీయమైన విజయాన్ని సాధిస్తే, అది దేశమంతటా తమ పార్టీకి అజేయమైన స్థానాన్ని ఇస్తుంది. దక్షిణాదిలో తమ పార్టీకి పట్టు లేదనే అపవాదును ఈ విజయాల ద్వారా తుడిచి వేయాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, పశ్చిమ బెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, బీజేపీ తూర్పు భారతదేశంలో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది.అస్సాం లో అధికారాన్ని నిలబెట్టుకోవడం బీజేపీకి చాలా ముఖ్యం. ఇప్పటికే ఈశాన్య రాష్ట్రాలలో బలమైన స్థానాన్ని ఏర్పరచుకున్న బీజేపీ, అస్సాంలో గెలిస్తే, ఆ ప్రాంతంలో తమ బలమైన పాలన మరియు అభివృద్ధి విధానాలు కొనసాగుతాయని నిరూపించవచ్చు. అస్సాంలో ఓటమి చవిచూస్తే, అది ఈశాన్యంలో ఆ పార్టీపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.

మొత్తం మీద బీహార్ 2025 ఎన్నికలు ఆయా కూటముల ప్రస్తుత బలాలను మరియు బలహీనతలను స్పష్టం చేస్తే, 2026 రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ దేశవ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణాది మరియు తూర్పు రాష్ట్రాలలో తమ విస్తరణ వ్యూహాన్ని అమలు చేయడానికి మరియు జాతీయ రాజకీయాలపై తమ అధిపత్యాన్ని నిరూపించుకోవడానికి నిర్ణయాత్మకమైన వేదికలు కానున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు భారతదేశ రాజకీయ భవిష్యత్తును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయనడంలో సందేహం లేదు.

# తెలుగు రాష్ట్రాలకు ఓ వరం మంగళగిరి ఎయిమ్స్

శిరందాసు నాగార్జున
9440222914

ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఏఐఐఎంఎస్–ఎయిమ్స్) రెండు తెలుగు రాష్ట్రాలకు ఓ వరం. పచ్చని కొండల నడుమ ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో 183.11 ఎకరాల విస్తీర్ణంలో ఎయిమ్స్ కోసం భారీ భవనాలు నిర్మించారు. అతి తక్కువ ఖర్చుతో అత్యంత ఆధునికమైన కార్పొరేట్ వైద్య సేవలు ఇక్కడ అందిస్తారు. నిపుణులైన వైద్యులు అత్యంత శ్రద్ధతో రోగులకు ఇక్కడ వైద్యం చేస్తారు. ఔట్ పేషెంట్ ఆధార్ కార్డు చూపించి, రూ.10 రూపాయలు ఫీజు చెల్లిస్తే చాలు వైద్యసేవలు అందిస్తారు. వైద్య పరీక్షలకు ప్రైవేటు ల్యాబ్లలో అయ్యే ఖర్చులో పోలిస్తే, మూడవ వంతు మాత్రమే అవుతుంది. ప్రైవేటు ఆస్పత్రులలో మాదిరి ఇక్కడి వైద్యులు తొందరపడి ఆపరేషన్లు సూచించరు. వృద్ధుల విషయంలో మరీ జాగ్రత్తలు తీసుకుంటారు. సాధారణ వైద్యంతోపాటు ప్రత్యేక వైద్య బృందాల ద్వారా రోగుల అవసరాలను తీర్చడానికి బహుళ విభాగాలలోని సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. 2018లో ఇక్కడ ఎయిమ్ సేవలు మొదలయ్యాయి. మంగళగిరి ఎయిమ్స్కు చెందిన వైద్యసేవలు తొలుత విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలోని తాత్కాలిక క్యాంపస్లో ప్రారంభమయ్యాయి. మంగళగిరిలో రెండు కొండల మధ్య ప్రశాంత వాతావరణంలో గతంలో టీబీ శానిటోరియం ఉండేది. ఈ ప్రాంతాన్ని ఎయిమ్స్కు కేటాయించారు. ఇక్కడ నిర్మించిన భవనాలలో 2019 మార్చిలో శాశ్వత క్యాంపస్లో ఓపీడీ సేవలు ప్రారంభించారు. ఆ తర్వాత ఇన్ పేషెంట్ సేవలు కూడా మొదలయ్యాయి. 2024 ఫిబ్రవరి 25న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్కోట్ నుంచి వర్చువల్గా మంగళగిరి ఎయిమ్స్ను జాతికి అంకితం చేశారు. 2024, డిసెంబరు 17న జరిగిన ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంగళగిరి ఎయిమ్స్కు వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రారంభంలో రోజుకు 50, 100 మంది వచ్చే రోగులు ఇప్పుడు 3500 నుంచి 4000 వరకు వస్తున్నారు. ఇక్కడ ఎయిమ్స్ మొదలైనప్పటి నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ నెలకు అవుట్ పేషెంట్(ఓపీ)ల సంఖ్య 28 లక్షలు దాటిపోయింది. ఔట్ పేషెంట్లకు వైద్య సేవలు అందించడంలో ఎయిమ్స్ చరిత్రలో ఇది మరో మైలురాయి. 50 వేలకు పైగా ఎమర్జెన్సీ కేసులను చూశారు. 49 లక్షలకుపైగా ల్యాబ్ టెస్టులు చేశారు. ఇక్కడ జనరల్ వార్డులలో 651 బెడ్స్, ఐసీయూలో 76 బెడ్స్, ప్రైవేటు వార్డులో 17 బెడ్స్, డే కేర్ సర్వీస్ వార్డులో 104 బెడ్స్ ఉన్నాయి. ఎయిమ్స్ డ్రోన్ సేవలు కూడా ప్రారంభించింది. రక్త నమూనాలను సేకరించి రక్త పరీక్షలు చేస్తున్నారు. అన్ని విభాగాలలో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూరుస్తున్నారు. ఇక్కడి వచ్చే రోగులలో దాదాపు 50 శాతం మంది గుంటూరు, కృష్ణా జిల్లాల వారే ఉంటారు. ఆ తర్వాతే ఇతర జిల్లాల వారు ఉంటారు. తెలంగాణ నుంచి వచ్చేవారిలో ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల నుంచి వచ్చేవారే ఎక్కువ. కర్ణాటక, బీహార్ ప్రాంతాల నుంచి కూడా రోగులు ఇక్కడికి వస్తున్నారు. ఈ ఏడాది ఇండియన్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకిగ్ ఫ్రేమ్వర్క్ లో మంగళగిరి ఎయిమ్స్ దేశంలో 29వ ర్యాంక్ లో, ఏపీలో నెంబర్ వన్ ర్యాంక్తో రాష్ట్రంలో అగ్రశ్రేణి వైద్య సంస్థగా నిలిచింది. ఎయిమ్స్ కు సమీపంలోనే జాతీయ రహదారికి ఆనుకుని ట్రామా కేర్ సెంటర్ నిర్మాణానికి మరో పది ఎకరాలు కేటాయించాలన్న ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో ఉంది.

**సమస్యలు: :** ఎయిమ్స్లో నిపుణులైన వైద్యులతోపాటు ఇన్ని ఆధునిక సౌకర్యాలు ఉన్నప్పటికీ పలు సమస్యలు కూడా ఉన్నాయి. రోగులు పెరుగుతున్న స్థాయిలో వైద్యులను, సిబ్బందిని, మెడికల్ షాప్ కౌంటర్లను, క్యాంటీన్లో సౌకర్యాలను పెంచలేదు. నిర్వహణ చాలా లోపభూయిష్టంగా ఉంది. లోపలికి వెళ్లడానికి, ఓపీ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి, డిపార్ట్ మెంట్లో రిజిస్ట్రేషన్కు, డాక్టర్ని కలవడానికి, టెస్టులకు ఫీజులు చెల్లించడానికి, టెస్టు చేయించుకోవడానికి, మందులు కొనడాని కి దాదాపు ఏడెనిమిది చోట్ల క్యూలలో నిలబడాలి. అదే స్పెషలిస్టుకు చూపించ వలసిన అవసరం వస్తే మరోసారి క్యూలో నిలబడాలి. ఒక్కోచోట గంటసేపు కూడా ఎదురు చూడాలి. టెస్టుకు డబ్బు చెల్లించే కౌంటర్లు ఒక చోట ఉండవు. తెలియక ఒక కౌంటర్ వద్ద క్యూలో నిలబడి, దగ్గరకు వచ్చిన తర్వాత అక్కడ కాదని చెబుతారు. అప్పుడు మరో కౌంటర్ వద్ద మళ్లీ క్యూలో నిలబడాలి. రోగులను క్రమ పద్ధతిలో క్యూలో నిలపడానికి తగినంతమంది సిబ్బంది లేకపోవడంతో రోగుల మధ్య గొడవలు, తోపులాటలు సర్వసాధారణం. ఇక్కడ ఓపీ వైద్యం పూర్తి కావడానికి ఒక పూట నుంచి రోజు పడుతుంది. అందించేది కార్పొరేట్ వైద్యం అయినా, రోగుల కష్టాలు వర్ణనాతీతం. కొన్ని చోట్ల రోగులు లేక వారి బంధువులు సిబ్బంది చిత్కారాలకు గురికావలసి వస్తోంది.డాక్టర్లు అందరూ రోగుల పట్ల చాలా మర్యాదగా వ్యవహరిస్తారు. ఎంతో ఓపికతో వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతారు. అయితే, సిబ్బందిలో కొందరు మాత్రం రోగుల పట్ల చాలా దురుసుగా ప్రవర్తిస్తుంటారు. కొందరు ఎక్కువ సమ యం సెల్ ఫోన్లో మాట్లాడుతుంటారు. రోగులను పట్టించుకోరు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు తగిన సమాచారం ఎవ్వరూ సరిగా ఇవ్వరు. దాంతో వాళ్లు అనేక ఇబ్బందులు పడుతుంటారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారు సాయంత్రం వారి ఊరు వెళ్లి, మళ్లీ రెండవ రోజు రావాలి. కొన్ని టెస్టు ఆ రోజు లేక మరుసటి రోజు చేస్తారు. రిపోర్టులు కూడా మరుసటి రోజు ఇస్తారు. సీటీస్కాన్, అల్ట్రా స్కాన్, ఎమ్మారై స్కాన్, వినికిడి టెస్ట్... వంటి వాటికి నెల రోజులకు పైగా ఎదురు చూడవలసి ఉంటుంది. అలాగే, భోజనశాల, క్యాంటిన్ నిర్వహణ కూడా చాలా అధ్వాన్నంగా ఉంది. భోజనశాలలో టేబుల్పై మంచి నీళ్ల జగ్గులు, గ్లాసులు ఉండవు. వాటర్ బాటిల్ కొనుక్కోమని ఉచిత సలహాలు ఇస్తుంటారు. ఈ విషయమై రోగులు ఆందోళన చేసిన సందర్భాలు కూడా ఉన్నాం ఐ. మెడికల్ షాపుల నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉంది. ఎయిమ్స్లో అతి తక్కువ ఖర్చుతో మంచి వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ, నిర్వహణ పరంగా రోగులు, వారి బంధువులు అనేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా దిగువ స్థాయి సిబ్బంది చాలా దారుణంగా ప్రవర్తిస్తుంటారు. రోగుల పట్ల చాలా అమానుషంగా ప్రవర్తిస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులు సిబ్బందిని విసిగించే మాట వాస్తవమే. అయితే, వారికి ఓపికగా సమాధానం చెప్పవలసిన బాధ్యత సిబ్బందిపై ఉంటుంది.

**చేయవలసిన మార్పులు:**అన్ని విభాగాలలో డాక్టర్ల దగ్గర నుంచి సెక్యూరిటీ సిబ్బంది వరకు తగినంత మందిని నియమించాలి. సాంకేతికతను వినియోగించుకుని నిర్వహణలో సమూలంగా మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. రోగులు అయిదు, ఆరు సార్లు క్యూలో నిలబడవలసిన అవసరంలేకుండా మార్పులు చేయాలి. రోగులు అన్నిచోట్ల గంటల తరబడి క్యూలో నిలబడి చాలా ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల పరిస్థితి వర్ణనాతీతం. ప్రతి విభాగంలో, క్యూలో రోగులు నిలబడిన ప్రతిచోట ఒక సెక్యూరిటీ గార్డును తప్పనిసరిగా నియమించాలి. వారు క్యూని నియంత్రించాలి.

ఎయిమ్స్ వంటి సంస్థ ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించవలసిన అవసరం ఉంది. రోగి ఏ విషయం అడిగినా, వారికి అర్థమయ్యే రీతిలో ఓపికగా సమాధానం చెప్పే విధంగా ప్రత్యేక సమాచార కౌంటర్ ఏర్పాటు చేయాలి. అలాగే, రోగులు, వారి బంధువుల పట్ల మర్యాదగా ప్రవర్తించే విధంగా సిబ్బందికి తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాలి. రోగులు, వారి బంధువులు వందల మంది తమ ఇళ్ల వద్ద నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని ఎయిమ్స్ ఆవరణలో ఎక్కడబడితే అక్కడ కూర్చొని భోజనం చేస్తుంటారు. వారిని త్వరగా భోజనం చేసి వెళ్లిపొమ్మని సెక్యూరిటీ సిబ్బంది గదమాయిస్తుంటారు. ఇక్కడ సెక్యూరిటీ సిబ్బందిని కూడా తప్పు పట్టలేము. వారు అలా ఎక్కడబడితే అక్కడ భోజనం చేయడం వల్ల ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రం అవుతాయి. అందువల్ల వారు భోజనాలు చేయడానికి ఒక ప్రత్యేక భోజనశాలను ఏర్పాటు చేయాలి. కోట్ల రూపాయల వ్యయం చేసి, పలు భవనాలు నిర్మించారు. అవుట్ పేషెంట్లు భోజనం చేసే సౌకర్యం కల్పించకపోవడం పెద్ద లోపమే. ఎయిమ్స్ యాజమాన్యం తలుచుకుంటే ఈ సమస్యలను పరిష్కరించడం భారమైన విషయం ఏమీ కాదు. ఎయిమ్స్కు వచ్చే రోగుల సమస్యలు, వారు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేసి, తగిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఒక కమిటీని నియమించవలసిన అవసరం ఉంది. ఆ కమిటీ నివేదిక ప్రకారం తగిన చర్యలు తీసుకుంటే ఈ సమస్యలన్నీ సునాయాసంగా పరిష్కారం అవుతాయి. ఎయిమ్స్ యాజమాన్యం ఆధునిక వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు నిర్వహణా లోపాలను సరిదిద్దుతుందని ఆశిద్దాం.

# హైదరాబాద్‌లో మరో అడుగు -సారత్ సిటీ మాల్‌లో ద బెయర్ హౌస్ రెండవ షోరూమ్

ఆధునిక పురుషుల దుస్తుల బ్రాండ్ ద బెయర్ హౌస్ హైదరాబాద్‌లో తన రెండవ ప్రత్యేక ఔట్‌లెట్‌ను సారత్ సిటీ కాపిటల్ మాల్ లో ప్రారంభించింది. 3,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ షోరూమ్, బ్రాండ్ యొక్క వృద్ధిలో కీలకమైన మైలురాయిగా నిలిచింది. ఇప్పటికే బంజారా హిల్స్, బ్రాడ్‌వే హైదరాబాద్‌లలో ఉనికిని కలిగి ఉన్న ద బెయర్ హౌస్, ఈ ప్రారంభంతో హైదరాబాద్‌ను కీలక కేంద్రంగా నిలిపింది2017లో హర్ష్ మరియు తన్వీ సోమయ్యలచే స్థాపించబడిన ఈ బ్రాండ్, మినిమలిజం, సూటిగా ఉండే డిజైన్ మరియు నాణ్యతపై ప్రత్యేక దృష్టితో, శర్టు, టీ-షర్టు, డెనిమ్స్, బాక్సర్లు, యాక్సెసరీల వంటి ఆధునిక వస్త్రాలను అందిస్తోంది. షార్క్ టాంక్ ఇండియా సీజన్ 4లో పాల్గొనడం ద్వారా బ్రాండ్‌కు మరింత గుర్తింపు లభించింది.

సారత్ సిటీ మాల్‌లోని ఈ కొత్త స్టోర్, అలంకరణ, అర్చిటెక్చర్, మరియు కథనం మేళవించిన ప్రత్యేక రూపాన్ని కలిగి ఉంది. ఎలుగుబంటి గుహను పోలిన ఆకృతి, బేర్ ఫేస్డ్ మేనికిన్, పా ప్రింట్లతో కూడిన సరదాగా డిజైన్ ఎలిమెంట్స్ వినియోగదారులకు కొత్త అనుభూతిని అందిస్తాయి. అంతర్గతంగా భూమి రంగుల మరియు స్వేచ్ఛాభావాన్ని సూచించే టెక్స్చర్స్‌తో కూడిన లోబడి లౌంజ్ కూడా ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రారంభాన్ని గురించి కో-ఫౌండర్లు మాట్లాడుతూ, "హైదరాబాద్ నుంచి మాకు ఎప్పుడూ గొప్ప స్పందన లభించింది. ఈ కొత్త స్టోర్ ద్వారా మా డిజైన్, సౌలభ్యం, కథనం అన్నింటినీ ఒకే చోట ప్రజలకు అందించగలుగుతాం," అని హర్ష్ మరియు తన్వీ అన్నారు. ఈ ప్రారంభం ద్వారా ద బెయర్ హౌస్ తమ రిటైల్ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్తోంది. ఈ కొత్త ఔట్‌లెట్ ద్వారా, ద బెయర్ హౌస్ తమ వినియోగదారులకు కేవలం దుస్తులను మాత్రమే కాకుండా, ఒక పూర్తి జీవనశైలి అనుభూతిని అందించేందుకు కృషి చేస్తోంది. ఆధునిక భారతీయ పురుషుడికి అనుగుణంగా, స్టైల్, గుణనిలువ, సౌకర్యం, మరియు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా ప్రతి ఉత్పత్తి డిజైన్ చేయబడింది. ఈ షోరూమ్ ద్వారా వారు కస్టమర్లతో వ్యక్తిగత అనుసంధానాన్ని మరింత బలపరిచి, ఫ్యాషన్‌కు ఒక కొత్త ప్రయోజనాత్మక అర్థాన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.




## ఎస్కే మినరల్స్ ఐపీవో వివరాలు మరియు లక్ష్యాలు

SK Minerals & Additives

ఎస్కే మినరల్స్ అండ్ అడిటివ్స్ లిమిటెడ్ కంపెనీ అక్టోబర్ 10, 2025 నుండి ఐపీవో ప్రారంభించనుంది, ఇది అక్టోబర్ 14న ముగుస్తుంది. షేర్ ధర ₹120 నుండి ₹127గా నిర్ణయించబడింది. మొత్తం 32,40,000 ఈక్విటీ షేర్లు విడుదల చేయబడతాయి. కంపెనీ ₹41.15 కోట్ల నిధులు సమీకరించాలనే లక్ష్యంతో ఉంది, ఇందులో ₹31 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌కు, ₹5.05 కోట్లు యంత్రాలు కొనుగోలుకు, మిగతా మొత్తం ఇతర ఖర్చులకు వినియోగించనుంది. కంపెనీ స్పెషాలిటీ కెమికల్స్ రంగంలో, ముఖ్యంగా ఫుడ్, ఫీడ్ అడిటివ్స్ ఉత్పత్తి, విక్రయంలో నిమగ్నమై ఉంది. పంజాబ్‌లోని ఖన్నాలో డీఎస్ఐఆర్ గుర్తింపు పొందిన తయారీ యూనిట్ కలిగి ఉంది. ఆర్థిక సంవత్సరం 25లో ₹211.67 కోట్ల ఆదాయం, ₹10.94 కోట్ల లాభం సాధించగా, 2025 ఆగస్టు వరకు మొదటి ఐదు నెలల్లో ₹85.27 కోట్ల ఆదాయంతో ₹5.02 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. కంపెనీ భారతదేశ వ్యాప్తంగా విస్తరించిన బి2బి క్లయింట్లతో పని చేస్తూ, కొత్త ఉత్పత్తుల అభివృద్ధిపై దృష్టిసారిస్తుంది.

## లెక్సస్ ఇండియాలో ఆర్‌ఎక్స్ ఎస్‌యూవీ విక్రయాల్లో పెరుగుదల




లెక్సస్ ఇండియా తమ ఆర్‌ఎక్స్ మోడల్‌కు సంబంధించి విక్రయాల పెరుగుదల నివేదికను విడుదల చేసింది. 2025 జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో ఆర్‌ఎక్స్ విక్రయాలు గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే 18% పెరిగాయి. ప్రత్యేకంగా సెప్టెంబర్ నెలలో మాత్రం 38% వృద్ధి కనిపించింది. లెక్సస్ ఎస్‌యూవీ లైనప్‌లో ఆర్‌ఎక్స్ కీలక భూమిక పోషిస్తూ, బ్రాండ్ అభివృద్ధికి దోహదపడుతోంది. సెప్టెంబర్ 2025లో ఎన్‌ఎక్స్, ఆర్‌ఎక్స్, ఎల్‌ఎక్స్ మోడల్స్ కలిపి 58% పెరుగుదల నమోదు చేశాయి, మొత్తం విక్రయాలలో 54% వాటా ఎస్‌యూవీలకు ఉంది. ఆర్‌ఎక్స్ 350హెచ్ మరియు ఆర్‌ఎక్స్ 500హెచ్ ఎఫ్-స్పోర్ట్ అనే రెండు వేరియంట్లలో అందుబాటులో ఉన్న ఆర్‌ఎక్స్, హైబ్రిడ్ టెక్నాలజీ, శక్తివంతమైన ఇంజిన్ మరియు సాంకేతికతతో కూడిన డ్రైవింగ్ అనుభూతిని అందిస్తోంది. అలాగే, లెక్సస్ ఇండియా తాజాగా ప్రారంభించిన "స్మార్ట్ ఓనర్‌షిప్ ప్లాన్"తో ఇఎస్, ఎన్‌ఎక్స్, ఆర్‌ఎక్స్ మోడల్స్ పై భద్రతా కొనుగోలు (హామీ ఇచ్చిన బైబ్యాక్) అవకాశాలను అందిస్తోంది, దీని ద్వారా ఖర్చుల భారం లేకుండా లగ్జరీ కార్ అనుభూతిని పొందవచ్చు.

## భారత ఆర్థిక రంగంలో ఏఐ ఆధారిత పరిష్కారాల విస్తరణ




బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ నివేదిక ప్రకారం, భారత ఫిన్టెక్ రంగం గత రెండేళ్లలో 35% వృద్ధి సాధించి, 2030 నాటికి $190 బిలియన్ల మార్కెట్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఉంది. ఏఐ ఆధారిత ఆర్థిక సేవలు నెలకు ₹150-₹250 మధ్య ఖర్చుతో అందుబాటులో ఉండగలవు మరియు ఈ సేవల ధరలు 3-4 సంవత్సరాల్లో ₹50 వరకు పడిపోవచ్చని సూచన ఉంది. భారతదేశం ప్రపంచంలో అగ్రగామి ఏఐ వినియోగదారుల మార్కెట్, వినూత్నత మైదానం మరియు టెక్నాలజీ ఎగుమతిదారుగా ఉన్నప్పటికీ, డేటా కేంద్రాలు, గణన సామర్థ్యం, నైపుణ్యాలు మరియు మూలధనం వంటి ప్రధాన అంశాలలో మెరుగుదల అవసరమని నివేదిక పేర్కొంది. దేశం స్థానిక జిపియు రూపకల్పన, నైతిక డేటా సేకరణ, ప్రత్యేక ఏఐ మోడళ్లు, ₹10 లక్షల కోట్ల పెట్టుబడులు, ప్రతిభావంతుల అభివృద్ధి తదితర రంగాల్లో దృష్టిపెట్టాల్సి ఉంది. ఏఐ సరైన నియమాలు, పారదర్శకతతో అమలు చేయబడితే ఆర్థిక వ్యవస్థలో సమానత్వం, విశ్వాసం పెరుగుతుందని నివేదిక హైలైట్ చేసింది. సిఎక్స్‌ఓఎస్ లో 90% మంది ఏఐ ను ప్రాధాన్యతగా తీసుకుంటుండగా, పయిలట్లు దాటుకుని ఏఐ యొక్క పూర్తి ప్రయోజనాలు సాధించాలనే అవసరం ఉందని ప్రత్యేకంగా తెలిపింది.

## 2026లో భారత జీతాలు తొమ్మిది శాతం పెరుగుతాయి




అయాన్ సంస్థ నివేదిక ప్రకారం, 2026లో భారతదేశంలో జీతాలు సగటున 9% పెరుగుతాయని అంచనా. రియల్ ఎస్టేట్, ఎన్.బి.ఎఫ్.సిల రంగాలు అత్యధిక జీత పెరుగుదల పొందుతాయి. ఆటోమోటివ్, ఇంజినీరింగ్, రిటైల్, లైఫ్ సైన్సెస్ రంగాలూ మంచి జీత వృద్ధి సాధించనున్నాయి. ఉద్యోగి తరలింపుల రేటు తగ్గుముఖం పడుతూ ఉండటం వల్ల ప్రతిభ నిల్వ పెరుగుతోంది. ఈ స్థిరమైన టాలెంట్ పరిసరాలు సంస్థలకు లక్ష్యపూర్వక స్కిల్స్ అభివృద్ధి చేసే అవకాశాన్ని కలిగిస్తున్నాయి. కొత్త పన్ను సంస్కరణలు వాణిజ్య వాతావరణాన్ని మెరుగుపరుస్తూ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నాయని, అందుకే జీత విధానాలను సరైన దిశగా రూపొందించడం సంస్థలకు టాలెంట్ ఆకర్షణలో సహాయపడతుందని నివేదిక పేర్కొంది.

## రాయల్ స్టాగ్ ఏఐ తో పెద్దగా సంబరాలు జరుపుకోండి




రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ చసెలబ్రేట్ లార్జ్ ఫెస్టివ్ క్యాంపెయిన్ ను ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ ద్వారా ఏఐ ఆధారిత వ్యక్తిగత శుభాకాంక్షలు, 3డి ఆగ్మెంటెడ్ రియాలిటీ ఫెస్టివ్ మ్యాప్ మరియు భారత టి20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ సూచించిన కానుకలు, ఆహారం, ఫ్యాషన్, సంగీత సూచనలతో పండుగలను మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం యువత యొక్క ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తూ, సాంకేతికతతో సంస్కృతిని మిళితం చేస్తూ పండుగలను పెద్దగా జరుపుకోవాలని ప్రేరేపిస్తుంది. గానాతో భాగస్వామ్యం ద్వారా వినూత్న, స్మృతిచారిక అనుభవాలు అందిస్తున్నాయి.

## ఫోన్‌పే స్మార్ట్‌పాడ్: కార్డు చెల్లింపులకు కొత్త పరిష్కారం




ఫోన్‌పే గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో కొత్త తరం స్మార్ట్‌స్పీకర్ "స్మార్ట్‌పాడ్"ను ఆవిష్కరించింది. ఈ హైబ్రిడ్ డివైస్ ఆడియో అలెర్ట్స్‌తో పాటు కార్డు చెల్లింపులు స్వీకరించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రత్యేకంగా చిన్న వ్యాపారులకు ఇది తక్కువ ఖర్చుతో అన్ని రకాల డిజిటల్ చెల్లింపులను స్వీకరించేందుకు అనుకూలంగా ఉంటుంది. మాస్టర్‌కార్డ్, వీసా, రూపే, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి నెట్‌వర్క్‌లను మద్దతు ఇస్తూ, ఎన్ఎఫ్‌సి టాప్ మరియు చిప్ ట్రాన్సాక్షన్లకు ఇది అనువుగా రూపొందించబడింది. వినియోగదారులకు మరియు వ్యాపారులకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు డ్యూయల్ డిస్‌ప్లేలు, కీప్యాడ్ మరియు ఈ-స్లిప్ సదుపాయాలతో ఈ డివైస్‌ను రూపొందించారు. ఫోన్‌పే అన్ని రకాల వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని విభిన్న డివైస్‌లను అందించనుంది.

## ఏఐ ద్వారా సమాజ మార్పు: భవిష్యత్తు ఆర్థికతకు మార్గదర్శకత్వం




గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో నితి ఆయోగ్ సీఈఓ శ్రీ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఏఐ అనేది సమాజాన్ని విపరీతంగా ప్రభావితం చేస్తున్న అసలైన డిస్రప్టర్ అని అన్నారు. ఇది పనులను మెరుగుపరచడం, ప్రక్రియలను మార్చడం మరియు కొన్నింటిని పూర్తిగా తొలగించడం ద్వారా మార్పు తెస్తుందన్నారు. భారత్‌కు ఉన్న ప్రతిభ, విస్తారమైన డిజిటల్ వ్యవస్థ, మరియు అధిక స్థాయి ప్రజా భాగస్వామ్యం ప్రపంచంలో ఫిన్‌టెక్ రంగంలో నాయకత్వం ఇవ్వగలదని చెప్పారు. మహిళల భాగస్వామ్యం, క్రెడిట్ గ్యాప్‌లను తగ్గించడం, డిజిటల్ ఆధారిత పరిష్కారాలను అందించడం ద్వారా వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చన్నారు. భవిష్యత్తులో ఏఐ ఆధారిత వ్యక్తిగత ఫైనాన్షియల్ సేవలు ముఖ్యమవుతాయని, సరైన ఆవిష్కరణలతో పాటు అనుకూలమైన నియంత్రణ కూడా అవసరమని అన్నారు. నియంత్రణ అనేది "సంస్థ ఆధారిత ఫ్రేమ్‌వర్క్" నుండి కార్యాచరణ ఆధారిత ఫ్రేమ్‌వర్క్‌గా పరిణామం చెందాలని ఆయన అన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మ-ుగిశాయి. ఫార్మా, ఆయిల్ %డ% గ్యాస్, రియాల్టీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ ఐటీ షేర్లు రాణించాయి. సెన్సెక్స్ 390 పాయింట్లకు పైగా పెరగ్గా.. నిఫ్టీ 120 పాయింట్లకు పైగా పెరిగింది. ఉదయం 81,900.00 (క్రితం ముగింపు 81,773.66) వద్ద ప్రారంభమైన సూచీ ఒక దశలో 81,667.68 కనిష్ఠానికి పడిపోయింది.

ఆ తర్వాత పుంజుకొని 398.45 పాయింట్లు లాభపడి చివరకు 82,172.10 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 122.80 పాయింట్లు పెరిగి 25,168.95 వద్ద స్థిరపడింది. రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 88.79 వద్ద ఉంది. నిఫ్టీ సూచీలో టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లాభాల్లో ముగియగా.. యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, టాటా కన్స్యూమర్, మారుతి సుజుకి నష్టపోయాయి.


# మారుతి సుజుకి 5000వ అరేనా సర్వీస్ సెంటర్ ప్రారంభం



Maruti Suzuki officials, Mr. Ram Suresh Akella, Executive Officer, Service and Mr. Takahiro Shiraishi, Executive Vice President, Service at the inauguration of the 5,000th ARENA Service touchpoint at Coimbatore, Tamil Nadu

మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తన 5000వ అరేనా సర్వీస్ టచ్‌పాయింట్ను కోయంబత్తూరులో ప్రారంభించింది. ఈ విశేషమైన ఘట్టంతో, కంపెనీ భారతదేశంలోని వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన మరియు విశ్వసనీయ సేవను అందించేందుకు తమ నిబద్ధతను ప్రతిపాదించింది. ఈ కొత్త టచ్‌పాయింట్ చేరికతో, మారుతి సుజుకి సర్వీస్ నెట్‌వర్క్ ఇప్పుడు 5,640 సర్వీస్ టచ్‌పాయింట్‌లకు పెరిగింది, ఇది భారతదేశం అంతటా 2,818 నగరాలను కవర్ చేస్తుంది. ఈ వర్క్‌షాప్‌లలో అరీనా మరియు నెక్సా వర్క్‌షాప్‌లు, మారుతి సుజుకి సేల్స్ అండ్ సర్వీస్ పాయింట్లు (ఎం.ఎస్.ఎస్.ఎస్.పి.), గ్రామీణ వర్క్‌షాప్‌లు, సర్వీస్-ఆన్-వీల్స్ మరియు మారుతి సుజుకి అధీకృత సర్వీస్ స్టేషన్‌లు వంటి విభిన్న ఫార్మాట్‌ల మిశ్రమం ఉన్నాయి. కొత్తగా ప్రారంభించిన ఈ సెంటర్‌తో దేశవ్యాప్తంగా 5,640కి పైగా సర్వీస్ టచ్‌పాయింట్లు ఉన్నాయి, ఇవి 2,800కు పైగా నగరాలు మరియు గ్రామాలను కవర్ చేస్తాయి. ప్రస్తుతం తమిళనాడులో మాత్రమే 400కి పైగా అధికారిక సర్వీస్ టచ్‌పాయింట్లు ఉన్నాయి. మార్చి 2025లో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో, కంపెనీ 2.7 కోట్లకు పైగా వాహనాలను సేవ్ చేసింది ు ఒకే ఆర్థిక సంవత్సరంలోనే ఇదే అత్యధికం. కొత్తగా ప్రారంభించిన కోయంబత్తూరు సెంటర్‌లో 8 సర్వీస్ బేస్ (4 మెయింటెనెన్స్, 4 బాడీ రిపేర్), అధునాతన పరికరాలు ఉండటం ద్వారా వినియోగదారులకు పూర్తి స్థాయి నమ్మకమైన సేవను అందించనుంది. తరవాత లక్ష్యం - 2025-26లో మరో 500 సర్వీస్ సెంటర్లు ప్రారంభించడమే.

# యుపిఐ వినియోగదారులు 500 మిలియన్లు దాటి ప్రపంచ రికార్డు




యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) భారతదేశాన్ని డిజిటల్ చెల్లింపుల ప్రపంచ నాయకుడిగా నిలబెట్టింది. దేశవ్యాప్తంగా 19,000 పిన్‌కోడ్లలో యుపిఐ సేవలు విస్తరించగా, ఇది ఇప్పటివరకు 500 మిలియన్ల వినియోగదారులు, 65 మిలియన్ల వ్యాపారాలను ఆకర్షించింది. ఇది దేశంలోనే కాకుండా ప్రపంచంలోని 50% రియల్ టైమ్ చెల్లింపులపై ప్రభావం చూపుతూ, ప్రజల రోజువారీ జీవితంలో భాగమైపోయింది. మహిళలు, చిన్న వ్యాపారాలు, గ్రామీణ ప్రాంతాలు ఇలా అన్ని వర్గాల ప్రజలకూ ఆర్థిక భాగస్వామ్యాన్ని కల్పిస్తోంది.

పెరుగుతున్న యుపిఐ వినియోగం వ్యక్తిగత రుణాలు, వినియోగదారుల రుణాల వృద్ధికి దోహదపడుతోంది. అధిక యుపిఐ వృద్ధి కలిగిన జిల్లాల్లో రుణాలు 10 రెట్లు పెరగగా, 85 శాతం గృహిణులు నగదు వినియోగాన్ని తగ్గించారని నివేదిక వెల్లడించింది.

యుపిఐ ఆటోపే లావాదేవీలు మూడు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఆధారంగా పని చేసే యుపిఐ టెక్నాలజీ పునాది మీద ఆధారపడి, ఇది ప్రజల దైనందిన అవసరాలకు సమాధానంగా మారింది. ఇకపై యుపిఐ ద్వారా క్రెడిట్ సదు-పాయాలు, రుణ చెల్లింపులు, బీమా, చందాలు మొదలైనవన్నీ మరింత విస్తరించనున్నాయి.

యుపిఐ ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా భారతదేశం అడుగులు వేస్తోంది. ఇతర దేశాలు ఈ డిజిటల్ పబ్లిక్ మోడల్‌ను అనుసరించాలనే ప్రయత్నంలో ఉన్నాయి.

తక్కువ ఖర్చుతో, విస్తృతంగా, సురక్షితంగా పనిచేసే యుపిఐ వేదిక, చిన్న వ్యాపారాలకు మార్గదర్శకంగా మారింది. టాప్ టెక్నాలజీ, వినూత్న సేవలతో ుట్యాప్ అండ్ పే, ఎమ్ఐ క్యూఆర్, యుపిఐ ఆటోపే వంటి పరిష్కారాలు డిజిటల్ ఆర్థిక పరివర్తనకు బలమవుతున్నాయి. విక్సిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునే దిశగా, యుపిఐ కీలక స్థంభంగా మారనుంది.

# ప్రాథమిక ఆరోగ్య సేవల్లో దృష్టి సంరక్షణ విస్తరణ



ఒన్‌సైట్ ఎసిలోర్‌లక్సోటికా ఫౌండేషన్ మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ ఓ) కలిసి నితి ఆయోగ్ నిర్ణయించిన ఆస్పిరేషనల్ బ్లాక్స్ లో దృష్టి సంరక్షణ సేవలను విస్తరించేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా డబ్ల్యూహెచ్ ఓ రూపొందించిన స్పెక్స్ 2030 లక్ష్యాన్ని సాధించేందుకు 2030 నాటికి 40% ప్రభావవంతమైన రెఫ్రాక్టివ్ ఎరర్ కవరేజిని పెంచే ప్రయత్నం జరుగుతుంది.

కర్ణాటకలో విజయవంతంగా అమలవుతోన్న ఆశా కిరణ ప్రోగ్రామ్‌ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఇంటింటికి వెళ్లి దృష్టి పరీక్షలు నిర్వహించడం, ఆశా వర్కర్లకు శిక్షణ ఇవ్వడం, తక్కువ ధరలకు నాణ్యమైన కన్నద్దాలు అందించటం వంటి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 393 దృష్టి కేంద్రాలు ఏర్పాటు చేసి 40,000 ఆశా వర్కర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

ప్రత్యేకించి పల్లె ప్రాంతాల ప్రజలకు సులభంగా మరియు మన్నికైన దృష్టి సంరక్షణ సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలోనే ఈ సేవలను చేర్చడం ద్వారా దీర్ఘకాలిక సామర్థ్యం పెరిగేలా చేయడం లక్ష్యంగా ఉంది. ఈ నమూనాను ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేయడానికి మార్గదర్శకంగా ఉపయోగించేందుకు డబ్ల్యూహెచ్ ఓ మరియు ఎన్.పి.సి.బి.వి.ఐ. గుర్తింపు ఇచ్చాయి.

ఆస్పిరేషనల్ బ్లాక్స్‌లో ఉన్న ప్రజలు విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలలో భాగస్వామ్యం కావడాన్ని దృష్టి లోపం నిరోధిస్తోంది. ఈ నేపథ్యంలో, ప్రాథమిక ఆరోగ్య సేవలలో దృష్టి సంరక్షణను సమగ్రంగా కలిపి, ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, అసమానతలను తగ్గించి, అందరికీ ఆరోగ్య సేవలు అందేలా చేయడమే ఈ భాగస్వామ్య లక్ష్యం.

# కొటక్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్ ప్రారంభం

kotak Mutual Fund

కొటక్ మహీంద్రా ఆస్తి నిర్వహణ సంస్థ తాజాగా కొటక్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ ను ప్రారంభించింది. ఇది ఓపెన్ ఎండెడ్ పథకంగా ఉండి, కొటక్ గోల్డ్ ఈటిఎఫ్ మరియు కొటక్ సిల్వర్ ఈటిఎఫ్ లలో పెట్టుబడి పెడుతుంది. దీని ద్వారా బంగారం, వెండి రెండింటిలోనూ ఒకే పెట్టుబడితో లాభదాయకమైన, విశాలికరించిన ప్రయోజనాన్ని పొందవచ్చు. నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) అక్టోబర్ 6, 2025 నుంచి ప్రారంభమై అక్టోబర్ 20, 2025తో ముగుస్తుంది.

బంగారం, వెండి వంటి విలువైన లోహాలు చరిత్రలోనే ద్రవ్యోల్బణం మరియు కరెన్సీ విలువ తగ్గుదల నుండి రక్షణ కలిగించే వస్తువులుగా గుర్తించబడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారం నిల్వలు పెంచుతుండగా, వెండిపై పరిశ్రమ మరియు పెట్టుబడిదారుల డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, కొటక్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్, ఖర్చుల పరంగా సమ-ర్థవంతంగా పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది. దీనిలో వినియోగించే అంతర్గత క్వాంటిటేటివ్ మోడల్ బంగారం-వెండిపై ఉన్న ధరల ఆధారంగా వాటి కేటాయింపును నిర్ధారిస్తుంది.

ఈ ఫండ్ పొడవైన కాలానికి మూలధన పెరుగుదల కోసం సురక్షితమైన దారి కావాలనుకునే పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుంది. భద్రతా మరియు స్థిరతను కోరుకునే వారు తమ పెట్టుబడులను ఈ ఫండ్ ద్వారా విశాలీకరించవచ్చు. బంగారం-వెండిని విడిగా కొనుగోలు చేసి తిరిగి సమతుల్యం చేయడంలో ఉండే పన్ను భారాన్ని నివారిస్తూ, ఈ ఫండ్ లోపలే కేటాయింపు జరుపడం వల్ల పన్ను పరంగా కూడా ఇది లాభదాయకంగా ఉంటుంది.

# ఐఎస్బీ, ఎమిరిటస్ కలసి పెట్టుబడి విద్యలో కొత్త అధ్యాయం


ISB Executive Education

భారతదేశంలో ప్రైవేట్ ఈక్విటీ మరియు వెంచర్ క్యాపిటల్ రంగం 2024లో 5% వృద్ధితో 56 బిలియన్ అమెరికన్ డాలర్లు పెట్టుబడులు ఆకర్షించింది. ఈ మారుతున్న పెట్టుబడి వాతావరణంలో, ఐఎస్బీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ మరియు ఎమిరిటస్ కలిసి వెంచర్ క్యాపిటల్ మరియు ప్రైవేట్ ఈక్విటీ ప్రోగ్రామ్ ను ప్రారంభించాయి. ఇది 22 వారాల పాటు సాగే ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌గా ఉండి, పెట్టుబడిదారులకు గణనాత్మక విశ్లేషణలు, వ్యూహాలు, విలువ నిర్ధారణ, పోర్ట్‌ఫోలియో నిర్వహణ వంటి ముఖ్య అంశాల్లో ప్రావీణ్యం కల్పిస్తుంది.

ఈ కోర్సు 5 ఏళ్ల పైగా అనుభవం ఉన్న మధ్యస్థ మరియు సీనియర్ స్థాయి నిపుణుల కోసం రూపొందించబడింది. పెట్టుబడుల పరిశీలన, విలువ లెక్కలు, డీల్ స్ట్రక్చరింగ్, కంపెనీ విలీనం తర్వాత నిర్వహణ, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలను బోధించడం ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ పరిజ్ఞానంతో బలమైన నేతృత్వ నైపుణ్యాలు పెంపొందించుకోగలుగుతారు. విద్యార్థులు ఐఎస్బీ అలుమ్ని స్టేటస్ కూడా పొందగలుగుతారు, ఇది భవిష్యత్తు అవకాశాలకు మద్దతు ఇస్తుంది.

డిసెంబర్ 30, 2025న ప్రారంభమయ్యే ఈ కోర్సు, వారానికి 4-6 గంటల సమయాన్ని అవసరం చేస్తుంది. కోర్సు ఫీజు ₹4,61,000 ం జీఎస్టీగా నిర్ణయించబడింది. భారతదేశ వీసీ మరియు పిఇ రంగాల్లో మారుతున్న విధానాలు, నూతన సాంకేతికతలు, మరియు మార్కెట్ చలనం వంటివి ఈ కోర్సులో చర్చించబడతాయి. పెట్టుబడి రంగంలో మన్నికైన ప్రావీణ్యం కలిగి ఉన్నవారికి ఇది ఉత్తమ అవకాశంగా నిలుస్తుంది.

# ఈ పండుగ కాలంలో భద్రంగా కొనుగోలు చేయండి



పండుగ సమయాల్లో ఆన్‌లైన్ షాపింగ్ ఉత్సాహంగా సాగుతుంటే, మోసగాళ్లకూ ఇదే సమయంలో అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో, అమెజాన్ ఇండియా మరియు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ కలిసి వినియోగదారుల భద్రత కోసం చురుకుగా కార్యక్రమాలు చేపట్టాయి. "స్కామ్ ఫ్రీ సెప్టెంబర్" లో భాగంగా, ప్రజలకు మోసాల గురించి అవగాహన కల్పించే సినిమాలు, శిక్షణా సామగ్రి, మరియు డిజిటల్ అవగాహన ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

వినియోగదారులు కొన్ని చిన్న అలవాట్లను పాటించడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించగలరు. ఉదాహరణకు: వెబ్‌సైట్‌ను ఉపయోగించే ముందు ధృవీకరించండి, పబ్లిక్ వైఫై ఉపయోగించి లావాదేవీలు చేయవద్దు, మల్టీ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఉపయోగించండి, అనుమానాస్పద సందేశాలను వెంటనే నిర్ధారించుకోండి. అమెజాన్‌లో చెల్లింపులు చేయడానికి అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే వినియోగించాలి, మరియు ఎప్పటికీ ఓటీపీలు లేదా వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవద్దు.

మొత్తానికి, వినియోగదారుల బాధ్యతగా మేము మేమే ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలి. భద్రతా అలెర్టు, రివ్యూలు, ట్రాన్సాక్షన్ రికార్డులు క్రమంగా తనిఖీ చేయడం, అనుమానాస్పద క్రియల గురించి నివేదించడం ద్వారా మన డిజిటల్ షాపింగ్ అనుభవం సురక్షితంగా ఉండేందుకు తోడ్పడవచ్చు.

ఇందులో భాగంగా, అమెజాన్ రూపొందించిన ప్రొటెక్ట్ %డ% కనెక్ట్ మైక్రోసైట్‌లో వినియోగదారుల సాధారణ మోసాలపై సమాచారం పొందటమే కాక, ఇంటరాక్టివ్ క్విజ్‌ల ద్వారా తమ అవగాహనను పరీక్షించవచ్చు. ఫిషింగ్ ఇమెయిల్స్ ఎలా గుర్తించాలి, ఎంఎఫ్ఎ ఎందుకు అవసరం, అనుమానాస్పద లింక్‌లు వచ్చినప్పుడు ఎలా స్పందించాలి అనే విషయాలలో స్పష్టమైన మార్గదర్శనం ఈ ప్లాట్‌ఫామ్ అందిస్తుంది. మోసాల నుండి కాపాడుకోవడమే కాదు, ఇతరులకు అవగాహన కల్పించే బాధ్యతను కూడా వహించవచ్చు.

## ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ నుండి నూతన కన్సంప్షన్ ఫండ్ ప్రారంభం

Invesco Mutual Fund

ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ కొత్తగా ప్రారంభించిన ఇన్వెస్కో ఇండియా కన్సంప్షన్ ఫండ్ 2025 అక్టోబర్ 3 నుంచి 17 వరకు ఎన్ఎఫ్ఓలో అందుబాటులో ఉంటుంది. ఇది కన్సంప్షన్ థీమ్ ఆధారిత ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ కాగా, కనీసం 80% ఆస్తులు వినియోగ రంగానికి సంబంధించిన కంపెనీలలో మదుపు చేయనుంది. భారత వినియోగ వ్యవస్థలో దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడే కంపెనీలను ఎంపిక చేయడం లక్ష్యంగా ఉంటుంది. ఈ ఫండ్‌ను మనీష్ పోద్దార్ మరియు అమిత్ గణాత్రా నిర్వహించనున్నారు. దేశీయ ఆదాయాల పెరుగుదల, పట్టణీకరణ, జీఎస్టీ 2.0 వంటి అనేక అనుకూల పరిస్థితుల నేపథ్యంలో ఇది మంచి పెట్టుబడి అవకాశమని నిర్వాహకులు చెబుతున్నారు. సిప్ ద్వారా కూడా తక్కువ మొత్తం పెట్టుబడి ప్రారంభించవచ్చు. తొలిమూడు నెలలలోయూనిట్లు వెనక్కి తీసుకున్నట్లయితే 0.50% ఎగ్జిట్ లోడ్ ఉంటుందని, తరువాత ఎటువంటి ఛార్జీలు ఉండవని తెలిపింది.

## ఆర్బిఎల్ బ్యాంక్ ఎస్ఎంఈల కోసం ఇన్‌సిగ్నియా బ్యాంకింగ్ ప్రారంభం

RBL BANK apno ka bank

ఆర్బిఎల్ బ్యాంక్ అక్టోబర్ 7న ఎస్ఎంఈలు, స్వతంత్ర వృత్తిపరుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఇన్‌సిగ్నియా ప్రిఫర్డ్ బ్యాంకింగ్ బిజినెస్ సేవలను ప్రారంభించింది. ఇందులో వ్యక్తిగతీకృత క్రెడిట్ సేవలు, ఆధునిక సాంకేతికత ఆధారిత కలెక్షన్ మరియు పేమెంట్ పరిష్కారాలు, అంతర్జాతీయ వ్యాపార సదుపాయాలు, ఆకర్షణీయమైన సాలరీ సొల్యూషన్లు లభిస్తాయి. ప్రత్యేక రేట్‌లతో పాటు, బిజినెస్ లోన్లపై తగ్గింపు ఫీజులు, పోస్ మెషిన్లపై ఆఫర్లు, లోకర్ ధరలపై డిస్కౌంట్లు అందించనున్నారు. కస్టమర్లకు ప్రత్యేక సంబంధాల మేనేజర్లు మరియు సేవల బృందం అందుబాటులో ఉంటుంది. ఈ సేవలు వ్యాపారాలకు దీర్ఘకాలిక ఎదుగుదలకు తోడ్పడతాయని బ్యాంక్ పేర్కొంది.

## ఫోన్‌పే-మాస్టర్‌కార్డ్ భాగస్వామ్యంతో టోకనైజ్డ్ చెల్లింపుల యుగానికి శ్రీకారం




గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే మాస్టర్‌కార్డ్‌తో కలిసి డివైస్ టోకనైజేషన్ సేవలను ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు తమ కార్డును ఫోన్‌పే యాప్‌లో ఒకసారి సేవ్ చేసి, నెట్‌వర్క్‌లో ఉన్న అన్ని వ్యాపారుల వద్ద భద్రమైన ఒకే ట్యాప్ చెల్లింపులు చేయగలుగుతారు. మొదటి భాగస్వామిగా ఇక్సిగో ఈ సాంకేతికతను అమలు చేసింది. ఓటీపీ అవసరం లేకుండా బయోమెట్రిక్స్ ద్వారా చెల్లింపులు పూర్తి చేయొచ్చు, దీని వల్ల వేగవంతమైన, సురక్షితమైన కొనుగోలు అనుభవం లభిస్తుంది. ఇది కార్డ్ సేవ్ ఫీచర్‌ను ఒకే ప్లాట్‌ఫామ్‌కు పరిమితం కాకుండా, నెట్‌వర్క్ మొత్తానికి విస్తరించి, వినియోగదారులకు మరియు వ్యాపారులకు ప్రయోజనం కలిగించేలా రూపొందించబడింది. ఈ పరిష్కారం వీసా టోకనైజేషన్ సౌలభ్యాలకు కొనసాగింపుగా ఉండి, భారత్‌లో డిజిటల్ లావాదేవీలను మరింత భద్రతగా, సమర్థవంతంగా మార్చే దిశగా ముందడుగు.

## ఆంధ్రప్రదేశ్‌లో అమెజాన్ ఫెస్టివల్‌కు ప్రబల స్పందన, భారీ దండగలు

amazon.in GREAT INDIAN FESTIVAL

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025కు ఆంధ్రప్రదేశ్‌లో వినియోగదారుల నుంచి విశేష స్పందన లభించింది. విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో ప్రత్యేకంగా ప్రీమియం ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది ు కిచెన్ అప్లయన్సులు 150% సంవత్సరం, ప్రీమియం టీవీలు 70% సంవత్సరం, విలువైన ఆభరణాలు 2 ఎక్స్ సంవత్సరం పెరిగాయి. ఫ్యాషన్, బ్యూటీ, హెల్త్, గ్రాసరీ, ఫర్నిచర్ వంటి విభాగాల్లోనూ గణనీయమైన వృద్ధి కనిపించింది. చిన్న, మధ్యతరహా వ్యాపారులు (ఎస్ఎంబిలు) 1 కోటి రూపాయల కంటే అధిక అమ్మకాలతో కొత్త రికార్డులు నెలకొల్పారు. వినియోగదారులు ఆరోగ్యభద్రతపై ఎక్కువ దృష్టి పెట్టడం, ప్రీమియం బ్రాండ్ల వైపు మొగ్గుచూపడం, మరియు అమెజాన్ పే, యుపిఐ వంటి డిజిటల్ చెల్లింపుల వృద్ధి ఈ పండుగ సీజన్‌లో స్పష్టంగా కనిపించాయి. అమెజాన్ ప్రత్యేక బ్యాంక్ ఆఫర్లు, డిస్కౌంట్లు, మరియు వేగవంతమైన డెలివరీ ద్వారా వినియోగదారులకు మరింత విలువను అందిస్తోంది.

## దీపావళి సందర్భంగా అమెజాన్ డీల్స్ పండుగలా ప్రారంభం

amazon.in Great Indian Festival Diwali Special

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025లో భాగంగా ప్రారంభమైన 'దీపావళి స్పెషల్' డీల్స్ వినియోగదారులకు భారీ తగ్గింపులతో పండుగకల ఆనందాన్ని అందిస్తున్నాయి. మొబైళ్ళు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, గృహోపయోగ వస్తువులు, గ్రాసరీలు, బ్యూటీ ఉత్పత్తులు, ఫర్నిచర్, వాహనాలు మొదలైన విభాగాల్లో 80 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తోంది. ప్రముఖ బ్యాంకుల కార్డులపై తక్షణ తగ్గింపు, క్యాష్‌బ్యాక్, ఎంపిక చేసిన ఉత్పత్తులపై అదనపు రాయితీలు అందుబాటులో ఉన్నాయి. అమెజాన్ పే, ఐసీఐసీఐ కార్డ్‌తో కూడిన ప్రత్యేక ఆఫర్లు, కొత్తగా ప్రవేశపెట్టిన ఉత్పత్తులు, వేగవంతమైన డెలివరీ సేవలతో ఈ పండుగ సీజన్‌ను వినియోగదారులకు మరింత ప్రత్యేకంగా మార్చుతోంది.

## బర్గర్ కింగ్ ఇప్పుడు కరీంనగర్‌లో - ఊపెత్తిన రుచుల పండుగ!




కరీంనగర్‌లో బర్గర్ కింగ్ తొలి రెస్టారెంట్ ప్రారంభమైంది. ఈ క్యూఎస్ఆర్ బ్రాండ్ తన ప్రసిద్ధి పొందిన ఫ్లేమ్ గ్రిల్డ్ విప్పర్, క్రంచీ పన్నీర్, చికెన్ మఖని బర్స్ట్ లాంటి భారతీయ రుచులకు అనుగుణంగా రూపొందించిన వంటకాలతో స్థానికులను అలరిస్తోంది. ప్రారంభ వేడుకలు ఉగ్గ డోలు బీట్స్ తో సాంస్కృతిక శోభను సంతరించుకున్నాయి. రెస్టారెంట్‌లో స్వీయ ఆర్డర్ కియోస్క్, క్యూ ఆర్ కోడ్ టేబుల్ ఆర్డర్ వంటి డిజిటల్ సదుపాయాలతో పాటు బర్గర్ కింగ్ కేఫేలో కాఫీ, మసాలా చాయ్, హాట్ చాకొలెట్ వంటి ప్రత్యేక పానీయాలు అందుబాటులో ఉన్నాయి. 2 వెజ్ బర్గర్లు ₹79కి, 2 చికెన్ బర్గర్లు ₹99కి లభించగా, బీకే యాప్ ద్వారా ప్రత్యేక ఆఫర్లు లభిస్తాయి. కరీంనగర్ యువత, కుటుంబాలకు ఇది ఓ రుచికరమైన గమ్యస్థలంగా మారనుంది.

## టాటా ఇండియా డైనమిక్ ఈక్విటీ ఫండ్ ప్రారంభం



టాటా అసెట్ మేనేజ్‌మెంట్ గిఫ్ట్ సిటీ నుండి డైనమిక్ ఈక్విటీ ఫండ్ ప్రారంభించింది, కనీస పెట్టుబడి రూ. సుమారు 40,000 (డాలర్లు 500) మాత్రమే. ఈ ఫండ్ విదేశీ పెట్టుబడిదారులకు భారత మార్కెట్‌లో భాగస్వామ్యం అవ్వడానికి సులభ మార్గం అందిస్తుంది. ఈ ఫండ్ లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్‌లలో పెట్టుబడి పెట్టి సమతుల్య రాబడులు ఇవ్వడానికి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేస్తుంది. ముఖ్యంగా టెక్నాలజీ, హెల్త్‌కేర్, ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులు పెంచుతుంది. విదేశీ పెట్టుబడిదారులకు భారత దేశ పన్ను నుండి పూర్తిగా మినహాయింపు ఉంది. ఎన్ఆర్ఐలు, ఓసీఐలు కూడా ఈ ఫండ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. పెట్టుబడికి ముందుగా ఆర్థిక సలహాదారుతో సంప్రదించడం అవసరం.

## క్రోక్స్ సంబరాలు రష్మిక మండన్నతో జత




క్రోక్స్ బ్రాండ్ రష్మిక మండన్న, జెన్ జెడ్ క్రియేటర్లతో కలిసి "షేర్ ది జాయ్" క్యాంపెయిన్ ద్వారా అసలు ఉత్సవాల ఆనందాన్ని పంచుతుంది. యార్ బినా చైన్ పాటతో రూపొందించిన ఈ ప్రచారం స్నేహం, ఉత్సవాల గ్లామర్, ప్లేఫుల్ రెట్రో వాయిస్‌ను ప్రతిబింబిస్తుంది. రష్మిక చివరి నిమిషం ఉత్సవ సిద్ధంకు స్నేహితులతో కలిసి పండుగను మరింత స్పార్క్లీ, ఆనందంగా మార్చుకుంటుంది.

## అదితి రావు హైదరీతో రాడో పండుగ ప్రచారం ప్రారంభం




రెనౌన్డ్ స్విస్ గడియార బ్రాండ్ రాడో తన ఐకానిక్ సెంట్రిక్స్ మోడల్ ఆధారంగా రూపొందించిన తాజా పండుగ ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది. ఈ ప్రచారంలో నటి అదితి రావు హైదరీ ప్రధాన పాత్రలో నటించగా, ఆమె వ్యక్తిగత క్షణాలు, ఆత్మవిమర్శ, అనుబంధాలను ఆకర్షణీయంగా చాటిచెప్పింది. శుభ్రమైన టోన్‌లు, హైటెక్ సిరామిక్ డిజైన్‌తో రూపొందిన సెంట్రిక్స్, సౌమ్యత, స్థిరత, కాలం అనుసంధానాన్నిఏనుగుగా నిలుస్తోంది. 'ది టైమ్ ఇజ్ నౌ' అనే గ్లోబల్ భావనను కొనసాగిస్తూ, ఈ ప్రచారం గడియారం ఒక ఆభరణం మాత్రమే కాకుండా జీవితయాత్రలో భాగస్వామిగా మారే విధానాన్ని ఆవిష్కరిస్తుంది.


GREATER VISAKHAPATNAM
MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
"e" Procurement Tender Notice
No. 28/2025-26/SE(W-V)/EE-VIII/DB/GVMC, Dt:08.10.2025
Number of works - 02, Value of works Rs.325.20 Lakhs
Tender Opening Dt.09.10.2025 Closing Date : 24.10.2025.
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 8187899151. For Commissioner

# గాజా ఒప్పందాన్ని స్వాగతించిన మోడీ

**• నెతన్యాహు నాయకత్వంపై ప్రశంసలు • శాశ్వత శాంతికి బాటలు పడతాయని అభిప్రాయం • గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయం**



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన మొదటి దశ శాంతి ఒప్పందంపై ఇజ్రాయెల్, హమాస్ సంతకం చేయడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ప్రతిబింబమని కొనియాడారు. ఈ ఒప్పందంతో హమాస్ చేతిలో బందీగా ఉన్న వారందరూ త్వరలోనే విడుదలవుతారని ఆశిస్తున్నామన్నారు. అలాగే గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయం అందుతుందని, శాశ్వత శాంతికి బాటలు పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మోదీ ఎక్స్లో పోస్ట్ పెట్టారు.

**స్వాగతించిన యూఎస్ చీఫ్**

మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన ప్రతిపాదన ఆధారంగా గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదలకు ఒప్పందం కుదరడాన్ని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ స్వాగతించారు. ఈ ఒప్పందాన్ని మధ్యవర్తిత్వం చేయడంలో అమెరికా, ఖతార్, ఈజిప్ట్, తుర్కియే చేసిన దౌత్య ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ఈ డీల్ నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని కోరారు. బందీలందరినీ గౌరవప్రదంగా విడుదల చేయాలన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ పెట్టారు. "ఇజ్రాయెల్, హమాస్ మధ్య శాశ్వత కాల్పుల విరమణ జరగాలి. పోరాటాలు ఆగిపోవాలి. గాజాలోకి అన్ని రకాల నిత్యావసర సరఫరాలను కొనసాగించాలి. గాజా ప్రజల బాధలు అంతం కావాలి. యూఎన్ ఈ ఒప్పందం పూర్తి అమలుకు మద్దతు ఇస్తుంది. స్థిరమైన, సూత్రప్రాయమైన మానవతా సహాయాన్ని అందజేయడాన్ని పెంచుతుంది. గాజాలో పునరుద్ధరణ, పునర్నిర్మాణ ప్రయత్నాలను ముందుకు తీసుకెళుతుంది."అని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ పేర్కొన్నారు


**ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు ఏమన్నారంటే?**

అదే విధంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ అధ్యక్షురాలు అన్నాలెనా బేర్ బాగ్ కూడా గాజా శాంతి ఒప్పందాన్ని స్వాగతించారు. ఈ ఒప్పందంలో షరతులు పూర్తిగా అమలు చేయాలని ఆమె కోరారు. "ఇజ్రాయెల్ బందీలందర్నీ విడుదల చేయాలన్నారు. గాజాకు మానవతా సహాయం ఎటువంటి అడ్డకుంలు లేకుండా జరగాలి. ఇజ్రాయెల్ బందీలు, పాలస్తీనా పౌరుల బాధలను అంతం చేయడానికి చేసిన ప్రయత్నాలకుగానూ అమెరికా, ఖతార్, ఈజిప్ట్, తుర్కియేను అభినందిస్తున్నాను." అని అన్నాలెనా బేర్ బాగ్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందం వేళ రష్యా కూడా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది.

**బెంజమిన్‌నెతన్యాహు హర్షం**

అలాగే శాంతి ఒప్పందం కుదరడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఇజ్రాయెల్కు గొప్ప రోజు అని తెలిపారు. ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు, బందీలందరినీ ఇళ్లకు చేర్చేందుకు శుక్రవారం ప్రభుత్వాన్ని సమావేశపరుస్తానని వెల్లడించారు. ఇజ్రాయెల్ బందీలను విడిపించేందుకు తీవ్రంగా కృషి చేసిన ఇజ్రాయెల్ సైనిక, భద్రతా దళాలకు, అలాగే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు, గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ లు మొదటి దశ శాంతి ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ ప్రతినిధి మజేద్ అల్ అన్సారీ తెలిపారు. ఈ ఒప్పందంలో ఇజ్రాయెల్ బందీలు, పాలస్తీనా ఖైదీల విడుదల వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు.

# భారత్- యూకే సంబంధాల్లో కొత్త శక్తి'



**• ముంబయిలో భారత ప్రధాని మోడీ, బ్రిటన్ పీఎం కీర్ స్టార్మర్ భేటీ**
**• కీలక అంశాలపై ఇరుదేశాధినేతలు చర్చలు**
**• స్టార్మర్ భేటీ అనంతరం మీడియాతో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : భారత్–యూకే సంబంధాలలో కొత్త శక్తి ఉందని అభిప్రాయపడ్డారు ప్రధాని నరేంద్ర మోదీ. ఇరుదేశాల భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక పురోగతికి కీలకమైన పునాదిగా మారుతోందని అభిప్రాయపడ్డారు. ఇండియా–బ్రిటన్ సంబంధాలకు పునాది ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టబద్ధమైన పాలన వంటి విలువలపై ఉన్న ఉమ్మడి నమ్మకమేనని తెలిపారు. ఇరుదేశాలు సహజ భాగస్వాములని మోదీ కొనియాడారు. ముంబయిలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తో ఉన్నత స్థాయి చర్చల అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్, యూకే మధ్య అతిపెద్ద బిజినెస్ లీడర్స్ శిఖరాగ్ర సమావేశం జరిగింది. వీటన్నింటితో పాటు ఇరుదేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి సూచనలు, అవకాశాలను పంచుకున్నాం. జులైలో నేను యూకే పర్యటన సందర్భంగా చరిత్రాత్మక సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. భారత్–బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో, రెండు దేశాలకు దిగుమతి ఖర్చు తగ్గుతుంది. యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వాణిజ్యం పెరుగుతుంది. ఈ ఒప్పందం భారత్ లోని పరిశ్రమలు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఒప్పందంపై సంతకం చేసిన కొద్ది నెలల్లోనే, ఇప్పటివరకు అతిపెద్ద వ్యాపార ప్రతినిధి బృందం యూకే ప్రధాని స్టార్మర్ తో పాటు భారత్ కు రావడం ఇరుదేశాల భాగస్వామ్యానికి నాందిగా నిలిచింది." అని భారత ప్రధాని, – నరేంద్ర మోదీ అన్నారు.

యూకేకు చెందిన తొమ్మిది విశ్వవిద్యాలయాలు భారత్ లో క్యాంపస్ లను ప్రారంభిస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం తాలుక గురుగ్రామ్ క్యాంపస్ ఇప్పటికే ప్రారంభమైందని, అక్కడ ఇప్పటికే మొదటి సంవత్సరం విద్యార్థులు చేరారని పేర్కొన్నారు. "భారత్–యూకే భాగస్వామ్యం విశ్వసనీయమైనది. ప్రతిభ, సాంకేతికత ఆధారితమైనది. యూకే ప్రధాని స్టార్మర్ నాయకత్వంలో భారత్, యూకే సంబంధాలు గణనీయమైన పురోగతిని సాధించాయి. భారత్, యూకే సహజ భాగస్వాములు. ప్రస్తుత ప్రపంచ అస్థిరత యుగంలో ఇరుదేశాల మధ్య పెరుగుతున్న ఈ భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక పురోగతికి ఒక ముఖ్యమైన పునాది. " అని మోదీ తెలిపారు.

# బీబీ.. నీకు ఛాయిస్ లేదు'

**శాంతి బహుమతి కోసం నెతన్యాహు మెడలు వంచిన ట్రంప్**



గాజా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశంలో బిజీగా ఉండగా.. విదేశాంగ మంత్రి మార్కో రూబియో హఠాత్తుగా వచ్చారు. అధ్యక్షుడికి ఓ నోట్ ఇచ్చి ఏదో రహస్యంగా చెప్పారు. 'నోబెల్ శాంతి బహుమతి కోసం తీవ్రంగా ఆరాటపడుతున్న ట్రంప్‌నకు.. ఆ మాట వినగానే చెవిలో తేనె పోసినట్లయ్యింది. ఆ తర్వాత కాసేపటికే 'దేవుడి ఆశీర్వాదంతో శాంతిని తీసుకొచ్చాను' అంటూ గాజా డీల్‌పై ఆయన పోస్ట్ చేశారు. అయితే, ఈ ఒప్పందం కోసం ట్రంప్ చేసిన ప్రయత్నం అంతా ఇంతా కాదు. ఏకంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మెడలు వంచి.. హమాస్‌ను భయపెట్టి డీల్ కుదిర్చారు.

**దగ్గరుండిాక్షమాపణలు చెప్పించి..**

అమెరికాకు ఇజ్రాయెల్ కీలకమైన మిత్ర దేశమే అయినప్పటికీ.. ఒప్పందం విషయంలో ట్రంప్ చాలా కఠినంగా వ్యవహరించారు. సెప్టెంబరు 29న వైట్‌హౌస్‌లో నెతన్యాహు కు ఆతిథ్యమిచ్చిన అధ్యక్షుడు.. శాంతి పునరుద్ధరణకు సంబంధించి తన 20 పాయింట్ల ప్రణాళికను ముందుంచారు. ఇజ్రాయెల్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని, హమాస్ (%ఝుఝుం%) శాంతి ప్రణాళికకు అంగీకరించకపోతే.. నెతన్యాహు తన లక్ష్యాన్ని పూర్తి చేయొచ్చని బహిరంగంగా చెప్పారు. కానీ, ప్రైవేటుగా మాత్రం ఒప్పందం చేసుకొని తీరాల్సిందేనంటూ నెతన్యాహుకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారట.

**మొదటి దశ శాంతి ఒప్పందంపై సంతకం చేసిన ఇజ్రాయెల్, హమాస్: ట్రంప్**

అరబ్, ముస్లిం దేశాల నేతలతో చర్చలు జరిపి రూపొందించిన ముసాయిదా ప్రణాళికను నెతన్యాహుకు అందించారు. అయితే, పాలస్తీనాను దేశంగా పరిగణించేందుకు బీబీ అంగీకరించలేదు. అప్పటికే ఖతార్‌లో హమాస్ సభ్యులపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఆగ్రహంగా ఉన్న ట్రంప్.. నెతన్యాహుపై మరింత ఒత్తిడి తీసుకొచ్చారు. అరబ్ దేశాల ఐకమత్యాన్ని వివరించి ఇజ్రాయెల్ పట్టు వదిలేలా చేశారు. దగ్గరుండి ఓవల్ ఆఫీసు నుంచే ఖతార్ నేతకు ఇజ్రాయెల్ ప్రధానితో క్షమాపణలు చెప్పించారు. ఇందుకోసం స్క్రిప్ట్ కూడా ఇచ్చారు. ట్రంప్ స్వయంగా డయల్‌పాడ్‌ను పట్టుకోగా.. నెతన్యాహు ఫోన్‌లో మాట్లాడుతున్న ఫొటోను వైట్‌హౌస్ విడుదల చేసింది కూడా..! "బీబీ ఇది నీకు విజయావకాశం. నీకు మరో ఛాయిస్ లేదు. నాతో ఉంటే నువ్వు బాగుంటావ్" అని ఇజ్రాయెల్ ప్రధానిని హెచ్చరించినట్లు ట్రంప్ మీడియాకు తెలిపారు.

అటు హమాస్‌తోనూ ట్రంప్ గట్టిగానే డీల్ చేశారు. అక్టోబరు 5లోపు ఒప్పందం కుదుర్చుకోకపోతే నరకం చూస్తారంటూ వార్నింగ్ ఇచ్చారు. దీంత్ హమాస్ వెనక్కి తగ్గి బందీలను విడుదల చేసేందుకు ముందుకొచ్చింది. ఆ వెంటనే ఒప్పందం కోసం ట్రంప్ ప్రయత్నాలు చేపట్టారు. ఇందులోభాగంగానే గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరిస్తూ తాజాగా ఇరుపక్షాలు సంతకాలు చేశాయి.

**సీక్రెట్ నోట్ తర్వాత ప్రకటన..**

ఈ ఒప్పందంపై ట్రంప్ ప్రకటనకు ముందు జరిగిన పరిణామాలు మీడియా దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్ శ్వేతసౌధంలో కీలక సమావేశంలో ఉండగా.. మార్కో రూబియో అక్కడ కన్పించారు. ఏంటని అధ్యక్షుడు లోపలికి పిలవగా.. చేతితో రాసిన ఓ నోట్‌ను రూబియో ఆయన చేతిలో పెట్టారు. ఆ తర్వాత ట్రంప్ చెవిలో ఏదో రహస్యంగా చెప్పారు. "మనం చేరుకున్నాం. ఈ డీల్‌పై ప్రకటనను ట్రూత్‌లో పోస్ట్ చేసేందుకు మీ అనుమతి కావాలి" అని ఆ నోట్‌లో రాసి ఉంది. రూబియో వెళ్లిపోయిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ.. "మధ్యప్రాచ్యంలో శాంతి ఒప్పందానికి మేం చాలా దగ్గర్లో ఉన్నాం. దానిపై సంతకాలు చేసేందుకు చర్చలు కొలిక్కి వచ్చాయి" అని పేర్కొన్నారు. ఆ తర్వాత రెండు గంటలకు ట్రంప్ దీనిపై పోస్ట్ చేశారు.

**శాంతి బహుమతి వచ్చేనా..?**

ఈ ప్రకటన తర్వాత 'పీస్ ప్రెసిడెంట్' అంటూ వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. ఎన్నో యుద్ధాలు ఆపిన తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ పదే పదే చాటింపు వేసుకుంటున్న ట్రంప్‌నకు ఈ పరిణామం మరింత కలిసొచ్చింది. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతిని శుక్రవారమే (అక్టోబరు 10) ప్రకటించనున్నారు. మరి తాజా శాంతి ఒప్పందంతో ట్రంప్‌నకు నోబెల్ వరించేనా లేదా? అన్నది తెలియాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే..!

# దగ్గు మందుపై పిల్

**• విచారణకు సుప్రీం అంగీకారం • దగ్గు మందు కారణంగా పలువురు మరణం**
**• 'కోల్డ్రిఫ్' సిరప్ కంపెనీ ఓనర్ అరెస్ట్**



న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన కోల్డ్‌రిఫ్ దగ్గు మందు కేసులో కీలక పరిణామం జరిగింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారు చేస్తున్న తమిళనాడుకు చెందిన శ్రేసన్ ఫార్మా యజమానిని రంగనాథన్ను మధ్యప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

కేసు తీవ్రత దృష్ట్యా, శ్రేసన్ ఫార్మా కంపెనీ యజమానిని పట్టుకోవడం కోసం మధ్యప్రదేశ్ పోలీసులు ఒక రివార్డ్ను ప్రకటించారు. నిందితులను పట్టించేందుకు సహాయం చేసిన వారికి రూ.20వేల నగదు అందిస్తామని చెప్పారు. రంగనాథన్‌ను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా ఏర్పాటు చేశారు. చివరికి బుధవారం అర్ధరాత్రి పోలీసులు రంగనాథ్ను అదుపులోకి తీసుకున్నారు. గురువారమే చెన్నై కోర్టులో హాజరుపరిచి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఛింద్వాడా తీసుకెళ్లనున్నట్లు పోలీసులు వెల్లడించారు

మధ్యప్రదేశ్‌లో మరణించిన వారిలో ఒక్క ఛింద్వాడాలోనే 17 మంది ఉన్నట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి రాజేంద్ర శుక్లా బుధవారం వెల్లడించారు. మరో ఐదుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి కల్తీ దగ్గుమందు తాగి రాజస్థాన్‌లోనూ కొందరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో దగ్గు సిరప్ను సూచించిన డాక్టర్ ప్రవీణ్ సోనిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోషియేషన్–%×పీూ% వ్యతిరేకిస్తోంది. ఆయన్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా జోక్యం కోరుతోంది.

**కోల్డ్రిఫ్ ఎగుమతులపై డబ్ల్యూహెచ్ఓ ఆరా**

మరోవైపు దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా స్పందించింది. ఈ ఔషధం ఎగుమతులపై భారత్‌ను ఆరా తీసినట్లు తెలుస్తోంది. చిన్నారుల మరణాలకు కారణమైన కోల్డ్‌రిఫ్ దగ్గుమందును ఇతర దేశాలకు ఎగుమతి చేశారా అని డబ్ల్యూహెచ్ఓ అడిగినట్లు సమాచారం.

సంబంధిత అధికారుల నుంచి వివరణ వచ్చిన తర్వాత ఈ ఔషధంపై గ్లోబల్ మెడికల్ ప్రొడక్ట్స్ అలర్ట్ జారీ చేయాలా? వద్దా? అనే దానిపై అంచనా వేయనుందని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా దగ్గు మందు వివాదం నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందించుకునే సమయం కాదని, జవాబుదారీతనం అవసరం. కేంద్రం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, తమిళనాడు ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కానీ చర్యలు తీసుకోవడం లేదు.

సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సిఫార్సు చేసినప్పటికీ ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదు? డీసీజీఐ స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయలేదు?' అని తమిళనాడు ప్రభుత్వాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రశ్నించినట్లు సమాచారం. చిన్నారుల మరణాల దృష్ట్యా మధ్యప్రదేశ్ ప్రభుత్వం చేసిన సూచనలతో శ్రేసన్ ఫార్మా యూనిట్‌లో తమిళనాడు సర్కారు తనిఖీలు నిర్వహించింది.

అక్కడ తయారవుతున్న కోల్డ్రిఫ్ సిరప్‌లో డైఇథైలిన్ గ్లైకాల్ 48.6 శాతం ఉందని తేలింది. అత్యంత విషపూరితమైన ఈ రసాయనం వల్ల కిడ్నీలు విఫలమవుతాయని అధికారులు పేర్కొన్నారు.

దీంతో ఆ ఔషధాన్ని మార్కెట్ నుంచి ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే మధ్యప్రదేశ్, తమిళనాడు, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలు కోల్డ్రిఫ్ సిరప్ వాడకాన్ని నిషేధిస్తూ ప్రజా హెచ్చరికలు జారీ చేశాయి.

# ప్రతీ ఇంటికీ ప్రభుత్వ ఉద్యోగం

**తేజస్వీ సంచలన హామీ..!**



పట్నా: బీహార్‌లో ఈసారి గెలుపు కోసం సర్వశక్తు లొడ్డుతున్న ఇండియా కూటమి స్థానిక సమస్యలను బట్టి హామీలు కూడా ఇస్తోంది. ఇందులో భాగంగా బీహార్ లో నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని విపక్ష రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్ ఇవాళ ఓటర్లకు ఓ సంచలన హామీ ఇచ్చారు. విపక్ష కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికీ ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఈ హామీ చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో గెలిపిస్తే భారీ ఎత్తున ఉద్యోగాల కల్పన చేస్తామని రాజకీయ పార్టీలు హామీ ఇస్తుంటాయి. కానీ ఇందుకు భిన్నంగా తమను గెలిపిస్తే ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాలే కల్పిస్తామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఇవాళ ప్రకటించారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 20 రోజుల్లోనే అసెంబ్లీలో చట్టం చేస్తామని కూడా వెల్లడించారు. అలాగే 20 నెలల్లో బీహార్లో ఏ ఇల్లూ కూడా ప్రభుత్వ ఉద్యోగం లేకుండా ఉండదన్నారు. దీంతో బీహార్ ఎన్నికల్లో ఈ హామీ నిరుద్యోగ యువతను కచ్చితంగా ఆకట్టుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీహార్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నామో చాలా మంది తెలుసుకోవాలనుకున్నారని తేజస్వీ తెలిపారు. 20 ఏళ్లుగా ఈ విధ్వంస ప్రభుత్వం నిరుద్యోగం అతిపెద్ద సమస్య అని ఎప్పుడూ గ్రహించలేదని నితీష్ సర్కార్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్డీయే భాగస్వాములు జేడీయూ, బీజేపీ ఉద్యోగాలను హామీ ఇవ్వడం లేదని, నిరుద్యోగ భృతిని హామీ ఇస్తున్నాయి అని తేజస్వీ గుర్తుచేశారు. బీహార్ ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. సామాజిక న్యాయంతో పాటు, బీహార్ ప్రజలకు ఆర్థిక న్యాయం కూడా చేస్తామన్నారు. బీహార్ లో ప్రతీ ఇంటికీ ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామన్నది తమ హామీ అని, ఇది కచ్చితంగా అమలు చేసి తీరుతామని తేజస్వీ యాదవ్ ప్రకటించారు.

# సీజేఐపై దాడికి యత్నం..

**లాయర్‌కు సుప్రీంకోర్టులోకి ప్రవేశం రద్దు**



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు లో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# జైషే మహిళా బ్రిగేడ్ ఏర్పాటు

**'సిందూర్' దెబ్బకు మసూద్ అజార్ కొత్త కుట్రలు**



న్యూఢిల్లీ : పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్'తో జైషే మహ్మద్ ఉగ్రముఠా కకావికలమైన సంగతి తెలిసిందే. ఈ ఊహించని దెబ్బ నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తోన్న మసూద్ అజార్ ముఠా కొత్త పన్నాగాలు పన్నుతు న్నట్లు తెలుస్తోంది. తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలిసారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసినట్లు సమాచారం. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'జమాత్ ఉల్ మామినాత్' పేరుతో ఈ స్పెషల్ బ్రిగేడ్‌ను జైషే ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే బహావల్‌పూర్‌లోని జైషే కేంద్రంలో నియామకాలు ప్రారంభించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ కొత్త యూనిట్‌కు మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహించనుందట. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహావల్‌పూర్‌లోని ఈ జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో జైషే కేంద్రం దారుణంగా ధ్వంసమవడమే గాక.. మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. ఈ విషయాన్ని ఇటీవల జైషే కమాండర్ కూడా ధ్రువీకరించాడు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. ఇక, ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలను సభ్యులుగా తీసుకుంటున్నట్లు సమాచారం. వీరితో పాటు బహావల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్ వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలను నియమించుకోనున్నట్లు తెలుస్తోంది.

**బిహార్ ప్రచారంలో ఏఐ టూల్స్‌ను**

# దుర్వినియోగం చేయవద్దు

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐ టూల్స్‌ను దుర్వినియోగం చేసి డీప్ ఫేక్, వక్రీకరించే సమాచారం వ్యాప్తి చేయవద్దని బిహార్లోని రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం సూచించింది. బిహార్ ఎన్నికల యంత్రాంగం రాజకీయ పార్టీలకు ఈ విషయాన్ని గుర్తుచేయాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం ఎన్నికల సంఘం గురువారం ఈ విషాయన్ని వెల్లడించింది. ఏఐతో సృష్టించిన సమాచారాన్ని, కల్పిత అంశాలను రాజకీయ పార్టీలు తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో పోస్ట్ చేసేటపుడు, ప్రకటనలు ఇచ్చేటపుడు జాగ్రత్త వహించాలని సూచించింది. పార్టీ స్టార్ క్యాంపెనర్లు, అభ్యర్థులు ఏఐతో సృష్టించిన, డిజిటల్‌గా మెరుగుపరిచిన, కల్పితమైన అంశాలు ఉంటే స్పష్టంగా తెలపాలని ఈసీ సూచించింది. ఎన్నికల వాతావరణం కలుషితం కాకుండా సామాజిక మాధ్యమ పోస్ట్‌లపై పటిష్ఠ నిఘా ఉంచుతామని స్పష్టం చేసింది. ఎన్నికల నియామావళిని సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈసీ తెలిపింది. ఏదైనా ఉల్పం ఘనలకు పాల్పడితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రత్యర్థి పార్టీల నాయకులు లేదా కార్యకర్తల వ్యక్తిగత జీవితంపై అసత్య ప్రచారాలు చేయకూడదని తెలిపింది. 2025 అక్టోబర్ 6 నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి రాజకీయ ర్యాలీలు, ప్రసంగాలకు మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో, ఇంటర్నెట్లో పంచుకునే అన్ని కంటెంట్లకు కూడా వర్తిస్తుందని కమిషన్ స్పష్టం చేసింది. ఆన్లైన్ కంటెంట్ను పంచుకునేటప్పుడు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనలను పాటించాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను నిలబెట్టుకోవాల్సిన అవసరం అన్ని పార్టీలకు ఉందని ఈ సందర్భంగా నొక్కి చెప్పింది.

**ఈసీ నిబంధనలు కేంద్రానికి కూడా!**

మరోవైపు బిహార్ రాష్ట్రానికి సంబంధించి ప్రకటనలు, విధాన నిర్ణయాలపై ప్రవర్తనా నియమావళి నిబంధనలు కేంద్ర ప్రభుత్వానికీ వర్తిస్తాయని బుధవారం ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నేతలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని తెలిపింది. ఎన్నికలతో సంబంధం ఉన్న ఏ వ్యక్తి కూడా ప్రభుత్వ వాహనాలను, గృహాలను దుర్వినియోగం చేయరాదని పేర్కొంది. ప్రభుత్వ ఖజానాతో ప్రకటనలు ఇవ్వడాన్ని నిషేధించింది. ఎలక్షన్లలో ఏఐ, నకిలీ వీడియోలు, తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఇవ్వకూడదని ఎన్నికల సంఘం డిప్యూటీ డైరెక్టర్ పి. పవన్ స్పష్టం చేశారు.



"మహిళలు తమ ప్రణాళికకు కట్టుబడి ఉన్నారని మరియు వస్తువులు తమను తాము ప్రాతినిధ్యం వహించేలా చూసుకోవాలని పెట్టుబడిదారులకు చాలా చూపించాలి." - ప్రాన్షు భండారి



"నా ప్రాథమిక కోణంలో, నేను సృజనాత్మకుడిని, మరియు అభిరుచి ప్రతిదీ సాధ్యం చేస్తుంది." - రాజశ్రీ పతి



చేయాలనుకుంటున్నారో దాని పట్ల మక్కువ కలిగి ఉంటే, ప్రతిదీ సరిగ్గా జరుగుతుంది." - రిచా కర్

# నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

● బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేపై నిరసన ● బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదు ● కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావు ● బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలు ● ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నేపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదు ● నేడు బీసీ సంఘాలు కుల సంఘాలు మేధావులు అఖిలపక్ష పార్టీలతో సమావేశం ● భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం ● హైకోర్టు తీర్పుపై జాజుల శ్రీనివాస్ గౌడ్ ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్ల జీవో పై రాష్ట్ర హైకోర్టు ఈరోజు స్టే ఇవ్వడానికి బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా నిరసిస్తుందని, ఇది బీసీ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించిన తర్వాత హైకోర్టు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రేపు 10వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలు తమ నిరసనను వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే ఈరోజు రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చేది అవకాశం లేదని ఇదే విషయం నిన్న ఈరోజు హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదేపదే ప్రశ్నించింది అని ఒకవేళ గవర్నర్ గారి ఆమోదం కనుక ఉంటే ఈరోజు రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారాని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేశారని ఆయన మండిపడ్డారు రేపు హైదరాబాదులో అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు మేధావులు అఖిలపక్ష రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు నేడు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలో పార్టీలకు అతీతంగా బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ మీడియా సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, దాసు సురేష్, విక్రమ్ గౌడ్, కనకాల శ్యాం కురుమ, మనీ మంజరి,నరేష్ ప్రజాపతి, నరసింహ నాయక్, జాజుల లింగం, శేఖర్ సగర, గొడుగు మహేష్ యాదవ్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, మాదేశి రాజేందర్, కవుల జగన్నాథ%శీ% పానుగంటి విజయ్, వరికుప్పల మధు, మల్లికార్జున యాదవ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల రిజర్వేషన్లను రెగ్యులర్ కోటాలోనే అమలు చేయాలి

● ప్రపంచ అంధుల సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ రుంగ్టా విజ్ఞప్తి
● దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్
● కంప్యూటర్ల వినియోగం నుంచి అంధులకు మినహాయింపు ఇవ్వాలి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతదేశంలో దివ్యాంగులకు అమలు చేస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్లను ప్రతి కేటగిరీలో సమాంతరంగా కాకుండా మొత్తం మీద నాలుగు శాతం రిజర్వేషన్ దివ్యాంగులకు అమలయ్యే విధంగా చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ప్రపంచ అంధుల సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ రుంగ్టా విజ్ఞప్తి చేశారు. ఈనెల 9వ తేదీ గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రపంచ అంధుల సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ రుంగ్టా మీడియాతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. సంతోష్ కుమార్ రుంగ్టా ప్రసంగిస్తూ రాత సహాయకులతో అంధులు దశాబ్దాల నుండి పోటీపరీక్షలకు హాజరవుతుండగా నేడు సాంకేతిక నైపుణ్యాన్ని, కంప్యూటర్లను వినియోగించి అంధులు తమకు తాముగా స్వయంగా పరీక్షలు వ్రాయాలనడం భావ్యం కాదని పేర్కొంటూ అంధులందరూ కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతికత అందిపుచ్చుకున్నప్పుడే ఈ విధానం సాధ్యపడుతుందని, అప్పటివరకు రాత సహాయకులను ఉపయోగించుకునే వెసులుబాటును కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అంధుల పట్ల చూపే జాలి, దయ, దాతృత్వాల కంటే వాళ్లకు సమాన అవకాశాలు, నైపుణ్యాలను అందించాలని కోరారు.జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ స్మారక మానవ సేవా జాతీయ పురస్కారం అందుకుంటున్న సంతోష్ కుమార్ రుంగ్టా అంధుల జీవితాలలో వెలుగులు నింపేందుకు గత మూడు దశాబ్దాలుగా అవిరళ కృషి జరిపారన్నారు. అంధత్వాన్ని అధిగమించి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ జనరల్ సెక్రటరీగా, ప్రపంచ అంధుల సంఘం అధ్యక్షునిగా వారు చేసిన కృషి ఫలితంగా 2016 లో భారత్ పార్లమెంట్ దివ్యాంగుల చట్టమును ఆమోదించి అమలు చేస్తుందన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య ప్రసంగిస్తూ ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి స్మారక మానవ సేవా జాతీయ పురస్కార కార్యక్రమానికి సేవా తత్పరులు అందరూ హాజరుకావాలని కోరారు. పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఆనంగి పూర్ణచంద్ర రావు ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా అంధులు 5 కోట్ల మంది ఉండగా అందులో 50 లక్షల మంది భారతదేశంలోనే ఉన్నారని తెలిపారు. దృష్టిలోపంతో ఉన్నవాళ్లు ప్రపంచవ్యాప్తంగా 30 కోట్ల మంది ఉంటే, భారతదేశంలో 4 కోట్ల మంది కొనసాగుతున్నారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా షిర్డీ సాయి దీన జన సేవా సమితి అంధుల జీవితాలలో మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్ పర్సన్ ఉప్పలపాటి మధుసూదన రావు, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి ప్రసంగించారు.

# హైకోర్టు స్టే నిరాశకు గురిచేసింది

● స్థానిక సంస్థల ఎన్నికలపై కూనంనేని సాంబశివరావు ● బీజేపీ నాయకులు ఇప్పటికైనా చొరవ చూపాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై తరుణంలో హై కోర్టు స్టే రావడం తీవ్ర నిరాశకు గురి చేసిందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసిలకు పెంచిన రిజర్వేషన్ జాప్యం జరగడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత. ఇప్పటికే శాసనసభలో బిజెపి సహా అన్ని పక్షాలు రెండు సార్లు బిసి రిజర్వేషన్ 42 శాతానికి పెంచే బిల్లులనే ఏకగ్రీవంగా ఆమోదించాయి. దాంతో పాటు రిజర్వేషన్ పెంచుతూ జారీ చేసిన ఆర్డినెన్స్ కూడా ఉంది. ఈ మూడింటిని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ వద్దకు పంపినప్పటికీ, వాటిని గవర్నర్ కేంద్రానికి పంపగా, అక్కడే పెండింగ్ ఉన్నాయి. కేంద్రం వద్ద శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు నెలలు తరబడి పెండింగ్ ఉన్నందునే నేడు స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడానికి కారణమైంది. దీనికి పూర్తి బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే. తక్షణమే శాసనసభ ఆమోదించిన స్థానిక సంస్థలు, ఉద్యోగ, విద్య రంగాలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పన బిల్లులను ఆమోదిస్తే, ఎలాంటి ఆటంకాలు లేకుండా పెంచిన రిజర్వేషన్ ఎన్నికలు యథావిధిగా నిర్వహించవచ్చు. బిజెపి రాష్ట్ర నాయకులు ఇప్పటికైనా ఇందుకు చొరవ చూపాలి. తొమ్మిదవ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ అవసరమేతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలి. రిజర్వేషన్ 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఇడబ్ల్యూస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. ఇప్పటికే శాసనసభలో బిల్లులకు మద్దతు పలికింది. అంతే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జిఒ 9పై వేసిన రిట్ పిటిషన్ కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో దాఖలైన కేసుల్లో సిపిఐ తరుపున ఇంప్లీడ్ అయ్యాము. హైకోర్టు తాజా స్టే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణ కార్యాచరణ చేపట్టాలి. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్దీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలి. దాని ఆధారంగా మార్చిలో శాసనసభ ఏకగ్రీవ ఆమోదం పొంది ఆరు నెలలు దాటిన తెలంగాణ వెనుకబడిన తరగతుల (గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల రిజర్వేషన్) చట్టం 2025 గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలపై నిపుణుల సలహా తీసుకోవాలి. అవసరమైతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి అని కూనంనేని డిమాండ్ చేశారు.

## ఈ నెలాఖరులోగా రైతుల ఖాతాల్లో పియం కిసాన్ నిధులు జమ

● దీపావళి నాటికి నిధులు జమ చేసే అవకాశం ● అన్నదాత సుఖీభవ నిధులు విడుదలకు కసరత్తు ● అర్హుల జాబితాలో పేరు చెక్ చేసుకునే అవకాశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతుల ఖాతాల్లోకి దీపావళి వేళ నిధులు జమ కానున్నాయి. కేంద్రం పీఎం కిసాన్ మలి విడత నిధులను దీపావళి ముందే విడుదలకు ముహూర్తం ఖరారు చేసింది. పీఎం కిసాన్ తో పాటుగా ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాల్సి ఉంది. దీని పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాగా, నిబంధనలు అమలు చేయని వారికి ఈ సారి నిధులు జమ అయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో.. ముందస్తుగానే రైతులు అర్హుల జాబితాలో తమ పేరు చెక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.పీఎం కిసాన్ లబ్ధిదారులకు అధికారులకు కీలక అప్డేట్ ఇచ్చారు. 21వ విడత నిధులను ఈ నెల 18 లేదా 19వ తేదీన రైతుల ఖాతాల్లోకి విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే కేంద్రం వరద ప్రభావిత రాష్ట్రాలైన పంజాబ్, హర్యాణా, హిమాచల్ ప్రదేశ్ లో రైతులకు ఆర్థిక సాయం ప్రకటించింది. మిగిలిన రాష్ట్రాల్లో దీపావళికి ముందే నిధులను విడుదల చేయాలని సూత్ర ప్రాయంగా నిర్ణయించారు.ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమల్లో భాగంగా పీఎం కిసాన్ తో పాటుగా నిధుల విడుదల చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఆగస్టు 2వ తేదీన పీఎం కిసాన్ తో పాటుగా ఈ ఏడాది తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ అయింది. దీని ద్వారా ఒకే సారి రూ 7 వేలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి.అయితే, ఏపీలో పీఎం కిసాన్ కింద అర్హత పొందిన రైతుల సంఖ్య 40.78 లక్షలుగా కాగా, 20వ విడత నిధులు అందిన వారు మాత్రం 40.77 లక్షల మంది. అదే విధంగా తెలంగాణలో అర్హుల సంఖ్య 30.69 లక్షలు ఉండగా.. వారిలో 30.62 లక్షల మందికే నగదు జమ అయింది. అయితే, దీని పైన అధికారులు స్పష్టత ఇచ్చారు. పీఎం కిసాన్ నిధులు జమ కావాలంటే ఇప్పటికే పలు మార్లు ప్రకటించిన విధంగా ఈ –కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.పీఎం కిసాన్ పోర్టల్లో ఓటీపీ వెరిఫికేషన్ ద్వారా, పీఎం కిసాన్ యాప్లో ఫేస్ అథెంటికేషన్ ద్వారా కేవైసీ చేసుకోవచ్చు. ఆధార్–బ్యాంక్ అకౌంట్ లింక్ కాకపోయినా.. బ్యాంకింగ్ వివరాలు సరిగా లేకపోయినా.. నిధుల జమలో సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. దీంతో.. రైతులు ముందుగానే పీఎం కిసాన్ అధికారిక వెబ్సైట్ లో తమ అర్హత చెక్ చేసకోవాలని సూచిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో రైతుల ఖాతాల్లో నిధులు జమ అవ్వనున్నట్లు వెల్లడించారు.

# బీసీల బంద్‌కు మద్దతు

● బీసీలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి ● సీఎం రేవంత్ రెడ్డీ రాజీనామా చేయాలి
● ఎన్ డి ఎస్ ఎఫ్ కూటమి ఫ్రంట్ చైర్మన్ వడ్లమూరి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ ల రిజర్వేషన్ జి ఓ.. స్థానిక ఎన్నికలను నిలుపు దల చేస్తూ... హై కోర్టు స్టే ఇవ్వటానికి నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తమ పదవికి రాజీనామా చేసి బీసీ సమాజానికి బీసీ సమాజానికి కాంగ్రెస్ పార్టీ మొత్తం బహిరంగాను క్షమాపణ లు చెప్పాలని ఎన్డీఎస్ఎఫ్ కూటమి ఫ్రంట్ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. నేడు పార్టీ కేంద్ర కార్యాలయం లో కూటమి నేతలతో కలిసి మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో.. 9 కు రాజ్యాంగ బద్దత లేదని.. కోర్టు ఇచ్చిన స్టే ద్వారా తేలిపోయిందన్నారు. బీసీ ల ఓట్లు తో స్థానిక ఎన్నికల్లో రాజకీయం గాలబ్ది పొందుతామని మాత్రమే ఆడవాడి గా జీవో తెచ్చి ఎన్నికలను తీసుకొచ్చారని కృష్ణ స్వరూప్ ఆరోపణలు చేసారు. బీసీ ల ఆత్మగౌరవం మీద రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం చేసి కోర్టు ల్లో వీగిపోవడం ద్వారా మంత్రుల కుటిల బుద్ధి బయట పడిందన్నారు.. పార్లమెంట్ లో బిల్లు పెట్టి 9 వ షెడ్యూల్ లో బీసీ రిజర్వేషన్ ల చట్టం ను చేర్చితేనే బీసీ లకు రక్షణ ఉంటుందన్నారు. బీసీ లను మోసం చేయడం లో కాంగ్రెస్ తో పాటు. బీజేపీ. బి. ఆర్. ఎస్ ల పటేల్. దొరల అన్నీ దోపిడీ కుల పార్టీ లు ఐక్యత తో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థ ల్లో దక్కనియకుండా కుట్రలు చేసారని ఆరోపణలు చేసారు.

బీసీ లు ఎస్సీ. ఎస్టీ లతో ఐక్యత తో పోరాటం చేయడం ద్వారా నే దళిత బహుజన సమాజానికి సోషల్ జస్టిస్ వస్తుందని.. ఐక్యత కాకపోతే దోపిడీ కులాలకు సామాజిక బానిసత్వం తప్పదని పిలుపు ఇచ్చారు.రేపు జరుప తలపెట్టిన బీసీ ల రాష్ట్ర బంద్ కు మద్దత్తు ఇస్తున్నామని తెలిపారు. ఈ అత్యసర సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అశోక్. ఇండియన్ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పి. వెంకటర రాజేశ్వరరావు. బోయ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు.


ఎమ్. వీరన్న నాయుడు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావుదళిత బహుజన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గోత్రాల. శ్రీనివాస్ నాయకులు మద్దెల రాయప్ప.బేగరి సంక్షేమ సంఘము అధ్యక్షులు పి. సుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ చక్రాలకు ఫ్యాన్ రెక్కలు

● అన్నమయ్య జిల్లాలో రెచ్చిపోతున్న కోవర్టులు ● వైసీపీ కోసమే టిడిపిలో చేరికలు ● టిడిపిలో ఉంటూనే వైసీపీ వారికి సంపూర్ణ మద్దతు అందిస్తున్న ఘనులు ● జిల్లాలో టిడిపి బలోపేతం కాకుండా చేయడమే వీరి లక్ష్యం,,, ● ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వారిపై అధిష్టానం చర్యలు ఎక్కడ? ● ఎక్కడో ఉంటూ ఇక్కడ రాజకీయాల్లో వేలు పెడుతున్న వారిపై అధిష్టానం దృష్టి సారించదా ? ● లెక్కలు చూస్తున్న టీడీపీ అధిష్టానం ● వైసీపీ "ఫేవర్స్"పై దృష్టి సారించాలంటున్న తెలుగు తమ్ముళ్లు





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఐదేళ్ల పాలనలో తాము వెలగబెట్టిన అవినీతి అక్రమాలను ఈ ప్రభుత్వ హయాంలో కప్పి పుచ్చేందుకు వైఎస్సార్సీపీ రాష్ట్ర వ్యాప్తంగా "సైకిల్" టైర్లకు "ఫ్యాన్లు" బిగించింది. ఫలితంగా సైకిల్ ఎంత బలంగా ప్రజల్లోకి వెళ్తున్నప్పటికీ వైఎస్సార్సీపీ వాళ్లకు చెమటలు మాత్రం పట్టించలేక పోతోంది. అక్కడక్కడా సైకిల్ టైర్లకు తాము ఏర్పాటు చేసుకున్న ఫ్యాన్ల గాలితో వారు సేద తీరుతున్నారు. అంటే టీడీపీలో ఉన్న వైసీపీ ఫేవర్స్ ద్వారా రక్షించబడుతున్నారు. వారి సహకారంతో తమ దురాగతాలపై చర్యలు ఆలస్యం చేయించడం, తాము చేసిన తప్పుడు పనులనే కూటమి నాయకులతో చేయించడం, అవసరాన్నిబట్టి కూటమి నాయకులతో భాగస్వామ్యం కుదర్చుకోవడం వంటివి చేసుకుంటూ పోతున్నారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నకిలీ మద్యం తయారీ చేస్తుండటం వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం టీడీపీలో ఉన్న వైసీపీ ఫేవర్స్ పైనా దృష్టి సారించినట్లు సమాచారం. మొన్నటివరకూ అక్కడక్కడా ఉన్న కోవర్టులపై దృష్టి సారించి వారి ఆటలు కట్టించిన టీడీపీ అధిష్టానం ఇప్పుడు ప్రతిచోటా ఉన్న "ఫేవర్స్" ప్రభావాన్ని ఎంతమాత్రం తగ్గించగలుగుతుందో చూడాలి.

**అన్నమయ్య జిల్లాలో వైసీపీ ఫేవర్స్ ఇష్టారాజ్యం**

అన్నమయ్య జిల్లాలో టిడిపిలో ఉంటూ వైసీపీకి ఫేవర్ గా ఉంటున్న నాయకుల ఇష్టారాజ్యంతో ఎంత కష్టపడినా వైసిపి వారి ఆట కట్టించే పరిస్థితి టిడిపిలో లేకుండా పోయింది. ఎందుకంటే ప్రతి నియోజకవర్గానికి ఇన్చార్జిని ఏర్పాటు చేసిన అసలు ఆ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ పనిచేయని, పనికిరాని నాయకులు అందరూ నేడు అధికారంలో ఉండడంతో ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు.

వైసిపితో గతంలో ఉన్న సంబంధాల వలనో లేక ఆర్థిక లావాదేవీల వలన లేక ఇతర హామీల వలనో తెలియదు కానీ వైసిపి వారికి రక్షణ కవచంగా కొంతమంది కోవర్ట్ అండ్ ఫేవర్ నాయకులు పని చేస్తున్నారు.ముఖ్యంగా ఎలాగైనా వైసీపీ నాయకులను కాపాడాలని ఉద్దేశంతో వారిని టిడిపిలోకి తీసుకువచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తూనే, ఎన్నాళ్లుగానో టిడిపిలో పనిచేస్తున్న నాయకులకు పని చేతకాదని, తాము తీసుకొచ్చే వారి వల్లే మంచి జరుగుతుందని ఏకంగా ప్రెస్ మీట్ లు పెట్టి మరి క్యాడర్ను తప్పుదోవ పట్టించి టిడిపిలోకి వైసిపి వారిని రప్పించి అటు స్వామి కార్యం ఇటు స్వకార్యం పూర్తి చేసుకునేలా పక్కా ప్రణాళికలతో కొందరు బులుగు తోలు కప్పుకున్న పచ్చకామర్ల నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో అయితే అన్నమయ్య జిల్లాలో అనేక నియోజకవర్గం అన్ని పాములు లేచాయి అని వేలకపాము కూడా లేచినట్లు ఎప్పుడు మొఖం కూడా తెలియని నాయకులు ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టి మరి తామే టిడిపిలో గొప్ప నాయకులమని చెప్పుకునే పరిస్థితి ఏర్పడింది. మరి ఇప్పటికే కోవర్టుల దెబ్బకి తెగులు వచ్చిన కోడిలా తయారవుతున్న తెలుగుదేశం పార్టీ ఇప్పటికైనా సరైన మందు వేసి నియోజకవర్గాలలో ఇష్టారాజ్యంగా వ్యవహరించే వైసిపి ఫేవర్స్ పై దృష్టి సారించాలని **పలువురు తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నేరు.**

రాజంపేటలో టిడిపిని భ్రష్టు పట్టించడమే లక్ష్యమా? రాజంపేట నియోజకవర్గంలో టిడిపి బలోపేతం కాకుండా భ్రష్టు పట్టించేందుకే కొందరు సోకాల్డ్ బిల్డప్ నాయకులు తీవ్రంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా రాజంపేటలో ఇన్చార్జి ప్రకటించిన తర్వాత ఇప్పుడిప్పుడే కుదుటపడుతూ వైసిపికి దీటుగా గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు కలసికట్టుగా టిడిపి నాయకులు కృషి చేస్తుంటే, ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన ఒక నాయకుడు, తిరుపతి ప్రాంతంలో రాజకీయాలు చేసుకునే మరో నాయకుడు, అలాగే కొత్తగా మరో ఇద్దరు నాయకులు పుట్టుకొచ్చి ఇస్తారాజ్యంగా తెలుగుదేశం పార్టీ నిబంధనలను తుంగలో తొక్కి వారికి అనుకూలమైన వారికి పనులు జరిగేలా వ్యవహరిస్తున్నారని పలువురు పలు విమర్శలు వస్తున్నాయి. వైసిపి నాయకులు చేసే అక్రమ రవాణాలకు, భూకబ్జాలకు కొందరు నాయకులు డబ్బుకు ఆశపడి కూడా మద్దతు ఇస్తూ అధికారులకు టిడిపి నాయకుల హెూదాలో ఫోన్లు చేసి మరి పనులు చేయాలని బెదిరిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు కోడై కూస్తున్నారు. పాపం అధికారులు కూడా వీరి బిల్డప్పులు చూసి మీరు ముఖ్యమంత్రి కి సన్నిహితులు, ఇతర మంత్రులకు చాలా దగ్గర వారిని చెబుతున్న మాటలు నమ్మి వైసీపీ వారు అయిన ఏమీ చేయలేని పరిస్థితుల్లో సైలెంట్ గా ఉంటున్నట్లు సమాచారం. మరి పార్టీ అధికారంలోకి వచ్చాక సంబంధం లేని నియోజకవర్గాలలో పెత్తనం చేసేందుకు తహతహలాడుతున్న ఈ నాయకులు మరి టిడిపి కష్టాల్లో ఉన్నప్పుడు ఎక్కడికి వెళ్లారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా టిడిపిని భ్రష్టు పట్టించి పటిష్టం కాకుండా తమ స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు. మరి చూడాలి ఇప్పటికైనా మేలుకొని వైసీపీకి అనుకూలంగా టిడిపి బలోపేతం కాకుండా చూస్తున్న నాయకులపై అధిష్టానం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మొత్తానికి టిడిపిలో కొందరు మాత్రం టిడిపి పార్టీ కంటే వైసీపీ పార్టీ మీదే ఎక్కువ మక్కువ చూపిస్తూ గతంలో తమకు చేసిన సాయాన్ని, ప్రస్తుతం తమకు చేస్తున్న సాయానికి స్వామి భక్తిని చాటుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్‌గా కేఎస్ విశ్వనాథన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ గా కేఎస్ విశ్వనాథన్ ను ప్రభుత్వం నియమించింది. గతంలో ఈ పోస్టులో పనిచేసిన హిమాన్షుశుక్లాను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా బదిలీ చేయడంతో.. ఆయన స్థానంలో తాత్కాలికంగా ప్రఖరైజైన్ కు బాధ్యతలు అప్పగి ంచింది. అయితే..కీలకమైన సమాచారశాఖ డైరెక్టర్ గా మరో యువ అధికారిని ప్రభుత్వం నియమించింది.

## అనకాపల్లి జిల్లా పర్యటనలో జగన్



అనకాపల్లి ప్రతినిధి : అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 204 జీవో అనుసరించి మెడికల్ కాలేజీ నిర్మాణానికి అనుమతిలిచ్చామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం అనకాపల్లి జిల్లా మాకవరపాలెం లో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని ఆ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2024 జూన్ నెలలో అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబర్ 3వ తేదీ న పదిహేడు మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఆపమంటూ మెమో జారీచేశారని అన్నారు.. మెడికల్ కాలేజీ కి కేటాయించిన నిధులకు 50 సంవత్సరాలు పాటు వడ్డీ లేకుండా విధంగా చేశామని అన్నారు. మెడికల్ కాలేజ్ నిర్మాణాలను పూర్తి కావడానికి కేవలం 5000 కోట్ల రూపాయలు మాత్రమే అవసరమే ఉందని సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేయలేరా అని ప్రశ్నించారు. అబద్దాలు చెప్పి మెడికల్ కాలేజీ లేవని అంటూ ప్రచారం చేయవద్దని తమ ప్రభుత్వం హయాంలోనే 17 మెడికల్ కాలేజీలకు పూర్తిస్థాయి అనుమతులను మంజూరు చేశామని అన్నారు కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే మెడికల్ కాలేజ్ నిర్మాణం చేపడుతున్నామని మాది సీఎం జగన్మోహన్ రెడ్డి వెంట శాసన మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ తదితరులు ఉన్నారు.



# ఈ సారి బీహార్‌లో హంగ్?

## ట్రంప్ కార్డుగా పీకే పార్టీ?

**బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య తేడా కేవలం ఒక శాతం కంటే తక్కువేనని సర్వేలు ఉద్ఘాటిస్తున్నాయి. బీహార్ లో ఎన్డీయే, ఇండియా కూటములు మధ్య పోరు హెూరాహెూరీ అని పరిశీలకులు సైతం ఉదాహరణలతో విశ్లేషణలు చేస్తున్నారు. ఈ సారి బీహార్ లో హంగ్ ఖాయమని చెబుతున్నారు. అంతేనా బీహార్ లో ఎన్డీయ, ఇండీ కూటములు సొంతంగా అవసరమైన స్థానాలను గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు. హంగ్ ఖాయమనీ, దాంతో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పార్టీ జన సురాజ్ కీలకంగా మారుతుందనీ అంటున్నారు. ఒక విధంగా చెప్పాలంటే బీహార్ లో ఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నా ప్రశాంత్ కిశోర్ మద్దతు అనివార్యమౌతుందని చెబుతున్నారు. అంటే ప్రశాంత్ కిశోర్ కింగ్ మేకర్ గా, ట్రంప్ కార్డుగా మారతారన్న మాట.**

అయితే ఇటు ఇండియా కూటమి, అటు ఎన్డీయే కూటమి కూడా తమ విజయం ఖాయమన్న ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రధానంగా ఎన్డీఏ కూటమి,ఇండియా కూటమి మధ్య ప్రధాన పోటీ జరిగే అవకాశం ఉంది. అలాగే చిరాగ్ పాశ్వాన్ పార్టీ, ప్రశాంత్ కిషోర్ జన సురాజ్ పార్టీలు కూడా కీలక పాత్ర పోషించనున్నాయి. సాధారణంగా ఓట్లు చీలితే ప్రత్యర్ధి పార్టీకి దెబ్బ అని ఎన్నికల విశ్లేషకులు చెబుతారు. కాని పీకే పార్టీ అధికార పార్టీ ఓట్లనే చీల్చి దాన్నే డ్యామేజ్ చేస్తుందని అంటున్నారు. ముఖ్యంగా పీకే పార్టీ పట్ల యువత ఆకర్షితులౌతున్నారన్నది రాజకీయవర్గాల్లో వినిపిస్తున్న మాట. అలాగే చిరాగ్ పాశ్వాన్ గతంలో పోటీ చేసిన స్థానాల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించింది. ఈ సారీ కూడా అదే ఫలితం రావచ్చని అంటున్నారు.



గత రెండు నెలలుగా ప్రచారంలో ఎన్డీఏ, ఇండీ కూటములు హోరాహోరీగా తలపడుతున్నాయి. ముఖ్యంగా . రాహుల్ గాంధీ 64 లక్షల ఓట్లు చోరీ పేరుతో ఎన్నికల కమిషన్ పై ఆరోపణల అస్త్రాలు సంధించడంతో అందరి చూపు బీహార్ ఎన్నికల పై మళ్లింది. ఎన్నికల కమిషన్ మళ్లీ ఓటర్ల జాబితాను పున:పరిశీలించి కొత్తగా 14 లక్షల ఓట్లు చేరాయని ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తం 7.4 కోట్ల ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. అది పక్కన పెడితే రాహుల్ ఓట్ చోరీ యాత్రకు బీహార్ వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. దీంతో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. నిన్న మొన్నటి వరకూ ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్ధిగా లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, ఆర్జేడీ కీలక నేత అయిన తేజస్వీయాదవ్ అన్న విషయంలో రెండో అభిప్రాయానికి తావు లేదన్నట్లుగా ఉన్న పరిస్థితి మారింది. ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవర్నది ఇంకా నిర్ణయించలేదంటూ కాంగ్రెస్ సన్నాయి నొక్కులు నొక్కుతోంది. ఓట్ చోరి యాత్ర ద్వారా వచ్చిన మైలేజీయే ఇందుకు కారణమన్న అభిప్రాయం పరిశీలకులలో వ్యక్తం అవుతోంది. ఇది ఆ కూటమిలో ఒకింత అసంతృప్తికి కారణమైంది. అవసరమైతే ఒంటరిగానే బరిలోకి దిగుతామని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఒక సందర్భంలో హెచ్చరించారు కూడా.అది పక్కన పెడితే లోక్ జనశక్తి నాయకుడు చిరాగ్ పాశ్వాన్ బీజేపీతో పొత్తు విషయంలో నితీష్ వారసుడిగా కావాలని ఆశిస్తున్నారు. అయితే ఇందుకు బీజేపీ అవకాశాలు లేవు. దీంతో చిరాగ్ పశ్వాన్ పీకే పార్టీ జన సురాజ్ తో పొత్తుపెట్టుకునే అవకాశం లేకపోలేదని అంటున్నారు. జన సురాజ్ తో పొత్తుపై చిరాగ్ పశ్వాన్ సూచన ప్రాయంగా సానుకూల సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే అది బీజేపీపై ఒత్తిడి పెంచి ఎక్కువ స్థానాలను సాధించా లన్న ఎత్తుగడగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ కూడా బీహార్ ఎన్నికల బరిలోకి దిగడంతో పరిస్థితి మరింత రసకందాయంలో పడిందని చెప్పారు. ఆప్ కూడా రాష్ట్రంలో పొత్తులకు ప్రయత్నాలు చేస్తున్నది. ఇక జేడీయూ విషయానికి వస్తే దాదాపు రెండు దశాబ్దాలుగా నితీష్ కుమార్ సీఎంగా ఉన్నారు. ఇప్పుడు ఆయన పట్ల, ఆయన పాలన పట్ల తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని అంటున్నారు. అది ఎన్డీయే కూటమి విజయావకాశాలపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన ఎన్డీయే కూటమిలో వ్యక్తం అవుతోంది. సరే అది పక్కన పెడితే బీహార్ అసెంబ్లీలో 243 సీట్లకు గానూ పొత్తులో చిన్నా చితకా పార్టీలకు కేటాయించిన స్థానాలను మినహాయించి 205 స్థానాలలో చెరిసగంగా బీజేపీ, జేడీయూలు పోటీలోకి దిగాలని యోచిస్తున్నాయి. అయితే చిరాగ్ పశ్వాన్ మాత్రం తమ పార్టీకి కూటమి పొత్తులో భాగంగా ఇవ్వజూపిన పాతిక స్థానాలతో సంతృప్తి చెందడం లేదు.

మరో వైపు ఇండియా కూటమిలోనూ సీట్ల పంచాయతీ ఓ కొలిక్కి రావడం లేదు. .వామపక్ష ఎంఎల్ పార్టీ 30 సీట్లు డిమాండ్ చేస్తున్నది. అలాగే ఆర్జేడీ, కాంగ్రెస్ ల మధ్య కూడా సీట్ల పంపిణీలో పీటముడులు పడే అవకాశం ఉందంటున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను బట్టి అంచనా వేస్తే పీకే కింగ్ మేకర్ గా మారతారన్న అభిప్రాయమే పరిశీలకుల్లో వ్యక్తం అవుతోంది. జేడీయూకు 45 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆర్జేడీ రెబెల్స్ సహా ఎన్డీఏలోని ఇతర మిత్రపక్షాల బలం తొమ్మిదికి చేరింది. దీంతో ఎన్డీఏ కూటమి మొత్తం బలం 132కి చేరింది, ఇది మెజారిటీ సంఖ్య అయిన 122 స్వల్పంగా ఎక్కువ ఎక్కువ. మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ స్థాపించిన ఆర్జేడీ, ప్రతిపక్షంలో ఉన్న మహాఘట్బంధన్ (మహా కూటమి)కి నాయకత్వం వహిస్తోంది. దీనికి ప్రస్తుతం 75 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయి. 2020 ఎన్నికల ఫలితాల తర్వాత ఆర్జేడీనే అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ, ఫిరాయింపులు, ఉపఎన్నికల కారణంగా తర్వాత బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 78కి పెరిగింది.

**సామాజిక సమీకరణాలను పరిశీలిస్తే**

రాష్ట్రంలో 15.5 శాతం ఉన్న అగ్రవర్ణాల్లో 3 శాతం బ్రాహ్మణులు, 3.4 శాతం రాజ్పుట్లు, 2.8 శాతం భూమిహార్లు, 0.6 శాతం కాయస్తులు బీజేపీకి మద్దతిస్తున్నారు. బీహార్లో 14.2 శాతం ఉన్న యాదవ్ల ఆర్జేడీ వెంట ఉన్నా మతం ఆధారంగా మిథిలా, సీమంచల్లో బీజేపీకి కొంత యాదవ్ల మద్దతు లభిస్తోంది. 2.8 శాతం ఉన్న కుర్మీలు, 4.2 శాతం ఉన్న కుష్వాహాలు దక్షిణాన నితీశ్ వెంట ఉన్నా, ఉత్తరాదిన చీలిక కనిపిస్తోంది. రాష్ట్రంలో కీలకమైన 36 శాతం ఉన్న ఈబీసీలు జేడీ(యూ), బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు. వీరిలో నిశాద్ సామాజికవర్గం ఉప కులాలు ప్రాంతాలవారీగా ఎన్డీఏ, వీఐపీ వైపు ఉన్నారు. 19.65 శాతం ఉన్న షెడ్యుల్ కులాలు, 5 శాతం ఉన్న చమార్లు ఆర్జేడీ,కాంగ్రెస్,వామపక్షాల వైపు, 5 శాతమున్న పాశ్వాన్ లు ఎల్జీపీ (ఆర్వీ) వైపు ఉండగా 3 శాతం ఉన్న ముషార్లు ప్రాంతాల వారీగా చీలిపోయారు. 1.68 శాతం ఉన్న షెడ్యూల్ తెగల ఓట్లు రెండు కూటముల మధ్య చీలిపోతున్నాయి. బీహార్లో 17.7 శాతం ఉన్న ముస్లింలు మహాఘట్ బంధన్ కు పటిష్టమైన ఓటు బ్యాంకుగా నిలుస్తున్నారని పీపుల్స్ పల్స్ సర్వేలో తేలింది. సీమాంచల్ ప్రాంతంలో ఏఐఎంఐఎం పార్టీకి కొంత ముస్లింల మద్దతు లభిస్తోంది.

**ఏఐఎంఐఎం కీలక పాత్ర..!**

బీహార్ లో ఏఐఎంఐఎం కీలక పాత్ర పోషిస్తోంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఆరు స్థానాల్లో గెలిచినా కిషన్గంజ్ లోక్సభ నియోజవర్గంతో పాటు సమీపంలో ఉన్న అరారియాకే పరిమితమైంది. గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేల్లో ఐదుగురు ఆర్జేడీలో చేరడంతో ఏఐఎంఐఎం బలహీనపడింది. అయితే వక్ఫ్ సవరణ బిల్లుపై ఆ పార్టీ ఉద్యమంతో ఇప్పుడు ఆ పార్టీ కొన్ని ప్రాంతాల్లో పట్టు సాధించింది. వక్ఫ్ చట్టంపై ఓవైసీ పోరాడుతున్నారనే అభిప్రాయం సీమంచల్లో ముస్లిం యువత భావిస్తోంది. అయితే రాహుల్ గాంధీ యాత్రతో ఏఐఎంఐఎంకు ముస్లింల్లో మద్దతు తగ్గుతోందని సర్వేలో తేలింది. 'ఇండియా' గ్రూపులో చేర్చుకోవాలని ఏఐఎంఐఎం కోరుతున్నా కాంగ్రెస్, ఆర్జేడీ నుంచి ఆశించన స్పందన రాలేదు. కిషన్గంజ్తో పాటు పూర్ణియా, అరారియా వంటి ముస్లిం ప్రభావిత ప్రాంతాల్లో మద్దతు లభిస్తుండడంతో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేసినా ఏఐఎంఐఎం 1 నుంచి 3 స్థానాల్లో గెలవవచ్చని మూడ్ సర్వేలో తేలింది.

## హామీల వరద


**ఎన్డిఏ హామీలు :**

1.75 లక్షల మంది మహిళల ఖాతాల్లో రూ. 10,000 జమ, 2.125 యూనిట్ల ఉచిత విద్యుత్ , 3.కోటి ఉద్యోగాలు 4.ట్రైబెల్స్ కు భూమి హక్కులు, 5.మహిళా స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీకి రూ.2 లక్షల రుణాలు

**ఇండియా కూటమి హామీలు**

1.200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2.ప్రతీ మహిళకు నెలకు రూ.2500, 3.రాష్ట్రంలో వలసల నివారించేందుకు స్థానికులకు 100 శాతం ఉద్యోగాలు4. ప్రతీ పంచాయతీలో ఐటీఐ , 5.అన్ని రంగాల్లో మహిళా కోటా, వారికి భద్రత ఇస్తామని హామీ

**జన్సూరజ్ పార్టీ హామీలు :** 1. పంచాయత్ స్కూల్స్ ఏర్పాటు చేయడం, 2. యువతకు ఉద్యోగాలు, 3. వృద్ధులకు రూ. 2000 పింఛన్, 4. మహిళలకు రుణాలు 5.రాష్ట్రంలో అవినీతి నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవడం






## కుల రాజకీయాలే కీలకం..!

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా స్థానిక అంశాలకే పెద్దపీట దక్కనుంది. తమ ఎమ్మెల్యేల పనితీరుతో పాటు స్థానిక సమస్యల ఆధారంగానే ఓటు వేస్తామని చాలా మంది మూడ్ సర్వేలో చెప్పారు. బీహార్ ఎన్నికల్లో ఎప్పటిలా ఈసారి కూడా సామాజిక కులాలే కీలకం కానున్నాయి. రెండు ప్రధాన కూటముల్లో పార్టీల మధ్య సీట్ల కేటాయింపులు, పార్టీల అభ్యర్థుల ఎంపికలో సామాజిక అంశాలకే ప్రాధాన్యత ఉండనుంది. అభ్యర్థుల ఎంపిక తర్వాతే ఎవరికి ఓటు వేయాలో నిర్ణయిస్తామని ఓటర్లు చెప్పారు. ఎన్డీఏకు మద్దతుగా ఉన్న ఈబీసీ ఓటర్లు తమ సామాజిక వర్గం వారికి మహాఘట్ బంధన్ టికెట్లిస్తే వారికి ఓటు వేయడానికి వెనుకాడమని చెప్పారు. 2024 లోక్సభ ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్లో అఖిలేశ్ యాదవ్ పీడీఏ (పిచ్చడ్, దళిత్, అల్పసంఖ్యాక్) వ్యూహం విజయవంతమైనా, బీహార్లో తేజస్వీ యాదవ్ ఎమ్-వై (ముస్లిం, యాదవ్) వ్యూహం విఫలమైంది. టికెట్ల కేటాయింపులో కీలకమైన సామాజిక సమీకరణలను విజయవంతంగా నిర్వహించలేకపోతే పార్టీల్లో అసంతృప్తి పెరిగే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్లో చేపట్టిన 'ఓట్ అధికార్ యాత్ర' ప్రజాకర్షణగా నిలిచింది. అయితే ఈ యాత్ర ద్వారా రాష్ట్రంలో రెండు కూటములకు మద్దతిచ్చే సామాజిక సమీకరణాల్లో పెద్ద మార్పు కనిపించలేదు.

## ఎవరి బలం ఎంత?

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు 2025లో అధికార పక్షమైన ఎన్డీఏ కూటమికి, ప్రతిపక్షంలో ఉన్న ఇండియా కూటమికి మధ్యే ప్రధాన పోటీ ఉండనుంది. ఈ ఎన్నికల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నాయకత్వంలోని జనతాదళ్ జేడీయూ, దాని ప్రధాన భాగస్వామి అయిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ), హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), ఇతర మిత్రపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు, తేజస్వీ యాదవ్ నాయ కత్వంలోని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్సీ), ఇతర పక్షాలతో కూడిన ఇండియా కూటమి, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ను అధికారం నుంచి దించాలని గట్టి ప్రయత్నాలు చేస్తోంది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ఎన్నికల ప్రచారాల్లో బీజేపీకి ప్రధాన బలంగా నిలుస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కూడా గత కొన్ని నెలలుగా బిహార్పై ప్రత్యేక దృష్టి సారించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు 2025లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న కొత్త రాజకీయ శక్తి... మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ స్థాపించిన జన్ సూరజ్ పార్టీ (జేఎస్పీ). తన సొంత రాష్ట్రం బిహార్ నుంచే ఆయన తన పూర్తిస్థాయి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. జన్ సూరజ్ పార్టీ మొత్తం 243 స్థానాల్లో పోటీ చేస్తుందని ప్రశాంత్



కిషోర్ ప్రకటించారు.

**బిహార్ అసెంబ్లీలో మెజారిటీకి అవసరమైన సంఖ్య 122.**

లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) నేత చిరాగ్ పాశ్వాన్ కేంద్రంలో బీజేపీకి మిత్రపక్షంగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రి గా కూడా కొనసాగుతున్నారు. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో చిరాగ్ పాశ్వాన్ సొంతంగా పోటీ చేసినా, పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ఆ తర్వాత ఎల్జేపీ చీలిపోయింది. చిరాగ్ మామ పశుపతి పారస్ మరో వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. ఈసారి, హంగ్ తీర్పు వస్తే తాను "కింగ్మేకర్" అవుతానని చిరాగ్ పాశ్వాన్ ఆశిస్తున్నారు.

కూటముల్లో లేదా ఒంటరిగా రంగంలో ఉన్న ఇతర పార్టీలలో రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ, వికాస్శీల్ ఇన్సాన్ పార్టీ, వామపక్ష పార్టీలు ఉన్నాయి. వామపక్షాలలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్)-లిబరేషన్ లేదా సీపీఐ (ఎంఎల్)-ఎల్ బీహార్లో ప్రముఖమైనది. అసదుద్దీన్ ఓవైసీకి చెందిన ఏఐఎంఐఎం సైతం కీలకంగా మారే అవకాశం లేకపోలేదు.

2020 బిహార్ ఎన్నికల తర్వాత అనేక రాజకీయ మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో, 78 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా నిలిచింది. బీజేపీకి ఉప ముఖ్యమంత్రులుగా సమ్రాట్ చౌధరి, విజయ్ కుమార్ సిన్హా ఉన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్సీ)కు 19 మంది ఎమ్మెల్యేలు ఉండగా, సీపీఐ (ఎంఎల్)-ఎల్కు బిహార్ విధానసభలో 12 మంది సభ్యులు ఉన్నారు. మరో రెండు వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎంలకు చెరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఏఐఎంఐఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. 2020 ఎన్నికల తర్వాత నితీష్ కుమార్ రెండుసార్లు పొత్తులు మార్చడం, ఎమ్మెల్యేలు ఆయనతో పాటు వర్గం మారడం వల్ల 2025 ఆగస్టు నాటికి ఈ సంఖ్యలు నిలిచాయి. 2020 ఎన్నికల్లో జేడీయూ 43 స్థానాల్లో విజయం సాధించింది.

# తగ్గేదేలే... చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన



భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన మహిళల వన్డే క్రికెట్లో ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన రికార్డును బద్దలు కొట్టింది. ఐసిసి మహిళల ఓడిఐ ప్రపంచ కప్ 2025 మ్యాచ్లో భాగంగా విశాఖపట్నంలో దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న మ్యాచ్ లో 12 పరుగుల

క్లార్క్ 1997లో 16 మ్యాచ్లు ఆడి మొత్తం 970 పరుగులు సాధించగా, మంధాన ఇప్పుడు 17 మ్యాచ్లో 972 పరుగులు చేసింది. ఈ మ్యాచ్లో మంధాన కనీసం 41 పరుగులు చేస్తే, ఒక క్యాలెండర్ సంవత్సరంలో 1000 వన్డే పరుగులు చేసిన తొలి మహిళా క్రికెటర్గా రికార్డు సృష్టించనుంది. ఈ మ్యాచ్లో కనీసం 81 పరుగులు చేస్తే, ఆమె వన్డేల్లో 5000 పరుగులు కూడా పూర్తి చేస్తుంది. ప్రస్తుతానికి మహిళ వన్డే క్రికెట్ లలో నలుగురు బ్యాట్స్మెన్ మాత్రమే 5000 కంటే ఎక్కువ పరుగులు చేయగలిగారు. మహిళల వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ పేరు మీద ఉంది. 1999 నుంచి 2022 వరకు 232 మ్యాచ్లు ఆడి మొత్తం 7805 పరుగులు చేసిందిమిథాలీ.. ఇంగ్లాండ్కు చెందిన షార్లెట్ ఎడ్వర్డ్స్ (191 వన్డేల్లో 5992 పరుగులు), న్యూజిలాండ్కు చెందిన సుజీ బేట్స్ (173 వన్డేల్లో 5896 పరుగులు), వెస్టిండీస్కు చెందిన స్టెఫానీ టేలర్ (170 వన్డేల్లో 5873 పరుగులు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ఇక ఈ సంవత్సరం స్మృతి అద్భుతమైన ఫామ్లో ఉంది. సెప్టెంబర్ 2025లో ఆస్ట్రేలియా జట్టుతో జరిగిన మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో, ఆమె రెండు సెంచరీలు చేసింది. సెప్టెంబర్ 20న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్లో, మంధాన కేవలం 50 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసింది.

**మహిళల క్రికెట్లో ఓ క్యాలెండర్ ఇయర్లో అత్యధిక పరుగులు సాధించిన ప్లేయర్లు వీరే..**

స్మృతి మంధాన (భారత్) - 972 నాటౌట్ (2025లో)
బెలిండా క్లార్క్ (ఆస్ట్రేలియా) - 970 పరుగులు (1997లో)
లారా వోల్వార్ట్ (దక్షిణాఫ్రికా) - 882 పరుగులు (2022లో)
డెబ్బీ హాక్లీ (న్యూజిలాండ్) - 880 పరుగులు (1997లో)
అమీ సాటర్త్వైట్ (న్యూజిలాండ్) - 853 పరుగులు (2016లో)

# జడేజా ముందు చరిత్ర సృష్టించే రికార్డు..

## కేవలం 10 పరుగులు చాలు

భారత్ - వెస్టిండీస్ మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ ఇవాళ్టి నుండి న్యూఢిల్లీలో జరగనుంది. ఈ మ్యాచ్లో టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించే అవకాశం కనిపిస్తోంది. అతడి ముందు భారీ రికార్డు ఉంది. భారత్-వెస్టిండీస్ మధ్య జరిగిన రెండో టెస్టో ఇప్పటివరకు ముగ్గురు ప్రపంచ దిగ్గజాలు మాత్రమే సాధించిన రికార్డును ఇప్పుడు జడేజా సాధించే ఛాన్స్ ఉంది. అహ్మదాబాద్లో జరిగిన తొలి టెస్టులో భారత్ భారీ తేడాతో వెస్టిండీస్ను ఓడించింది. ఈ విజయంలో రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించాడు. అతడు ఓ వైపు బ్యాటింగ్లోనూ, మరోవైపు బౌలింగ్లోనూ అద్భుతంగా రాణించాడు. ఈ లెఫ్టాండ్ ఆల్ రౌండర్ ఇటీవల తన కెరీర్లో అత్యుత్తమ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్లను కూడా సాధించాడు. 2023 నుండి జడేజా 43 సగటుతో దాదాపు 1,500 పరుగులు చేశాడు. అదే సమయంలో 26.6 సగటుతో 88 వికెట్లు పడగొట్టాడు. ఈ రెండింటి పరంగా జడేజా ప్రస్తుతం ఉన్న ఆల్ రౌండర్ల కంటే చాలా ముందున్నాడు.

బౌలింగ్ ఆల్ రౌండర్గా ప్రారంభించిన జడేజా, ఇప్పుడు బలమైన టెస్ట్ బ్యాట్స్మన్గా ఎదిగాడు. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్ రెండింటినీ ఎదుర్కోవడంలో అతడు ప్రావీణ్యం పొందాడు. ఇది అతనికి సేనా దేశాలలో (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మరియు ఆస్ట్రేలియా) విజయాన్ని, కీర్తిని తెచ్చిపెట్టింది. అతను ఇప్పటివరకు ఆరు సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు సాధించాడు. అలాగే ఐసిసి ర్యాంకింగ్స్లో నంబర్ 1 టెస్ట్ ఆల్ రౌండర్గా నిలిచాడు.

**చరిత్ర సృష్టించడానికి 10 పరుగులే**

జడేజా టెస్ట్ క్రికెట్లో 4000 పరుగుల మైలురాయికి చేరువలో ఉన్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 3990 టెస్ట్ పరుగులు, 334 వికెట్లు ఉన్నాయి. ఇప్పుడు వెస్టిండీస్తో ఢిల్లీలో జరగబోయే టెస్టో జడేజా ఇంకా 10 పరుగులు చేస్తే, కపిల్ దేవ్ తర్వాత 4000ం పరుగులు, 300ం వికెట్లు తీసిన రెండవ భారతీయుడు, ప్రపంచంలో నాల్గవ ఆటగాడిగా అవతరిస్తాడు.

చరిత్రలో కేవలం ముగ్గురు ఆటగాళ్ళు మాత్రమే 4000ం టెస్ట్ పరుగులు, 300ం వికెట్లు సాధించారు. ఈ జాబితాలో మొదటి స్థానంలో భారత మాజీ గ్రేట్ కపిల్ దేవ్ ఉన్నారు. అతను



టెస్టుల్లో 5248 పరుగులు, 434 వికెట్లు తీసుకున్నాడు. ఈ జాబితాలో రెండవ స్థానంలో ఇంగ్లాండ్కు చెందిన ఇయాన్ బోథమ్ ఉన్నాడు. అతను 5200 టెస్ట్ పరుగులు, టెస్ట్ క్రికెట్లో 383 వికెట్లు తీసుకున్నాడు. అదే సమయంలో న్యూజిలాండ్కు చెందిన డేనియల్ వెట్టోరి మూడవ స్థానంలో ఉన్నాడు. అతను 4531 పరుగులు, 362 వికెట్లు తీసుకున్నాడు. ఈ జాబితాలో ఇప్పుడు జడేజా చేరనున్నాడు. అతను ఇప్పటివరకు 3990 పరుగులు, 334 వికెట్లు తీసుకున్నాడు. మరో 10 పరుగులు చేస్తే.. 4000 పరుగులు సాధించిన రెండవ భారత ఆల్ రౌండర్ ( కపిల్ దేవ్ తర్వాత )గా నిలుస్తాడు. ఢిల్లీ టెస్టులో జడేజా ఈ ఘనత సాధిస్తే, అతను కపిల్ దేవ్ సరసన చేరి, టెస్ట్ చరిత్రలో గొప్ప ఆల్ రౌండర్లలో ఒకరిగా లెక్కించబడతాడు.

# పైలట్ ట్రైనింగ్ పూర్తి చేసిన ధోనీ

## కానీ విమానం నడపలేడు - మరి ఈ సర్టిఫికెట్ ఎందుకు?



భారత క్రికెట్ జట్టు అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరైన మహేంద్ర సింగ్ ధోనీ ధనాధన్ ఇన్నింగ్స్కు ఎంతో ప్రత్యేకం. గ్రౌండ్లో ధోనీ హెలికాప్టర్ షాట్లు ఆడుతుంటే మైదానంలోనే కాదు టీవీల ముందు కూర్చున్న ప్రేక్షకులు కూడా ఎంజాయ్ చేసేవారు. అయితే అలా కెరీర్లో హెలికాప్టర్ షాట్లు బాదిన ధోనీ, రియల్ లైఫ్లో హెలికాప్టర్ నడపాలనుకున్నాడా ఏమో! ఏరోస్పేస్లో శిక్షణ పూర్తి చేసుకొని తాజాగా పైలట్గా మారడు. ధోనీ పైలట్ అవ్వడం ఏంటి? అనుకుంటున్నారా? అసలు సంగతి ఏంటంటే?

జౌను ఇది నిజం! ఇప్పుడు ధోనీ పైలట్గా మారాడు. చెన్నైలోని రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (%ఆ్రూ%) గరుడ ఏరోస్పేస్లో డ్రోన్ పైలట్ శిక్షణను అతడు విజయవంతంగా పూర్తి చేశాడు. ఈ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ భారతదేశ ప్రముఖ డ్రోన్ తయారీ సంస్థ డీజీసీఏ (%ఆ+ఞా%) నుంచి ఆమోదం కూడా పొందింది. అలాగే ఇంకో ప్రత్యేకమైన విషయం ఏంటంటే, ధోనీ ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్గాను ఉన్నాడు.

**విమానం నడపలేడు, మరి ట్రైనింగ్ ఎందుకు? :** ఈ ట్రైనింగ్లో ధోనీ విమానం నడపడం కుదరదు. విమానాన్ని నడపడానికి శిక్షణ పూర్తిచేసినట్లు అనిపించినా, ధోనీ పూర్తి చేసింది డ్రోన్ పైలట్ ట్రైనింగ్ మాత్రమే. అందువల్ల అతడికి డ్రోన్ నడపడానికి లైసెన్స్ లభించింది. కానీ, విమానం నడపడం సాధ్యం కాదు. ఈ శిక్షణ భారతదేశంలో సర్టిఫైడ్, సురక్షితమైన డ్రోన్ ఆపరేషన్లను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన అడుగు అని నిపుణులు చెబుతున్నారు.

**ధోనీకి ప్రశంసల వెల్లువ :** మహేంద్ర సింగ్ ధోనీ డ్రోన్ పైలట్ శిక్షణ పూర్తి చేసి, విమాన సాంకేతిక నైపుణ్యంలో నిపుణుడిగా ఎదగడంపై సోషల్ మీడియాలో అభిమానులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. 'భారత క్రీడా చరిత్రలో ప్రముఖ దిగ్గజం ఇప్పుడు విమాన సాంకేతిక భవిష్యత్తులో అడుగుపెట్టడం అభిమానులకు గర్వకారణంగా మారింది' అని గరుడ ఏరోస్పేస్ తమ అధికారిక ఎక్స్ అకౌంట్లో పోస్ట్ చేసింది.

**గరుడ టెక్నాలజీ స్పందన :** 'లెజెండ్స్ ఇలాంటి ఇన్వేషన్లను ఎంచుకుంటే, వారిని దేశం అనుసరిస్తుంది. ధోనీ ఇప్పుడు గరుడ ఏరోస్పేస్కు చెందిన %ఆ+ఞా% నుంచి గుర్తింపు పొందిన డ్రోన్ పైలట్ అయ్యారు. నెక్స్ట్ జనరేషన్ డ్రోన్ పైలట్లను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే దీని ఉద్దేశం. 2,500 మందికి పైగా సర్టిఫైడ్ పైలట్ల జాబితాలో ఆయన కూడా ఉన్నారు' అని గరుడ టెక్నాలజీ తమ అధికారిక పోస్టులో తెలిపింది.

**సాయుధ దళాల్లో గౌరవ హోదా :** ధోనీ ఇప్పటికే భారత సాయుధ దళాల్లో గౌరవ హోదా కలిగిన వ్యక్తి. ఆయన అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయినప్పటికీ, ఇప్పటికీ ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశానికి రెండు వరల్డ్ కప్ టైటిల్స్ అందించిన కెప్టెన్గా ఆయన పేరు నిలిచింది. క్రికెట్పై ఆసక్తి కలిగిన ధోనీ ఇప్పుడు విమాన సాంకేతిక రంగంలో కూడా తన ప్రతిభను చాటుకుంటున్నారు.

# విరాట్, రోహిత్పై గిల్ స్టేట్మెంట్

**2027 వరల్డ్ కప్ పైనా హింట్**

స్వదేశంలో వెస్టిండీస్తో రెండో టెస్టుకు భారత్ సిద్ధమైంది. అక్టోబర్ 10న ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా కెప్టెన్ శుభ్మన్ గిల్ ప్రెస్ కాన్ఫరెన్స్లో మాట్లాడాడు. ఇటీవల వన్డే ఫార్మాట్కు కూడా కెప్టెన్గా ఎంపికవ్వడంపై, అలాగే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గురించి గిల్ మాట్లాడాడు. మరి గిల్ ఏమన్నాడంటే?

**అలాంటివాళ్లు చాలా అరుదు :** 'టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్లో అప్పటి కెప్టెన్ రోహిత్ శర్మ స్నేహపూర్వక వాతావరణం సృష్టించాడని, తానుకూడా అదే విధానాన్ని కొనసాగిస్తానని గిల్ అన్నాడు. రోహిత్ భాయ్ చాలా ప్రశాంతంగా ఉంటాడు. కెప్టెన్గా ఉంటూ జట్టులో నెలకొల్పిన స్నేహపూరిత వాతావరణాన్ని నేను కూడా కొనసాగిస్తా. అది రోహిత్ భాయ్ నుంచి వారసత్వంగా తీసుకుంటాను. విరాట్ భాయ్, రోహిత్ భాయ్ టీమ్ఇండియా అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించారు. అలాంటి ప్లేయర్లు చాలా అరుదుగా ఉంటా రు. అలాంటి స్కిల్స్, క్వాలిటీ గేమ్, ఎక్స్పీరియన్స్ ఉన్న వాళ్లు ప్రపంచంలో తక్కువ మంది క్రికెటర్లు ఉంటారు. 2027 వరల్డ్ కప్లో వాళ్లిద్దరిని కచ్చితంగా చూస్తామని నమ్మకంగా ఉన్నా' అని గిల్ అన్నాడు.

ప్రస్తుతం గిల్ వన్డే, టెస్టు ఫార్మాట్లకు కెప్టెన్గా ఉన్నాడు. టీ20 లకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహిస్తున్నాడు. అయితే భవిష్యత్లో పొట్టి ఫార్మాట్ బాధ్యతలు కూడా గిల్కే దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాను ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. 'ఇది ఓ గౌరవంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఇప్పుడే చెప్పలేం. నేను కూడా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నా. అయితే, నేనిప్పుడు వర్తమానంలో ఉండేందుకే ఇష్టపడతాను. అలాగే గతంలో ఏం సాధించానన్నది కాదు. ప్రతి మ్యాచ్లో గెలవాలనేదే టార్గెట్గా ముందుకు వెళ్తా. రాబోయే కొన్ని నెలలు మాకు అత్యంత కీలకం' అని గిల్ కెప్టెన్సీపై మాట్లాడాడు. కాగా, అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో భారత్ వన్డే, టీ20 సిరీస్లు ఆడనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్లు ఆడాల్సి ఉంది. అయితే ఈ వన్డే సిరీస్ నేపథ్యంలో సెలక్టర్ ఇటీవల రోహిత్ను కెప్టెన్సీ నుంచి తప్పించారు. ఆ బాధ్యతలు యంగ్ కెప్టెన్ గిల్కు అప్పగించారు. శ్రేయస్ అయ్యర్కు వైస్ కెప్టెన్గా ఎంపిక చేశారు.



ఇక రోహిత్ ఆసీస్ సిరీస్లో బ్యాటర్గానే బరిలోకి దిగుతాడు.

**ఆసీస్ సిరీస్కు ఎంపికైన భారత్ వన్డే జట్టు** శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీశ్కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్ష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వీ జైస్వాల్

**టీ20 జట్టు** సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీశ్కుమార్ రెడ్డి, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్ దీప్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజు శాంసన్, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.

# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

## షేన్ వార్న్, అనిల్ కుంబ్లే రికార్డ్స్ బ్రేక్



ఆఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ అరుదైన రికార్డు సాధించాడు. బంగ్లాదేశ్తో జరుగుతున్న వన్డే సిరీస్లో అద్భుతమైన ఘనత అందుకున్నాడు. వన్డే సిరీస్లో భాగంగా తాజాగా జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్పై ఆఫ్ఘాన్ 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో ఆఫ్ఘాన్ 1- 0 తో ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలోనే రషీద్ ఖాన్ ఆసియా క్రికెట్ చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు.

| వన్డేల్లో తరుపున అత్యధిక వికెట్లు ఆఫ్ఘానిస్తాన్ బౌలర్లు |
| --- |
| 202 వికెట్లు - రషీద్ ఖాన్ |
| 176 వికెట్లు - మహ్మద్ నబీ |
| 115 వికెట్లు - దౌలత్ జద్రాన్ |
| 101 వికెట్లు - ముజీబ్ ఉర్ రెహమాన్ |
| 74 వికెట్లు - గుల్బాదిన్ నయిబ్ |

| వన్డే క్రికెట్లో 200 వికెట్లు తీసిన టాప్ 5 స్పిన్నర్లు |
| --- |
| 104 మ్యాచ్లు - సక్లైన్ ముష్తాక్ (పాకిస్తాన్) |
| 115 మ్యాచ్లు - రషీద్ ఖాన్ (ఆఫ్ఘానిస్తాన్) |
| 125 మ్యాచ్లు - షేన్ వార్న్ (ఆస్ట్రేలియా) |
| 137 మ్యాచ్లు - ఆదిల్ రషీద్ (ఇంగ్లాండ్) |
| 147 మ్యాచ్లు - అనిల్ కుంబ్లే (భారత్) |

**రికార్డు సృష్టించిన రషీద్ఖాన్!** ఈ మ్యాచ్లో స్టార్ స్పిన్ బౌలర్ రషీద్ ఖాన్ 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఇప్పటివరకు ఏ బౌలర్కు సాధ్యం కాని ఘనత సాధించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్లో తొలి ఆసియా బౌలర్గా నిలిచాడు. తన కెరీర్లో చరిత్రాత్మక మైలురాయిని చేరుకున్నాడు. అతను వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్లో 200 వికెట్లు పూర్తి చేశాడు. 27ఏళ్ల రషీద్ ఖాన్ బంగ్లాదేశ్ బ్యాటర్ మెహిదీ హసన్ మిరాజ్ను 38.5 వద్దల్ బి డబ్ల్యూగా ఔట్ చేశాడు. ఈ వికెట్తో %ఆఞ×% క్రికెట్లో 200 వికెట్లు తీసిన ఆఫ్ఘనిస్తాన్ తొలి బౌలర్గా రికార్డు సృష్టించాడు.2015లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రషీద్ 115 మ్యాచ్లోనే ఈ ఘనత అందుకున్నాడు. అతడి తర్వాత జట్టులో సీనియర్ ప్లేయర్ మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఇక వరల్డ్లో వన్డేల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయి అందుకున్న రెండో బౌలర్గా రషీద్ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే దిగ్గజాలు షేన్ వార్న్, ఆదిల్రషీద్, అనిల్ కుంబ్లే రికార్డును రషీద్ బద్దలు కొట్టాడు. అలాగే వైట్ బాల్ క్రికెట్లో అంటే వన్డేలు, టీ20ల్లో 200ం వికెట్లు, 150ం వికెట్లు పడగొట్టిన ఏకైక బౌలర్గా రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయంగానే కాకుండా ఇటు ఐపీఎల్లోనూ రషీద్ ఖాన్ 150ం వికెట్లు పడగొట్టడం విశేషం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్లో 158 వికెట్లు తీశాడు. కాగా, ఈ మ్యాచ్లో, టాస్ నెగ్గి ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ చేసిన తౌహిద్ హృదయ్ (56 పరుగులు), కెప్టెన్ మెహిదీ హసన్ (60 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్, రషీద్ ఖాన్ చెరో 3 వికెట్లు పడగొట్టగా, గజన్ఫర్ 2, కరోటే 1 వికెట్ తీసుకున్నారు. 222 పరుగుల లక్ష్యాన్ని ఆఫ్ఘాన్ 47.1 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. రహ్మనుల్లా గుర్బాజ్ (50 పరుగులు), రహ్మత్ షా (50 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించారు. ఆరో స్థానంలో బ్యాటింగ్ చేసిన అజ్మతుల్లా ఒమర్జాయ్ 40 పరుగులు అందించి జట్టును విజయ అంచులకు చేర్చాడు.

# కెప్టెన్గా తిలక్ వర్మకు ప్రమోషన్

## అయినా రెండో మ్యాచ్కు దూరం



ఆసియా కప్లో అదరగొట్టిన టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఇప్పుడు మరో టోర్నీకి సిద్ధం అవుతున్నాడు. అంతేకాదు ఓ జట్టుకు కెప్టెన్గా కూడా నియమితుడయ్యాడు. 2025- 26 సీజన్ రంజీ ట్రోఫీ టోర్నీలో 15 మందితో కూడిన హైదరాబాద్ జట్టును ప్రకటించారు. ఇందులో తిలక్ సారథిగా ఎంపికయ్యాడు. రాహుల్ సింగ్ వైస్ కెప్టెన్గా ఎంపికయ్యాడు. ఈ జట్టులో గత సీజన్లో ఆడిన సీవీ మిలింద్, రాహుల్ రాదేశ్, అభిరత్ రెడ్డి, తన్మయ్ అగర్వాల్, హిమతేజ, అలీ కాచి డైమండ్, రోహిత్ రాయుడు, తనయ్ త్యాగరాజన్, నిశాంత్, కార్తికేయ, అనికేత్ రెడ్డి స్థానాలు కాపాడుకున్నారు. వీరంతా ఈ సీజన్లోనూ ఆడనున్నారు. ఇక నితీశ్ రెడ్డి, రక్షన్ రెడ్డి, నితేష్ కనాలా, మిఖిల్ జైస్వాల్, సాయి ప్రజ్ఞయ్ రెడ్డి స్టాండ్ బైగా ఎంపికయ్యారు. కొత్త సీజన్ రంజీ టోర్నీ ఈనెల 15న ప్రారంభం కానుంది. ఈ సీజన్లో హైదరాబాద్ తమ తొలి మ్యాచ్లో ఢిల్లీతో తలపడనుంది. ఈ మ్యాచ్ అక్టోబర్ 15- 18 మధ్య జరగనుంది. అక్టోబర్ 25 పుదుచ్చేరితో రెండో మ్యాచ్లో ఢీ కొట్టనుంది. అయితే ఈ రెండో మ్యాచ్కు కెప్టెన్ తిలక్ అందుబాటులో ఉండడం లేదు. ఎందుకంటే?

**ఆ మ్యాచ్కు దూరం! :** ఇదే నెలలో భారత్ క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్లో ఆతిథ్య ఆసీస్తో భారత్ ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్కు తిలక్ వర్మ ఎంపికయ్యాడు. 2026 టీ20 వరల్డ్కప్ నేపథ్యంలో ఆసీస్ గడ్డపై ఈ సిరీస్ యువ భారత్కు అత్యంత కీలకం. అక్టోబర్ 29న తొలి టీ20 జరగనుంది. అయితే టీ20 సిరీస్ కోసం తిలక్ ఆసీస్ బయల్దేరాల్సి ఉంటుంది. నవంబర్ 08 దాకా మ్యాచ్లు ఉండడంతో అక్కడే ఉంటాడు. ఈ క్రమంలోనే తిలక్ రంజీలో రెండో మ్యాచ్ సహా పలు గేమ్లకు దూరం అవుతాడు. అక్టోబర్ 25నే అతడు ఆస్ట్రేలియా వెళ్తాడు.

**గతేడాది ఇదీ ప్రదర్శన :** గత సీజన్లో హైదరాబాద్ జట్టు ఎలైట్ (గ్రూప్- బీ)లో ఆడింది. ఇందులో 7 మ్యాచ్లో రెండే విజయాలు సాధించింది. మూడింట్లో ఓడింది. మరో రెండు మ్యాచ్లు డ్రా చేసుకుంది. దీంతో లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది.

**హైదరాబాద్ రంజీ జట్టు :** తిలక్ వర్మ (కెప్టెన్), సీవీ మిలింద్, తన్మయ్, అభిరత్ రెడ్డి, హిమతేజ, తనయ్ త్యాగరాజన్, రోహిత్ రాయుడు, నిశాంత్, అనికేత్ రెడ్డి, కార్తికేయ, అలీ కాచి డైమండ్, రాహుల్ రాదేశ్

## థియేటర్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరిని నవ్విస్తుంది 'మిత్ర మండలి'

ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం జంటగా విజయేందర్ దర్శకుడిగా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో హీరోయిన్ నిహారిక ఎన్ ఎం మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే..



**'మిత్ర మండలి' కథను ముందుగా విన్నారా? 'పెరుసు' కథని ముందుగా విన్నారా? మీ మొదటి చిత్రం ఏది?**

నేను ముందుగా ఈ 'మిత్ర మండలి' కథనే విన్నాను. కానీ 'పెరుసు' తమిళ చిత్రం ముందుగా రిలీజ్ అయింది. 'మిత్ర మండలి'లో ఉండే భారీ క్యాస్టింగ్ వల్ల అందరి డేట్స్ అడ్జస్ట్ అవ్వడానికి చాలా టైం పట్టింది. మొత్తానికి అక్టోబర్ 16న మా చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

**'మిత్ర మండలి'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

'మిత్ర మండలి' చిత్రంలో నేను ఓ సాఫ్ట్ పాత్రను పోషించాను. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఇన్ ఫ్లూయెన్సర్‌గా నాకు చాలా కంఫర్ట్ ఉంటుంది. సినిమాల్లో నటించడం చాలా కొత్తగా, ఆనందంగా ఉంది.

**ప్రియదర్శితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**

ప్రియదర్శి చాలా మంచి వ్యక్తి. అద్భుతమైన నటుడు. 'మిత్ర మండలి' షూటింగ్‌లో ఉండగానే ప్రియదర్శి నటించిన 'కోర్ట్' చిత్రం పెద్ద హిట్ అయింది. ప్రియదర్శి ఎంత సక్సెస్ అయినా కూడా ఒదిగి ఉంటారు.

**భవిష్యత్తులో ఎలాంటి పాత్రలను చేయాలని అనుకుంటున్నారు?**

నాకు అన్ని కూడా కామెడీ బేస్డ్ చిత్రాలే వస్తున్నాయి. అందుకే డిఫరెంట్ సబ్జెక్ట్‌లను ఎంచుకోవాలని చూస్తున్నాను. కామెడీ ప్రధాన చిత్రాలే అంటే నేను నా ఇన్ స్టాగ్రాంలో రీల్స్ చేసుకుంటాను కదా (నవ్వుతూ).

**విజయం వచ్చినప్పుడు సంతోషించినట్టే.. పరాజయాలకు కృంగిపోతారా?**

నేను పరాజయాలకు ఇట్టే కృంగిపోతాను.. ఫెయిల్యూర్స్ వస్తే చాలా బాధపడతాను. అయితే వెంటనే దాన్నుంచి బయటకు వచ్చేస్తాను.

**'మిత్ర మండలి' చిత్రం ఎలా ఉంటుంది? ఈ మూవీ నుంచి ఆడియెన్స్ ఏం ఆశించి థియేటర్‌కు రావాలి?**

'మిత్ర మండలి' చిత్రంలో కథ, కథనం చాలా కొత్తగా ఉంటుంది. అందరినీ నవ్వించేలా మా చిత్రం ఉంటుంది. థియేటర్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరినీ హాయిగా నవ్వించేస్తుంది.

**'మిత్ర మండలి' దర్శక, నిర్మాతల గురించి చెప్పండి?**

తెలుగు చిత్ర సీమ నన్ను ఎంతో సాదరంగా ఆహ్వానించింది. దర్శక, నిర్మాతలు నన్ను సొంత ఫ్యామిలీలా చూసుకున్నారు. టాలీవుడ్‌లో దొరికినంత ప్రేమ, కంఫర్ట్ నాకు ఇంకెక్కడా దొరకలేదు.

## పూరిసేతుపతి సినిమాకి నేషనల్ అవార్డ్ విన్నర్ మ్యూజిక్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి తొలిసారిగా కలిసి చేస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా మూవీ చపూరిసేతుపతి చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త విజయ్ సేతుపతి సరసన కథానాయికగా నటిస్తోంది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి చిత్రాలతో పాపులరైన జాతీయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్ రామేశ్వర్ పూరిసేతుపతి చిత్రానికి సంగీతం అందించనున్నారని మేకర్స్ ప్రకటించారు. యాక్షన్, ఎమోషన్, ఎలివేషన్ కలగలిసిన న్యూ జనరేషన్ మ్యూజిక్ ని ఎక్స్ పీరియన్స్ చేయడానికి సిద్ధంగా ఉండండి. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ హిలేరియస్ పాత్రల్లో కనిపించను న్నారు. ప్రధాన నటీనటులు పాల్గొనే ఈ చిత్రం కొత్త షెడ్యూల్ వచ్చే వారం ప్రారంభమవుతుంది. పాన్-ఇం డియా ఎంటర్‌టైనర్ చపూరిసేతుపతి, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఐదు భాషలలో విడుదల కానుంది.



## సాయి కృష్ణ తెరకెక్కించిన 'పంజరం' ట్రైలర్

స్నేస్టోరీ ప్రొడక్షన్స్, ఆర్3 ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఆర్ రఘన్ రెడ్డి నిర్మాతగా సాయి కృష్ణ దర్శకత్వంలో అనిల్, యువతేజ, ముస్కాన్, రూప ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం 'పంజరం'. కొత్త వాళ్లంతా కలిసి చేసిన ఈ హారర్ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను బుధవారం నాడు రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ మాత్రం వెన్నులో వణుకు పుట్టించేలా ఉంది. పేదరాసి పెద్దమ్మ అంటూ ఓపెన్ చేసిన ట్రైలర్, ఊరుని



చూపించిన తీరు, హారర్ ఎలిమెంట్స్ అన్నీ కూడా రోమాలు నిక్కబొడుచుకునేలా ఉన్నాయి. హారర్ మూవీకి ఉండాల్సిన కెమెరా వర్క్, ఆర్ఆర్ 'పంజరం'లో కనిపించాయి. ట్రైలర్‌లో చివరి షాట్ మాత్రం అందరినీ భయపెట్టించేలానే ఉంది. ఈ ట్రైలర్ లాంఛ్ చేసిన అనంతరం ఈ కార్యక్రమంలో.. దర్శకుడు సాయికృష్ణ మాట్లాడుతూ .. 'నాకు ఈ ప్రయాణంలో సహకరించిన టీంకు థాంక్స్. మోహన్ గారి మ్యూజిక్ ఈ సినిమాకు ప్లస్ అవుతుంది. ఆర్ఆర్, పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరూ పెద్ద స్టార్స్ అవుతారు. ప్రదీప్ అన్న ఈ చిత్రంలో మంచి పాత్రను పోషించారు. పద్మ మాకు ఎంతో సపోర్ట్ చేశారు. రమణ, సురేష్ , ప్రదీప్ ఇలా అందరూ బాగా నటించారు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అనిల్, యువతేజ, ముస్కాన్, రూపలకు థాంక్స్. మా ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. మా సినిమాకు ఆడియెన్స్, మీడియా సపోర్ట్ ఉంటుందని భావిస్తున్నాను' అని అన్నారు. హీరో యువతేజ మాట్లాడుతూ .. "'పంజరం' చిత్రంలో నేను మల్లి అనే పాత్రను పోషించాను. నా కారెక్టర్, లుక్స్ అన్నీ కొత్తగా ఉంటాయి. మా దర్శకుడు సాయి ఈ మూవీని గొప్పగా తీశారు. అనిల్ నాకు చిన్ననాటి స్నేహితుడు. రూప, ముస్కాన్ అద్భుతంగా నటించారు. నాని అన్న మ్యూజిక్ అదిరిపోద్ది. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు. హీరో అనిల్ మాట్లాడుతూలి .. "'పంజరం' ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. సినిమా కూడా అంతే స్థాయిలో ఉంటుంది. ఇందులో నేను కార్తిక్ అనే పాత్రను పోషించాను. మా సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

## ఎవర్‌గ్రీన్ కాంబో రిపీట్



ఇండస్ట్రీలో కొన్ని ఎవర్ గ్రీన్ పెయిర్స్ ఉంటాయి. ఈ ఇద్దరూ జంటగా కనిపిస్తే చాలు బొమ్మ బ్లాక్ బస్టర్ అనేవారు అప్పట్లో. బిగ్ స్క్రీన్ పై తామ ఫేవరెట్ స్టార్స్ కనిపిస్తే.. సినిమా సంపూర్ణం అయ్యిందన్న ఫీలింగ్ ఉండేది. ఇప్పటికీ అలాంటి పెయిర్స్ ను సక్సెస్ ఫార్ములాగా మేకర్స్ యూజ్ చేస్తున్నారు. అలా తెలుగులో చాలానే ఉన్నాయి..అందులో ఒకటి అక్కినేని నాగార్జున టబు జంట ఒకటి. ఈ ఇద్దరి ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఆఫ్ ది స్క్రీన్ లో ఫ్రెండ్ షిప్ సినిమాలకు ప్లస్ అయ్యేది. నాగ్, టబు జంట సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో ఈ ఇద్దరి మధ్య రూమార్స్ కూడా పుట్టుకొచ్చాయి. ఇప్పటికీ టబు హైదరాబాద్ వస్తే తనను కలుస్తుందని నాగ్ కూడా గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు కూడా. రూమర్స్ ఎన్ని వచ్చిన తాము పట్టించుకోమని మా మధ్య మంచి స్నేహం ఉందని నాకు పలుమార్లు క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ జోడీతో సినిమా చేస్తే ఇప్పుడు కూడా చూసేవాళ్లు అనేకం ఉన్నారు. నిన్నే పెళ్లాడతాలో సినిమా మాత్రం ఈ ఇద్దరి కెరీర్ లకు హైలైట్. ఇందులో కెమిస్ట్రీ ప్రేక్షకులను కట్టిపడేంది. సిసింద్రి, ఆవిడ మా ఆవిడే వంటి బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించారు. అయితే ఆ తర్వాత మళ్లీ ఈ ఇద్దరూ స్క్రీన్ పంచుకోలేదు. ఈ జోడీ మళ్లీ ఎప్పుడు తెరపై కనిపిస్తుందా అని అక్కినేని అభిమానులు కూడా ఎదురు చూస్తున్నారు. ఇన్నేళ్లలో ఇది ఎప్పుడూ వర్కౌట్ కాలేదు. కానీ, తాజాగా మళ్లీ నాగ్ టబు కాంబోకు రూట్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నాగార్జున తన 100వ చిత్రం మొదలు పెట్టేశారు. ఈ సినిమా రీసెంట్ గా పూజా కార్యక్రమాలతో లాంఛ్ అయ్యింది. లాటరీ కింగ్ అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అయితే నాగ్ కెరీర్ లో 100వ చిత్రం కావడంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అందుకే ఈ సినిమాలోనే ఓ కీలక పాత్ర కోసం మేకర్స్ టబును సంప్రదించారని తెలుస్తోంది. ఆమె కూడా ఓకే చెప్పారని సమాచారం. దీంతో నాగ్ టబు మరోసారి వెండితెరపై కనిపించనున్నారని ఇండస్ట్రీలో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇది ఫైనలైజ్ అయితే మాత్రం ఫ్యాన్స్ కు పండగే. దాదాపు 27ఏళ్ల తర్వాత ఇద్దరూ స్క్రీన్ పంచుకుంటారు. సినిమాకు కూడా ఇది హైలైట్ అవుతుందనండలో సందేహం లేదు. మరోవైపు నాగ్ రీసెంట్ గా కుబేర, కూలీ సినిమాల్లో కనిపించారు. హీరోగా కాకుండా కొత్త పంతా ట్రై చేశారు.

## 'శ్రీ చిదంబరం' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను.. టీజర్ లాంఛ్

శ్రీమతి. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా వినయ్ రత్నం తెరకెక్కించిన చిత్రం 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన 'శ్రీ చిదంబరం' చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హీరో సత్యదేవ్, దర్శకులు వశిష్ట, వెంకటేష్ మహా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ టీజర్‌ను గమనిస్తే.. ఓ అందమైన ప్రేమ కథా, వింటేజ్ విలేజ్ డ్రామాను ఎంతో అందంగా చూపించబోతోన్నట్టుగా



కనిపిస్తోంది. ఇక ఇందులో హీరోకి ఉన్న అసలు పేరు కాకుండా.. ఊరంతా కూడా చిదంబరం అని పిలుస్తుంటారు.. మరి అలా ఎందుకు పిలుస్తారు? అసలు హీరో ఎప్పుడూ కూడా కళ్లద్దాలు ఎందుకు పెట్టుకుని ఉంటాడు? అలా చేయడానికి గల కారణం ఏంటి? అనే ఇలాంటి ఎన్నో ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా, సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా టీజర్‌ను కట్ చేశారు. టీజర్ లాంఛ్‌లో హీరో సత్య దేవ్ మాట్లాడుతూ .. "'క' సినిమాతో చింతా గోపాల కృష్ణా రెడ్డి మంచి విజయాన్ని అందుకున్నారు. 'శ్రీ చిదంబరం' కథను నాకు ముందు చెప్పారు. 'కథ చాలా బాగుంది.. ఈ మూవీతో నాకేమీ డబ్బులు రావాలని అనుకోవడం లేదు.. మంచి కథను ఆడియెన్స్‌కి అందించాలని అనుకుంటున్నాను' అని నిర్మాత గోపాల కృష్ణా రెడ్డి అన్నారు. అలా అనగలిగే నిర్మాత ఉండటం చాలా అరుదు. వినయ్ రత్నం మంచి కథను అద్భుతంగా చూపించారు. వంశీ తుమ్మల అద్భుతంగా నటించారు. సంధ్య ఎంతో సహజంగా కనిపిస్తున్నారు. ఈ టీజర్‌లో మ్యూజిక్ బాగుంది. విజువల్స్ అంతకంటే బాగున్నాయి. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఫ్రమ్ ది 'క' మేకర్స్ అని ఇప్పుడు వేసుకున్నారు.. తరువాత ఫ్రమ్ ది 'రావు బహదూర్' అని, ఫ్రమ్ ది 'శ్రీ చిదంబరం' మేకర్స్ అని కూడా వేసుకుంటారు' అని అన్నారు. నిర్మాత గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ .. "'శ్రీ చిదంబరం' కథను వినయ్ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. ప్రొడక్షన్ అంతా కూడా మా పిల్లలు చూసుకున్నారు. ఈ కథ కోసం, పాత్ర కోసం వంశీ పడిన కష్టం నాకు తెలుసు. మాకు నిత్యం ఎన్నో కథలు వస్తుంటాయి.. కానీ అందులో నాకు నచ్చిన ఈ కథను ఎంచుకున్నాను. ఈ మూవీని మీడియానే ముందుకు తీసుకు వెళ్లాలి' అని అన్నారు.

## "హైవాన్" లాస్ట్ షెడ్యూల్ షూటింగ్ లో పాల్గొంటున్న అక్షయ్

అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ రూపొందిస్తున్న సినిమా "హైవాన్". సరికొత్త థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీతో ఫస్ట్ టైమ్ నెగిటివ్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు అక్షయ్ కుమార్. తాజాగా "హైవాన్" సినిమా లాస్ట్ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు అక్షయ్ కుమార్. ఈ వీడియోలో అక్షయ్ కుమార్ స్పందిస్తూ - "హైవాన్" మూవీతో ఒక గ్రేట్ జర్నీ చేస్తున్నా. ఈ చిత్రంలో నటిస్తున్న క్యారెక్టర్ అనేక అంశాల్లో నన్ను ఆశ్చర్యపరుస్తోంది. ఇలాంటి రోల్‌లో నటించే అవకాశం కల్పించిన డైరెక్టర్ ప్రియదర్శన్ కు థ్యాంక్స్. ఆయన మూవీ సెట్ లో ఉంటే ఇంట్లో ఉన్న ఫీల్ కలుగుతుంది. సైఫ్ తో కలిసి నటించడాన్ని ఎంజాయ్ చేస్తున్నా. అంటూ పేర్కొన్నారు. హైవాన్ మూవీతో అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ 17 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తున్నారు. హైవాన్ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తు న్నారు నిర్మాతలు వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్.



## ధృవ్ విక్రమ్ నటిస్తున్న 'బైసన్' ఫస్ట్ సింగిల్

నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్‌టైన్మెంట్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు పా రంజిత్ సమర్పణలో మారి సెల్వ రాజ్ దర్శకుడుగా ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న చిత్రం బైసన్. ఈ చిత్రాన్ని అక్టోబర్ 24న జగదంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా జగదాంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ మాట్లాడుతూ.."ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. ధృవ్ తనదైన పర్ఫామెన్స్‌తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకులకు ముందుకు రాబోతున్న ఈ సినిమా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంటుందని భావిస్తున్నాం. నాకు తెలుగులో విడుదల చేసే అవకాశాన్నిచ్చిన నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలకు ధన్యవాదాలు" అని అన్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో పశుపతి, కలైయరసన్, రెజిషా విజయన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నివాస్ కే ప్రసన్న సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి పాటను విడుదల చేశారు. నివాస్ కే ప్రసన్న కంపోజ్ చేసిన ఈ పాటకు దర్శకుడు మారి సెల్వరాజ్ తమిళంలో లిరిక్స్ రాయగా, ఎన మంద్రా రామకృష్ణ తెలుగు లిరిక్స్ అందించారు. మనువర్ధన్ పాటను పాడారు. తీరేనా తీరేనా.. గుండెల్లోన మండుతున్న మూగవేదన.." అంటూ సాగిన పాట సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇందులో ధృవ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు.



## నవంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా 'వృషభ'

మలయాళ సూపర్‌స్టార్..కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ సినిమా అంటే మాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియన్ లెవెల్‌లో స్పెషల్ క్రేజ్ ఉంటుంది. అన్ని భాషల ఆడియెన్స్ మోహన్‌లాల్ సినిమాల కోసం



ఎదురుచూస్తుంటారు. ఆయన ప్రస్తుతం మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియన్ మూవీ 'వృషభ'లో హీరోగా నటిస్తున్నారు. కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై 'వృషభ' చిత్రాన్ని శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే ఎక్స్‌పెక్టేషన్స్ భారీ స్థాయిలో ఏర్పడ్డాయి. మలయాళ సినీ చరిత్రలోనే భారీ బడ్జెట్ సిని మాల్లో ఒకటిగా రూపొందుతోన్న 'వృషభ' సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రెస్టీజియస్ మూవీని నవంబర్ 6న వరల్డ్ వైడ్‌గా ఈ సినిమా గ్రాండ్ లెవల్లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా .. నిర్మాత ఏక్తా కపూర్ మాట్లాడుతూ "ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీగా రూపొందిస్తోన్న 'వృషభ' సినిమాను నవంబర్ 6న విడుదల చేస్తున్నామని తెలియజేయటానికి సంతోషిస్తున్నాం. ఇది నా హృదయానికి ఎంతో దగ్గరైన కథ. బలమైన భావోద్వేగాలు, లార్జర్ దేన్ లైఫ్ డ్రామాతో ఇండియన్ సిని మాను గొప్పగా ఆవిష్కరిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి సిద్ధంగా ఉన్నాం" అన్నారు.

## 'తెలుసు కదా'లో ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్ చేశాను - హీరోయిన్ శ్రీనిధి శెట్టి

మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధిశెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**ఫస్ట్ టైం లవ్ స్టోరీ చేస్తున్నారు ఎలా అనిపించింది?**

చాలా హ్యాపీగా ఉంది. కేజిఎఫ్, హిట్ త్రీ యాక్షన్, చాలా బ్లడ్ బాత్ ఉన్న సినిమాలు. తెలుసు కదా ఒక లైట్ హార్టెడ్ మూవీ చాలా కొత్తగా ట్రై చేశాం. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను.

**ఈ కథ చెప్పినప్పుడు మిమ్మల్ని అట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి వున్నప్పుడు ట్రై యాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు. కానీ తెలుసు కదాలో ఒక యూనిక్ పాయింట్ ని టచ్ చేశాం. అది ఇప్పుడు రివిల్ చేయకూడదు. సినిమా చూసినప్పుడు మీరు ఖచ్చితంగా సర్‌ప్రైజ్ అవుతారు. నాకు రొమాంటిక్ స్టోరీస్ చేయడం ఇష్టం. తెలుసు కదాలో మంచి లైట్ హార్టెడ్ ఎంటర్టైన్మెంట్ వుంది. హిట్3కి ముందే ఈ కథ విన్నాను. కథ చాలా నచ్చింది. అయితే ముందుగా హిట్3 రిలీజ్ అయ్యింది. తెలుసుకదాలో లవ్ ఎమోషన్ లాఫ్ సాంగ్స్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వుంటాయి. సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ మంచి రొమాంటిక్ డ్రామాని ఫీల్ అవుతారు.

**నీరజ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నీరజ గారు చాలా పాషన్ తో సినిమా చేశారు. నీరజ గారి విజన్ ఆడియన్స్ కి ఖచ్చితంగా కనెక్ట్ అవుతుంది. నీరజ చాలా సాఫ్ట్, సపోర్టివ్.

**తెలుసు కదా లో వున్న స్పెషాలిటీ ఏమిటి?**

ఇది మంచి ఫీల్ గుడ్ ఎంటర్టైనర్. ఇందులో చాలా కొత్త పాయింట్ వుంది. ఇందులో మూడు క్యారెక్టర్స్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతాయి. థియేటర్స్ లో చూస్తున్నప్పుడు ఎంజాయ్ చేస్తారు. సిద్దు గారి క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేస్తారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044